RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 30 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, మే,16, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



కంచెగచ్చిబౌలి భూముల్లో..

## పర్యావరణం పునరుద్ధరించండి

- యధాతథ స్థితి కొనసాగించకుంటే జైలుకెళ్లక తప్పదు
- భూములపై మరోమారు విచారించిన సుప్రీం
- విచారణ జూలై 18కి వాయిదా వేసిన ధర్మాసనం

న్యూఢిల్లీ,మే15 : హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వం లోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. పర్యావ రణ అనుమతులు తీసుకున్నా రా? లేదా? అనేది స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చర్యలు మొదలు పెట్టారని ధర్మాసనం మరోసారిప్రశ్నిం చింది. నష్టాన్ని పూడ్చేందు కు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలంది. కేంద్ర సాధికార సంస్థ దాఖలు చేసిన నివేది కపై కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది సమయం కోరారు.

## వైభవంగా ప్రారంభమైన సరస్వతీ పుష్కరాలు...

- త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు
- 10 అడుగుల సరస్వతీదేవి విగ్రహాన్ని, 86 గదుల వసతి సముదాయాన్ని ప్రారంభించిన సీఎం..

భూపాలపల్లి జిల్లా, తెలంగాణ పత్రిక: తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతీ నది పుష్కరాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యా యి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నది కలిసే త్రివేణి సంగమం వద్ద ఈ పుష్కర వేడుకలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుష్కరాల్లో పాల్గొన్నారు.



## పాక్ నుంచి అణ్వాయుధాలను స్వాధీనం చేసుకోవలసిందే

### అంతర్జాతీయ అణుశక్తి సంస్థను కోరిన రక్షణ మంత్రి రాజ్ నాథ్

శ్రీనగర్ : బాధ్యాతారాహిత్యంగా ఉండే పాకిస్థాన్ వద్ద ఉన్న అణ్వాయుధాలు భద్రంగా ఉన్నాయా..? అని కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్‌సింగ్ ప్రపంచాన్ని ప్రశ్నించారు. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ పాక్ నుంచి అణ్వాయుధాలను తీసుకొని పర్యవేక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. నేటి ఉదయం జమ్ము కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో రాజ్ నాథ్ పర్యటించరు. ఆయనకు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది స్వాగతం పలికా రు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత దళాలు నిర్వహించిన "ఆపరేషన్ సిందూర్" అనంతరం ఆయన చేపట్టిన తొలి పర్యటన ఇది. ఈ పర్యటనలో రక్షణ మంత్రి భారత సాయుధ దళాల సిద్ధతను సమీక్షించారు. పాక్ సరిహద్దుల్లో పడిన షెల్స్‌ను పరిశీలించారు. అనంతరం శ్రీనగర్‌లోనిఆర్మీ 15 కార్ప్స్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి జవా న్లతోముచ్చటించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఉగ్ర శిబిరాలు ఎక్కడ ఉన్నా నాశనం చేస్తామని చెప్పారు.



## పుల్వామాలో కాల్పుల మోత...

### ముగ్గురు టెర్రరిస్ట్‌లు ఖతం



ఢిల్లీ,: జమ్ముకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో ఈ ఉదయం భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య భీకరమైన ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. దక్షిణ కశ్మీర్‌లోని అవంతిపురా పరిధిలోని నాదేర్ త్రాల్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న నిఘా సమాచారం భద్రతా దళాలకు అందింది. ఈ నేపథ్యంలో భద్రతా దళాలు గురువారం తెల్లవారుజామున ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి నిర్బంధ తనిఖీ ఆపరేషన్ (కార్డన్ సెర్చ్) ప్రారంభించాయి. తనిఖీలు జరుగుతున్న క్రమంలో ఒకచోట దాక్కున్న ఉగ్రవాదులు ఒక్కసారిగా భద్రతా సిబ్బందిపై కాల్పులకు తెగబడ్డారు. అప్రమత్తమైన భద్రతా దళాలు ప్రతిగా కాల్పులు జరిపాయి. ఇరువర్గాల మధ్య కొంతసేపు భీకరంగా కాల్పులు కొనసాగాయి. ఈ క్రమంలో భద్రతా దళాల కాల్పుల్లో ఒక ఉగ్రవాది హతమైనట్లు సమాచారం. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఇరువర్గాల మధ్య కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఎంతమంది ఉగ్రవాదులున్నారనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని, మిగిలిన ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి.



వక్ఫ్ సవరణ చట్టంపై కేంద్రం హామీ..

## సుప్రీంలో విచారణ వాయిదా

- ఏ వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని, ముస్లిమేతరులను బోర్డులో చేర్చమని సుప్రీంలో కేంద్రం హామీ

ఢిల్లీ,: వక్ఫ్ ఆస్తుల విషయంలో గానీ, వక్ఫ్ బోర్డు సభ్యుల నియామకంలో గానీ ఎలాంటి మార్పులు చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు మరోసారి హామీ ఇచ్చింది. వక్ఫ్ ఆస్తులను డీనోటి ఫై చేయడం లేదా వక్ఫ్ బోర్డులలో ముస్లిమేత రులను సభ్యులుగా చేర్చడం వంటి చర్యలు చేపట్టబోమని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ రెండో అత్యున్నత న్యాయాధికారి,సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా గురువారం భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనానికి తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ తదుపరి విచారణ తేదీ వరకు కొనసాగుతుందని ఆయన పు నరు ద్ఘాటించారు. వక్ఫ్ (సవరణ) చట్టం 2025 రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సీజేఐ జస్టిస్ గవాయ్, జస్టిస్ ఏ.జి. మసీహ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. చట్టం అమలుపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలంటే సుదీర్ఘ విచారణ అవసరమని పిటిషనర్లు కోరడంతో, ధర్మాసనం తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది.



## ఘోర రోడ్డు ప్రమాదం

- స్లీపర్ బస్సులో చెలరేగిన మంటలు..
- ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు సజీవ దహనం..!

లక్నో,: ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నో కిసాన్‌పాత్‌లో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బిహార్ నుంచి ఢిల్లీకి వెళ్తున్న స్లీపర్ బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఐదుగురు సజీవ దహనమయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొ ని మంటలను ఆర్పివేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దరాయప్తు చేస్తున్నారు. అయితే, ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.

పల్లెలకు హెచ్ ఎఎం విధానంలో

## కొత్త రోడ్లు

కరీంనగర్,తెలంగాణ పత్రిక: సిరిసిల్ల జిల్లాలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. మొదటి దశలో 136.2 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణానికి ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా మండల కేంద్రాలను జిల్లా కేంద్రంతో అనుసంధానించేలా హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ విధానంలో రహదారులను నిర్మిస్తారు. దీంతో ఆయా కేంద్రాల నుంచి నిర్మించే రహదారుల వల్ల పల్లెల రూపు రేఖలు మారనున్నాయి. ఏ ఏ ప్రాంతాల్లో ఈ కొత్త రహదారులను అభివృద్ధి చేయనున్నారో ఇక్కడ తెలుసుకోండి.సిరిసిల్ల జిల్లాలో రవాణా వ్యవస్థను మెరుగు పరచడానికి ప్రభుత్వం అనేక రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు



ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో భాగంగా.. వివిధ మండల కేంద్రాలను జిల్లా కేంద్రంతో అనుసంధానించే లక్ష్యంతో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో రహదారులను నిర్మించనున్నారు.ఈ ప్రాజెక్టులో భాగంగా బోయినపల్లి మండలం శాబాష్‌పల్లి నుండి నమిలికొండ వరకు 17.3 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు. ఇది ఈ ప్రాంతంలోని గ్రామాల మధ్య అనుసంధానతను మెరుగుపరుస్తుంది. తంగళ్లపల్లి మండలంలోని జిల్లెల కూడలి నుండి ఇల్లంతకుంట వరకు 16.0 కిలోమీటర్ల రహదారిని నిర్మించనున్నారు.

కల్నల్ పై మంత్రి వ్యాఖ్యలపై

## సుప్రీం కోర్టు ఆగ్రహం



- 'ఆపరేషన్ సిందూర్'తో మార్మోగిపోయిన కల్నల్ సోఫియా ఖురేషీ పేరు
- ఆమెపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ మంత్రి కున్వర్ విజయ్ షా
- హైకోర్టు ఆదేశాలపై సుప్రీం కోర్టును ఆశ్రయించిన మంత్రి

ఢిల్లీ,: భారత్, పాకిస్థాన్ ఉద్రిక్తల నేపథ్యం లో భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి మీడియాకు వివరాలు వెల్లడిం చిన సైనికాధికారిణి కల్నల్ సోఫియా ఖురేషీని ఉద్దేశిస్తూ మధ్యప్రదేశ్ రాష్ట్ర మంత్రి కున్వర్ విజయ్ షా అనుచిత వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడిపై స్పందిస్తూ మాట్లాడిన ఆయన ఉగ్రవాదు లు మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచేసి వితంతువుల్ని చేశారని వాళ్ల మతానికి చెందిన సోదరిని ప్రధాని మోదీ సైనిక విమానంలో పాక్‌కు పంపించి పాఠం నేర్పించారని అన్నారు. అయితే, కల్నల్ సోఫియా ఖురేషీని ఉద్దేశిస్తూ విజయ్ షా చేసిన ఈ వ్యాఖ్యలు దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారాన్ని రేపాయి.

# రెవెన్యూ, హౌసింగ్ ఐ&పి.ఆర్ శాఖ మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

## - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్- రేపు 16న రుద్రంగిలో పర్యటించనున్న మంత్రుల బృందం-రెవెన్యూ, బీసీ శాఖ మంత్రుల పర్యటనకు చేయాల్సిన ఏర్పాట్ల పై ప్రభుత్వ విప్ సమీక్ష సమావేశం





సిరిసిల్ల,రుద్రంగి, మే15(తెలంగాణ పత్రిక) రెవెన్యూ, హౌసింగ్ ఐ&పి.ఆర్ శాఖల మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి చేయాల్సిన ఏర్పాట్ల పై విప్ గురువారం రుద్రంగి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి చట్టం ముందస్తుగా 4 మండలాల్లో పైలట్ ప్రాజెక్టు కింద నిర్వహించామని, ప్రస్తుతం ప్రతి జిల్లాలో ఒక మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో రుద్రంగి భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గతంలో ప్రభుత్వ భూములు వ్యవసాయ చేస్తున్న పేదలకు, దళితులు గిరిజనులకు అసైన్డ్ పట్టాలు, పోడు భూముల పట్టాలు పంపిణీ చేశామని గుర్తు చేశారు. గత ధరణి చట్టం సమయంలో అసైన్మెంట్ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ధరణి వ్యవస్థతో పేదలకు అనేక ఇబ్బందులు వచ్చాయని, సమస్యల పరిష్కారానికి రూల్స్ తీసుకుని రాలేదని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు ఇచ్చిన హామీ మేరకు నూతనంగా భూ భారతి చట్టం రూల్స్ తో సహా ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అధ్యక్షుడిగా అసైన్మెంట్ కమిటీలను కూడా ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని విప్ తెలిపారు. అసైన్మెంట్ కమిటీల ద్వారా ప్రభుత్వ భూములలో సాగు చేసుకుంటూ పట్టాలు రాని అర్హులు ఎవరైనా ఉంటే వారికి తప్పనిసరిగా అందజేస్తామని ప్రకటించారు. రుద్రంగి మండల కేంద్రానికి శుక్రవారం సాయంత్రం 4 గంటలకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వస్తారని తెలిపారు. రుద్రంగి మండలంలో మంజూరైన 243 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం కూడా హౌసింగ్ శాఖ మంత్రి చేతులమీదుగా జరుగుతుందని తెలిపారు. రుద్రంగిలో ఇంటి కోసం పేదలు చేసుకున్న దరఖాస్తులు ఇంకా ఏమైనా పెండింగ్ లో ఉంటే వెంటనే మంజూరు చేయాలని జిల్లా ఉన్నతాధికారులను విప్ ఆదేశించారు. మంత్రి పర్యటనకు రైతులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపు ఇచ్చారు అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రుద్రంగి లో పర్యటించనున్నారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే ఏర్పాటు పూర్తి చేయాలని ఆదేశించారు. రుద్రంగి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహణకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని, సంబంధిత ప్రజా ప్రతినిధులను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు సూచించారు. రెవెన్యూ సదస్సుల వద్ద పారిశుధ్య నిర్వహణ, లైటింగ్ మొదలగు ఏర్పాట్లను ఎంపీడీవో పకడ్బందీగా పూర్తి చేయాలని, హెలిపాడ్ వద్ద పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, టెంట్, కుర్చీలు , సభా వేదిక వంటి ఏర్పాట్లను ఆర్ అండ్ బి అధికారి పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మంత్రి పర్యటన నేపథ్యంలో అంబులెన్స్ అందుబాటులో పెట్టాలని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సమావేశం వద్ద ఫైర్ ఇంజన్ అందుబాటులో పెట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల ముగ్గు పోసి ప్రారంభించే కార్యక్రమ ఇంటి స్థలాలు, హెలిపాడ్, బహిరంగ సభా వేదిక, రెవెన్యూ సదస్సులు జరిగే సభ వేదిక, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూభారతి సహాయ కేంద్రం వంటివి పరిశీలించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.రాధాబాయ్ , రుద్రంగి తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీవో నటరాజ్, ఈఈ ఆర్ %ఆ% బీ వెంకట రమణయ్య, ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ శంకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మోమెంటోలు అందజేత

## - ప్రధాన ఉపాధ్యాయుడు ఆర్.నరేందర్ గౌడ్




నార్సింగి మే 15 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఇతర అధికారులు విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మోమెంటోలు అందజేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులకు కళాశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఆర్.నరేందర్ గౌడ్ విద్యార్థులకు,ఉత్తమ ఫలితాలు సాధించడంలో భాగస్వాములైన అధ్యాపక బృందానికి అభినందనలు తెలియచేశారు. గత సంవత్సరం ఇంటర్ ఫలితాలలో జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచిన తమ కళాశాల ఈ ఏడాది తొలి సంవత్సర ఇంటర్ ఫలితాలలో జిల్లా లో మొదటి స్థానం,ద్వితీయ సంవత్సరం లో జిల్లా లో మూడవ స్థానం కైవసం చేసుకుందని గుర్తు చేశారు. తమ కళాశాల అధ్యాపకుల విద్యా బోధన నైపుణ్యం,విద్యార్థుల ఆసక్తి,పట్టుదల వల్లనే ఇది సాధ్యమైందని అన్నారు. ఈ ఏడు పదవ తరగతి లో ఉత్తీర్ణులైన విద్యార్థిని,విద్యార్థులు తమ కళాశాలలో ప్రవేశాలు పొందాలని విజ్ఞప్తి చేస్తూ,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కొరకు తాము అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. కలెక్టరేట్ లో బుధవారం జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఒడిసిన వేసవి శిక్షణా శిబిరం



నార్సింగి మే 15 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సమగ్ర శిక్ష, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన యంగ్ ఇండియా వేసవి శిక్షణా శిబిరం గురువారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి మండల విద్యాధికారి గంగా బాయి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు పూర్ణ చందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ నెల 1 న మొదలయిన ఈ శిబిరం లో 6 నుంచి 9 వ తరగతి విద్యార్థులకు ఉదయం 8 నుంచి 11 గం వరకు కంప్యూటర్,ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, ఎడ్యుకేషన్, ఇండోర్ గేమ్స్, యోగా మెడిటేషన్ పై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. శిబిరం చివరి రోజు విద్యార్థులు నృత్యాలు, నాటికలు, కథలు,వివిధ రాష్ట్రాల వేషధారణ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులు శిబిరంలో స్వంతంగా తయారు చేసిన కళా ఖండాలను ప్రదర్శించారు. శిబిర కాలంలో నిర్వహించిన కబడ్డీ, వాలీ బాల్, కారమ్స్, ఖో ఖో పోటీలలో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. విజేతలకు ఎంఈఓ గంగా బాయి శుభాకాంక్షలు తెలిపారు. వేసవి శిబిరం లో దాదాపు ఎనభై మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని,ఇది వారి శారీరిక,మానసిక దృఢత్వాన్ని పెంచడానికి ఎంతో దోహద పడుతుందని పేర్కొన్నారు. అనంతరం క్యాంప్ నిర్వాహకులకు ఎంఈఓ, ప్రధాన ఉపాధ్యాయుడు సన్మానించగా ముఖ్య అతిథులకు నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ సుస్మిత, శశికళ, సాయి, శాంతి కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ మహారాజ్ విగ్రహా ఏర్పాటుకు భూమి పూజ

## - రాయపోల్ యువజన సంఘాల ప్రతినిధులు.



దుబ్బాక ప్రతినిధి, మే15(తెలంగాణ పత్రిక):చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు యువజన సంఘాల ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగిందని రాయపోల్ యువజన సంఘాల ప్రతినిధులు తెలిపారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో చత్రపతి మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు యువజన సంఘాల ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ ఆనాటి మొగలు సామ్రాజ్యంపై దండయాత్ర చేసి మరాఠా రాజ్యాన్ని స్థాపించడం జరిగిందన్నారు. చత్రపతి శివాజీ ఒక శూద్ర కులంలో పుట్టి అఖండమైన మరాఠా రాజ్యాన్ని నిర్మించి, సుసంపన్నమైన పరిపాలన అందించడం జరిగిందన్నారు. శూద్ర కులానికి చెందిన చత్రపతి శివాజీని రాజుగా పట్టాభిషేకం చేయడానికి నిరాకరించిన మనువాద వ్యవస్థపై ఉక్కు పాదంమోపి బహుజన రాజ్యాన్ని ఏర్పరిచారు. చత్రపతి శివాజీ నిజమైన చరిత్ర నేటి తరానికి అందించాలనే ఉద్దేశంతో రాయపోల్ మండల కేంద్రంలో విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలోని యువజన సంఘాల సహకారంతో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

# ఎస్సీ ఎస్టీ భూములను ఆక్రమిస్తే సహించం

## - బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్



బోథ్, మే 15,తెలంగాణ పత్రిక ఎస్సీ ఎస్టీ భూములను ఆక్రమిస్తే సహించేది లేదని ఎవరిని ఉపేక్షించేది లేదని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ పేర్కొన్నారు. గురువారం సొనాల మండల కేంద్రంలోని దళితుల స్మశాన వాటిక బౌద్ధ విహార ప్రాంత భూమినీ సందర్శించి మాట్లాడారు. సొనాలలో దళితుల భూమిపై ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఆ గ్రామంలో దళితులపై ఉన్న భూ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నాడు బీఆర్ఎస్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు భూముల విలువలు పెరగగానే సంక్షేమ కార్యక్రమాల పేరుతో ప్రభుత్వ భవనాల పేరుతో మాల మాదిగల మహర్ ల భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు. ఈ సమస్య అదిలాబాద్ జిల్లాలోనే కాదు తెలంగాణ వ్యాప్తంగా దళితుల భూములను ప్రభుత్వం దౌర్జన్యంగా లాక్కుంటుందని దీనిపై భారీ భూ పోరాటం చేస్తామన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీల భూముల రక్షణ కోసం విద్యా వైద్యం ఉపాధి భూమిని సాధించడం కోసం లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర చేపట్టినట్లుగా వివరించారు. అన్ని రంగాల్లో అశ్రద్ధ చేస్తున్న ప్రభుత్వాన్ని దోషిగా చూపించడమే కాకుండా ఈ జిల్లా ప్రజలకు అందాల్సిన వాటా వివిధ రంగాల్లో సంక్షేమ బడ్జెట్ అందే విధంగా మాభూమి రథయాత్ర ద్వారా ప్రశ్నించడమే కాకుండా పోరాటం చేస్తుందన్నారు. 10% లేని రెడ్డి వెలుమల రాజ్యం ఇక మనకవసరం లేదని మన బీసీ ఎస్సీ ఎస్టీలను అధిగారణకి తీసుకురావడానికి చేయాలన్నారు. అనంతరం సోనాల శివాజీ చౌక్ లో ఏర్పాటు చేసిన వారి రోడ్ షో లో మాట్లాడారు. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీలోకి సబ్బండ కులాలు రావాలని తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యసాధన కోసమే జేఏసీ ఏర్పాటు అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు అన్నెల లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ సొనాల మండల అధ్యక్షులు కొండ మడుగు గణేష్, ఇచ్చోడ మండల నాయకులు శ్రీనివాస్, అశోక్, శ్రీనివాస్, చింటూ, నరేష్ రాకేష్ వివిధ కులాల నాయకులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

## - 100 కంపెనీలు ... 3 వేల ఉద్యోగ అవకాశాలు- నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి- సీఎండీ శ్రీ ఎన్. బలరామ్



కొత్తగూడెం టౌన్ మే 15 ( తెలంగాణ పత్రిక):సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు వివిధ ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రామగుండం 1 ఏరియా గోదావరిఖని లో వచ్చే ఆదివారం (మే 18) న సింగరేణి ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు సింగరేణి చైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. బలరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళాలో హైదరాబాద్ ప్రాంతానికి చెందిన సుమారు 100 ప్రైవేటు సంస్థల లో వివిధ విభాగాల్లో 3 వేల ఖాళీలు భర్తీ కోసం ఎంపిక జరుగుతుందన్నారు . నిరుద్యోగ యువత హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేయడం వ్యయ ప్రయాసలతో కూడుకుని ఉంటోందని, ఈ నేపథ్యంలో పలు కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి స్థానికంగా ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దీనిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి జాబ్ మేళాలు ఇకపై ఇతర ఏరియాలలో కూడానిర్వహించడంజరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ లో ఉద్యోగ నియామకాలతో పాటు, నిరుద్యోగ యువత అందరికీ ఏదో ఒక ఉపాధి లేదా ఉద్యోగం కల్పించడం కోసం ఈ తరహా కార్యక్రమాలను సింగరేణి సంస్థ స్వచ్ఛందంగా చేపడుతుందని , ఈ అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగరేణి సంస్థ సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఇప్పటికే మందమర్రి, రామగుండం-1, భూపాలపల్లి ఏరియాలలో ప్రారంభించామని ఇతర ఏరియాలలో కూడా త్వరలో ప్రారంభిస్తున్నామన్నారు. యువతలో నైపుణ్యాలు పెంచడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా జాబ్ మేళాలను కూడా ఏర్పాటు చేయిస్తున్నట్లు వివరించారు.

# నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...

## - యువ వికాస్ యోజన పథకంలో అధిక సంఖ్యలో యూనిట్లను తగ్గించిన ప్రభుత్వం- యువ వికాస్ యోజన పథకంలో ఎస్సీ బీసీలకు తీవ్ర అన్యాయం - కొండా కౌశిక్ బీఎస్పీ చర్ల మండల అధ్యక్షుడు



కొత్తగూడెం ఆర్ సి మే 15 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో. రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసం చేస్తుందని ఆ పథకం అమలు చేస్తూ ఉన్న సందర్భంలో ఏజెన్సీ ప్రాంతం భద్రాచలం నియోజకవర్గం లో భద్రాచలం దుమ్ముగూడెం చర్ల వెంకటాపురం వాజేడు మండలంలో ఎస్సీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని బీఎస్పీ చర్ల మండల అధ్యకుడు కొండా కౌశిక్ ఆరోపించారు నిరుద్యోగ యువతకు ఆసరాగా ఉండడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది అయితే ఈ పథకం దరఖాస్తు చేసుకునేటప్పుడు సుమారు 250 యూనిట్లు కు పెట్టుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని అందులో లక్ష నుండి నాలుగు లక్షల వరకు ఆ యూనిట్ల లోను లు ఉన్నాయని అన్నారు ఆ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గం అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత రెండు నుంచి నాలుగు లక్షల వరకు ఉన్న లోన్లకు దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు అయితే ఆ పథకం ద్వారా లోన్లు మంజూరు చేయాల్సిన సమయం ఇప్పుడు వచ్చేసరికి ప్రభుత్వం అప్పుడు చెప్పిన 250 యూనిట్లును కుదించి ఇప్పుడు కేవలం 50 యూనిట్లకు మాత్రమే అనుమతి ఇచ్చింది అది కూడా 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు మాత్రమే ఉన్న యూనిట్లను అనుమతిని ఇచ్చింది ప్రభుత్వ0 ఏదైతే తీసివేసిన యూనిట్లు ఉన్నాయో ఆ యూనిట్లకు అధిక సంఖ్యలో దరఖాస్తులు నిరుద్యోగ యువత చేసుకున్నారు ప్రస్తుతం ఆ యూనిట్లను ప్రభుత్వం తీసేసే సరికి ఈ నిరుద్యోగ యువతకి ఆ పథక0 అందని ద్రాక్ష లాగా మారింది అంతేకాకుండా ఒకవేళ యూనిట్ నీ మార్చుకోవడానికి ఏమైనా అవకాశం ఉందా అని ప్రయత్నిస్తే ఇది ఏజెన్సీ ప్రాంతం కనుక కేవలం ఎస్టి కి మాత్రమే యూనిటు నీ మార్చుకునే అవకాశం ఉందని ఎస్సీ, బీసీలకు మార్పులు చేసుకునే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు అంటే కనీసం యూనిట్లు మార్చుకునే అవకాశం కూడా ఎస్సీ బీసీ నిరుద్యోగ యువతకు లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు సహాయం చేయడం అంటే అని ప్రశ్నించారు తక్షణమే ఈ సమస్యను గుర్తించి ప్రభుత్వం అన్ని యూనిట్లను మంజూరి చేయాలని లేదా కనీసం ఎస్సీ, బీసీలకు యూనిట్లను మార్చుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల యువతను ఐక్యం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు

# రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు మనోహర్ యాదవ్



గజ్వేల్ టౌన్,మే15, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో గురువారం గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మర్కంటి ఏగొండ ఆధ్వర్యంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పై మార్కెట్ సెక్రటరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి వాతావరణ శాఖ భారీ వర్షాలు ఉన్నాయని సూచనలు మార్కెట్ యార్డ్ పాలకవర్గానికి, రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ కూడా ముందస్తుగా రైతుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మార్కెట్ యార్డులో జల్లి మిషన్లు నాలుగు ఉంటే రెండు మాత్రమే నడుస్తున్నాయని మిగతా రెండు బ్రేక్ డౌన్ లో ఉన్నాయని, ఆ రెండింటికి కూడా ఎలక్ట్రికల్ ప్లక్స్ చెడిపోవడం వల్ల రైతులు జల్లి పట్టడంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రైతులకు గన్ని బ్యాగు అందించడంలో ట్రక్ షీట్స్ రైతులకు కల్పించాల్సిన ఫెసిలిటీ కూడా నామ మాత్రంగానే ఉన్నాయన్నారు. మార్కెట్ యార్డ్ లో ధాన్యం త్వరితగతిన షిప్పింగ్ చేసి రైతుల వద్ద కల్లాలలో ఉన్నటువంటి ధాన్యాన్ని మార్కెట్ యార్డ్ కి వచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతుల పక్షాన మేము డిమాండ్ చేస్తున్నామన్నారు. గురువారం ఉదయాన ఐదు గంటలకు భారీ వర్షం కారణంగా రైతుల ధాన్యం తడిసి ముద్దయిందని తడిసిన ధాన్యాన్ని కూడా ఆంక్షలు లేకుండా మొత్తం కొనుగోలు చేయాలని అదేవిధంగా రైతుకు క్వింటాలుకు 500 బోనస్ గా చెల్లించాలన్నారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ చెప్యాల వెంకట్ రెడ్డి , ఓబీసీ మోర్చా సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, గజ్వేల్ పట్టణ మండల ఉపాధ్యక్షులు నాయిని సందీప్, మగ్ధూరి నరసింహ, మైసా విజయ్, బార్ అరవింద్, పట్టణ కార్యదర్శి కొనె రాజశేఖర్ రెడ్డి, నాగు ముదిరాజ్, గజ్వేల్ పట్టణ కోశాధికారి హరిరామ్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కుంకుమ రాణి, భక్తమాల స్వరాజ్యలక్ష్మి, ఓబిసి మోర్చా గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దువ్వల రాజు, కార్యదర్శి కేశ బోయిన రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ భారత్‌కు నష్టదాయకం

అమెరికా ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కోరుతున్నది, మోడీ ప్రభుత్వం అందుకు సిద్ధపడింది. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్ ఇప్పటికే చర్చలు జరిపి వెళ్లారు. అమెరికా వాణిజ్య కార్యదర్శి హెూవార్డ్ ద్వైపాక్షిక ఒప్పందంలో వ్యవసాయాన్ని మినహాయించేందుకు వీలు లేదని స్పష్టం చేశారు. ఫ్రీ ట్రేడ్ ఒప్పందం జరిగితే, అమెరికా వ్యవసాయ ఉత్పత్తులన్నీ సుంకాలు లేకుండా దిగుమతి చేసుకోవలసి ఉంటుంది. పాలు, పాల పొడి, సోయా బీన్స్, కాఫీ, మొక్కజొన్న, గోధుమలు, బియ్యం, పప్పులు, నూనె గింజలు, పత్తి, ఎథనాల్ దిగుమతులలో ఉంటాయి. జన్యు మార్పిడి విత్తనాలు, పండ్లు, కూరగాయలు, ప్రాసెసింగ్ చేసిన ఆహార పదార్థాలు దిగుమతులు అవుతాయి. ఎరువులు, డీజిల్‌పై ఇస్తున్న సబ్సిడీలు తగ్గించాలని కూడా అమెరికా కోరుతున్నది. అమెరికాలో బ్లూ బాక్స్, అంబర్ బాక్స్, గ్రీన్ బాక్స్‌ల పేరుతో రైతులకు వ్యవసాయ పెట్టుబడులలో 50 శాతం వరకు సబ్సిడీలు ఇస్తారు. మన ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు అన్నీ కలిపి 3 శాతం మించి లేవు. అందువల్ల మన పంటల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువ. ఎరువులు, డీజిల్‌పై సబ్సిడీలు తగ్గిస్తే మన పంటల ఉత్పత్తి ఖర్చులు మరింత పెరుగుతాయి. 50 శాతం సబ్సిడీలు పొందుతున్న అమెరికా రైతులతో హీనమైన సబ్సిడీలు పొందుతూ పంటలు పండిస్తున్న మన రైతులు పోటీ పడాల్సి వస్తుంది. అది సాధ్యం అయ్యేది కాదు, ఈ పోటీలో మన పంటలు ధరలు పడిపోయి మన రైతులు దివాళా తీయడం తప్ప వేరే మార్గం ఉండదు. విదేశీ, స్వదేశీ కంపెనీలు, ఎగుమతి, దిగుమతి వ్యాపారులు కుమ్మక్కై ధరలు తెగ కోసి లాభాలు గడించడానికి ఉపయోగపడుతుంది. మన ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయాలన్నది అమెరికా విధిస్తున్న మరొక షరతు. ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాల నిమిత్తం ప్రభుత్వం కొనుగోలు చేసి నిల్వ ఉంచుతుంది. ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కొనుగోలు ఉండడానికి, కొంతవరకు వ్యాపారులు మార్కెట్ రేట్లు తెగ్గోయడానికి వీలు లేకుండా ఉంది. ప్రభుత్వ సంస్థలు కొనుగోలు బాధ్యత నుండి తప్పుకుంటే వ్యాపారుల ఇష్టారాజ్యం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధి రద్దు చేసింది. ప్రభుత్వ సంస్థలు కొనుగోళ్ళు చేయడం లేదు. ఫలితంగా ఈ ఏడాది రైతులు పండిస్తున్న మన పంటల ధరలన్నీ పడిపోయాయి. మిర్చి, పొగాకు, ధాన్యం, మినుములు, పత్తి, జీడి పిక్కలు, కోకో గింజల ధరలు గత ఏడాదికన్నా సగానికి సగం తగ్గించుకోవడం, లేదా అసలు కొనకపోవడం చూస్తున్నాము. అగ్రిమెంట్ రాకముందే ఇలా ఉంటే అగ్రిమెంట్ వస్తే ఎలా ఉంటుందో ఊహించాలంటేనే పరిస్థితి భయానకంగా ఉంది. అమెరికా కంపెనీలపై వ్యాజ్యాలు వేసే విధానం రద్దు చేయాలన్నది అగ్రిమెంట్‌లో అమెరికా కోరుతున్న మరొక షరతు. ఇప్పటికే బహుళజాతి కంపెనీలకు లొంగిన భారత ప్రభుత్వం విత్తన చట్టాన్ని పక్కన పెట్టింది. ప్రత్తి పంటకు మాత్రమే ఉన్నది. నాసిరకం విత్తనాల వల్ల రైతులు నష్టపోతే కోర్టుకు వెళ్లే అవకాశం ఉంది. ఈ అవకాశం ఉండగానే కంపెనీలు కోర్టు తీర్పులకు సైతం లెక్కచేయకుండా రైతులను ముప్పతిప్పలు పెడుతున్నాయి. కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా చేస్తే కంపెనీల ఇష్టారాజ్యం అవుతుంది. నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారకాలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తాయి. వ్యవసాయ మార్కెటిం గ్ జాతీయ విధాన పత్రం కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం విడుదల చేసింది. పత్రం విడుదల చేసిన 15 రోజుల లోపల అభ్యంతరాలు ఉంటే తెలియజేయమని చెప్పింది. ఈ పత్రాన్ని పరిశీలిస్తే రెండు అంశాలు స్పష్టం అవుతున్నాయి. 2020లో అప్రజాస్వామికంగా తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాల స్థానంలో కార్పొరేట్ల దోపిడీకి అనుకూలమైన విధానాలను దొడ్డి దారిన అమలుకు పూనుకోవడం. విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీలు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా ప్రవేశించి అయిన కాడికి మన రైతాంగాన్ని దోపిడీ చేయడం. ఇప్పుడున్న మార్కెట్ చట్టానికి 12 సవరణలు చేసింది. సవరణలు అన్నీ విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులు, ఎగుమతి దిగుమతి వ్యాపారులు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా జొరబడి మన రైతులను దోపిడీ చేయడానికి వీలు కల్పించేవే. ఎగుమతి దిగుమతి దారులు, ప్రాసెసింగ్ కంపెనీలు మనకున్న సంస్థగత మార్కెట్ యార్డులు, ఎఫ్‌సిఐ, సిడబ్ల్యూసి, వేర్‌హౌసింగ్ గోడౌన్లను స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి వీలు కల్పించేవే. ఇప్పటికే 2 లక్షల టన్నులు నిల్వ సామర్థ్యం కలిగిన గోడౌన్లు అదానికి అప్పగించారు. ఈ విధానం ప్రకారం పంటలకు మద్దతు ధరల విధానం ఉండదు. రైతులు తమ పంటలను కంపెనీల, వ్యాపార వర్గాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి అమ్ముకోవాల్సి రావడం తప్ప గత్యంతరం ఉండదు. ప్రభుత్వ ఏజెన్సీలేవీ మార్కెట్లో కొనుగోలు చేయవు. ఈ విధానాలు రద్దు చేసిన చట్టాల కన్నా మరింత ప్రమాదకరమైనవి. సరళీకరణ విధానాల పుణ్యమా అని వ్యవసాయ రంగం సంక్షోభానికి గురైంది. రైతు పండించిన పంటలకు మద్దతు ధరలు లేకుండా పోయాయి. ఫలితంగా రైతాంగం రుణగ్రస్తులయ్యారు. మద్దతు ధరల కన్నా తక్కువకు అమ్మడం, కొనడం వలన రైతాంగం ఏటా రూ.2 లక్షల కోట్లు కోల్పోతున్నారని అంచనా. దేశంలో రైతు సంఘాలు చేసిన పోరాట ఫలితంగా స్వామినాథన్ కమిషన్ ఏర్పడింది. స్వామినాథన్ కమిషన్ వ్యవసాయ సంక్షోభం పరిష్కారానికి అనేక విలువైన సూచనలు చేసింది. ఆ సూచనలలో అత్యంత కీలకమైనది రైతు పండించిన పంటలకు మద్దతు ధరలు కల్పించడం. స్వామినాథన్ సమగ్ర ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి పంటల ధరలు నిర్ణయించాలని, ఆ ధరల అమలుకు పటిష్టమైన చట్టం చేయాలని సూచించారు. దానిని సి2 ప్లస్ 50 శాతం ఫార్ములాగా పేర్కొన్నారు. దేశంలోని రైతు సంఘాలు సి2 ప్లస్ 50 శాతం ఫార్ములా అమలు కోసం, రైతు రుణ విముక్తి కోసం పోరాటం సాగించిన క్రమంలో బిజెపి ఎన్నికలలో అమలుకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చాక మోసగించింది. రైతులు కోరుతున్న చట్టాలకు మారుగా కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు మూడు నల్ల చట్టాలను తెచ్చింది. 13 మాసాల రైతాంగ పోరాట ఫలితంగా అవి రద్దయ్యాయి. ఆ సందర్భంగా రైతు సంఘాలకు రాత పూర్వకంగా ఇచ్చిన హామీని తుంగలో తొక్కి కార్పొరేట్ అనుకూలమైన విధానాలతో వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం రూపొందించింది. బిజెపి ప్రభుత్వం భారత రైతాంగానికి ద్రోహం చేసింది. వ్యవసాయ రంగాన్ని విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం. దానితో పాటు మొత్తం మన వ్యవసాయ రంగాన్ని అదాని, అంబానీలకు, సింజెంటా, పైనీర్, కార్గిల్, బేయర్, డూపాంట్ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి సిద్ధం అవు తుంది. 'ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్, వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం' అమలైతే మన వ్యవసాయ రంగాన్ని బహుళజాతి కంపెనీల కబంధ హస్తాలకు అప్పగించడమే. చేయడం కోసం గతంలో 13 నెలలు పోరాడి ఎలా రద్దు చేయిం చుకు న్నామో ప్లస్ 50 ధరల కోసం, రుణ విమోచన చట్టం కోసం అంతకన్నా మిన్నగా పోరాడాల్సిన అవసరం ఉంది. అందుకుగాను రైతాంగం, కౌలురైతులు, వ్యవసాయ కార్మికులు సన్నాహం కావాల్సి ఉంది.

# కాంగ్రెస్ నాయకుల దిష్టి బొమ్మ దగ్ధం..

### - పరిపాలన చేత కాక మాటలతో ఎదురు దాడ- సింగిరెడ్డి తిరుపతి రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు



హుజురాబాద్ మే 15 (తెలంగాణ పత్రిక):ఇల్లందకుంట మండల కేంద్రంలోనీ గరుడ చౌరస్తా లో కాంగ్రెస్ నాయకుల దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. అనంతరం బీజేపీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు జగ్గారెడ్డి, బిజెపి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసినారు. పీసీసీ అధ్యక్షులు ఈటల రాజేందర్ కులము ప్రస్తావన తీసుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేసి దేశానికే ఆదర్శంగా నిలిచామని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వము మహేష్ కుమార్ గౌడ్ మీ కులగనలో ఈటల రాజేందర్ కులము నమోదు చేయలేదా, మీరు చేసిన కులగనన అంతా ఒక బూటకమా దీనికి సమాధానం చెప్పాలి. మీరు చేసిన కుల గణన సర్వేలో క్రిస్టియానిటీ మతం వారిని తక్కువగా చూపించడమే కాకుండా ముస్లింలను బీసీలలో కలిపి ఈ రాష్ట్రానికి సమాజానికి చాలా నష్టం చేశారు అది సరిపోదు అనుకోని ఇప్పుడు ఏకంగా సీనియర్ నాయకులు ఒక పార్లమెంటు సభ్యుడినీ పట్టుకొని నీ కులం ఏంటని అడిగి కులాల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారా తెలంగాణ ప్రజలు మీకు అధికారం ఇచ్చింది ఎందుకేనా ఒక్కసారి ఆలోచన చేయాలి. ఇక జగ్గారెడ్డి విషయానికి వస్తే ఆయనే ఎప్పుడు ఎవరిమీద పిచ్చి పట్టిన కుక్కలాగా అరుస్తాడో ఎవరికీ తెలవదు ఇదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన గాని రాష్ట్రంలో ఉన్న ఇతర నాయకుల పైన ఎప్పుడు ఏ విధంగా సంస్కారం లేని నాయకుడు అని చెప్పడానికి సిగ్గుపడే జగ్గారెడ్డి ఎలా ప్రవర్తన ఉంటుందో మాకంటే మీకే బాగా తెలుసు పత్రిక మిత్రులారా కాబట్టి అలాంటి నాయకుల పార్టీ కాంగ్రెస్ పార్టీ వారి గురించి మాట్లాడితే ఈ ప్రజాస్వామ్య దేశంలో అలాంటి వాళ్ళు రాజకీయాల్లో ఉన్నారంటేనే అసహ్యం వేస్తుంది ఆ భాష కానీ ఆ విధానం కాని చూస్తే తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటివారా రాజకీయ నాయకులు అని అనుమానం కలిగేటట్టుగా ఉంది కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నా విన్నపము ఇలాంటి సంస్కారం లేని మీ నాయకులను సస్పెండ్ చేస్తారు లేదా వారి నోటికి తాళం వేస్తారో ఆలోచించండి లేనియెడల తెలంగాణ సమాజమే మీ పైన కాంగ్రెస్ పార్టీ పైన తిరగబడి మిమ్మల్ని భూస్థాపితం చేయక తప్పదు ఈటల రాజేందర్ వ్యక్తిత్వము రాజకీయ జీవితాన్ని ఒకసారి ఆలోచన చేస్తే మనకు అర్థమవుతుంది రాజకీయాలలో అజాతశత్రువుగా ఉంటూ అందరినీ చిరునవ్వుతో పలకరిస్తూ విమర్శకులను కూడా సత్యమర్శగా తీసుకొని రాజకీయాలు చేసే ఈటల రాజేందర్ పైనే ఈ విధంగా మాట్లాడుతున్నారు అంటే మిమ్మల్ని ఏమనాలి తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో ఈటెల రాజేందర్ ప్రస్థానము ఎంతో విశిష్టము మరియు ప్రత్యేకము ఉద్యమ సమయంలో ఉద్యమానికి కావలసిన ఆక్సిజన్ను అందించడమే కాకుండా కొవ్వొత్తిలా తను కరుగుతూ తెలంగాణ ఉద్యమానికి ఏ విధంగా సేవలందించారో మనకందరికీ విధితమే కాబట్టి మిత్రులారా తెలంగాణ రాష్ట్రము ఆదర్శంగా ఉండాలంటే మన నాయకుల మాట తీరు నడక నడత ఆదర్శంగా ఉండాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,కొత్త శ్రీనివాస్,కంకణాల సురేందర్ రెడ్డి,గురుకుంట్ల సాంబయ్య, ఎండి షఫీ ఖాన్,శీలం శ్రీనివాస్,కందాల రాజేందర్,గుత్తికొండ రాంబాబు,మట్ట పవన్ రెడ్డి, బక్కతట్ల రాజయ్య,ఉప్పు దుర్గన్న,మట్ట బాల్ రెడ్డి,బండి రాజు, దురిశెట్టి ఓంకార్,చదువు సాయి రెడ్డి, కళాల సంజీవ్,తుపాకుల సతీష్,జోడు సంపత్,నూనె శివ, బక్కతట్ల రాకేష్,కమ్మగోని అజయ్,బీనవేని అనిల్,మట్ట సుధాకర్ రెడ్డి,తిప్పరబోయిన సమ్మయ్య,నర్రా మధుకర్ రెడ్డి,శ్రావణ్,మేకల మురళి,అశోక్,సంజీవ్,చంద్రమౌళి,రవి,స్వామిదాసు,తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### యండి ఇమ్రాన్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు



నంగునూరు, మే 15 (తెలంగాణ పత్రిక): నంగనూరు మండల తహశీల్దార్ కార్యాలయ సర్కిల్ లో స్వామీ వివేకానంద విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు పాక్షికంగా ధ్వంసం చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షుడు ఎం.డి.ఇమ్రాన్ ఒక ప్రకటనలో ఖండించారు. స్వామి వివేకానంద యువతకు ఆదర్శమని, యువత చెడును వదిలి సన్మార్గంలో నడిచి అందరికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చిన మహనీయులని తెలియజేశారు. అలాంటి మహనీయుని విగ్రహాన్ని ధ్వంసం చెయ్యడం దురదృష్టకరమన్నారు. శాంతియుత వాతావరణం కలిగివున్న గ్రామంలో ఇలాంటి సంఘటన జరగడం బాధాకరం అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు శాఖ దుండగులను గుర్తించడానికి తీవ్రంగా కృషి చెయ్యడం హర్షణీయం అని తెలిపారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే...



నిర్మల్ జిల్లా లోకేశ్వరం (భైంసా) మే 15(తెలంగాణ పత్రిక): నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 40మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన 20 లక్షల రూపాయల విలువైన చెక్కులను మాజీ ఎమ్మెల్యే, ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్ గురువారం భైంసాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ట కాలంలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో బాసటగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా బాధితుల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ చంద్రే, రావుల గంగారెడ్డి, బెజ్జంకి ముత్యం రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బంక బాబు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్ దంపతులు



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే15(,తెలంగాణ ప్రతినిధి):జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం త్రివేణి సంగమం వేద మంత్రోచ్ఛారణలతో మారుమోగుతోంది. దక్షిణాది రాష్ట్రాల్లోనే ఏకైక క్షేత్రం అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి సంగమంలో ఉదయం 5.44 నిమిషాలకు పుష్కరాలు లాంఛనంగా ప్రారంభం అయ్యాయి. కాగా, గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు – పద్మ దంపతులు వేకువ జామునే త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేశారు. త్రివేణి సంగమ క్షేత్రం, త్రిలింగ క్షేత్రం అయిన కాళేశ్వరం అత్యంత అరుదైన ఘట్టానికి వేదికగా నిలిచింది. ఇప్పటి వరకూ స%శీ%ప్రదాయానికే పరిమితమైన సరస్వతి పుష్కరాలు ఈ సారి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. గోదావరి, ప్రాణహిత నదులు కలిసిన చోట అంతర్వాహినిగా సరస్వతీ నది ఉద్భవించిన ప్రాంతంలో సరస్వతి పుష్కరాలు ప్రారంభమయ్యాయి. అదేవిధంగా, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఆయన సతీమణీ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, హైకోర్టు న్యాయమూర్తి సూరపల్లి నంద, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లతో పాటు పలువురు ప్రముఖులు త్రివేణి సంగమ క్షేత్రంలో సరస్వతీ పుష్కర వేడుక ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.

# పేదలకు పెద్దన్న నిరుపేద కుటుంబాలకు అండ: వినోదన్న



పెద్దపల్లి, ప్రతినిధి మే 15 ( తెలంగాణ పత్రిక ) ఆడపిల్లలకు పెళ్లికానుక అమ్మాయి పెళ్లి భారం అనుకునే కుటుంబాలకు పెళ్లి కానుకతో ఆర్థిక భరోసా ఇస్తున్నారు.నిరుపేదలకు అవసరం వచ్చిందంటే చాలు విజ్జన్న యువసేన వ్యవస్థాపకులు వినోదన్న పెద్దన్న గా వ్యవహరిస్తున్నాడు. ఓదెల మండలం లోని గూడెం గ్రామానికి చెందిన తిప్పారపు రాజేశ్వరి కూతురు సరళ వివాహం ఉండటం తో విజ్జన్న యువసేన ఆధ్వర్యంలో క్వింటల్ బియ్యం పంపిణి చేసారు.ఈ సందర్భంగా అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న పై అభిమానం తో నియోజకవర్గం వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.రానున్న రోజుల్లో మరిన్నిసేవాకార్యక్రమాలుచేసేంధుకుసిద్ధగా ఉన్నట్లుతెలిపారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిట్ల రామ్,పెద్దపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పారపు ప్రభాకర్, కర్ర శ్రీధర్, కంకర కుమారస్వామి, ఉప్పుల ప్రశాంత్, తిప్పారపు అభిలాష్, చేల్పూరి ఐలయ్య ప్రశాంత్,మణి పలువురు పాల్గొన్నారు

# ఏఈఓ పై సస్పెన్షన్ ఎత్తివేయకపోతే ధర్నా చేస్తాం : దూది వెంకటపురం రైతుల హెచ్చరిక



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 15 :రైతుల కోసం వృత్తిని ఆదర్శంగా నిర్వహిస్తున్న ఏఈఓ ప్రణీత ను అకారణంగా సస్పెండ్ చేయడం సబబు కాదని, వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయకపోతే ధర్నా నిర్వహించి న్యాయం జరిగే వరకూ పోరాటం చేయనున్నట్లు దూది వెంకటాపురం రైతులు ముక్తకంఠంతో హెచ్చరించారు.

ఇటీవల దూది వెంకటాపురం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జి ఏఈఓ ను అకారణంగా సస్పెండ్ చేశారని ఆగ్రహిస్తూ గురువారం కలెక్టర్ కు లిఖితపూర్వకంగా వాస్తవాలను వివరిస్తూ మీడియాతో మాట్లాడారు.రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రం లో జరిగిన సంఘటనపై ఏఈఓ ను సస్పెండ్ చేయడం దారుణమని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు.దళారులను గుర్తించి రైతులకు మేలు చేస్తున్న ఏ ఈ ఓ ను సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు.వ్యాపారస్తుల ధాన్యం కుప్పలను గుర్తించిన ఏఈఓ పక్కకు పెట్టించారని ప్రత్యేక సాక్షులు రైతులు చెబుతున్నారు. అట్టి దాన్యం కుప్పలకు గన్ని సంచులు ఇవ్వడం కానీ, తేమశాతం కొలవడం కానీ ఎలాంటివీ ఏఈఓ చేయలేదని రైతులు వివరించారు. వెంటనే డ్యూటీ కల్పించాలని రైతులను కోరారు. ఆర్ డి ఓ వెంటనే విచారణ చేసి ఏ ఈ ఓ సస్పెన్సన్ ఎత్తివేయాలని కోరారు. విధులను చక్కగా నిర్వర్తిస్తూ రైతులకు మేలు చేస్తున్న ఏఈఓ సస్పెన్షన్ నిజాయితీ ఉద్యోగులకు అవమానమని రైతుల హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు లికిత పూర్వక పత్రాన్ని అందించారు.అవసరమైతే ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు వచ్చి ఆర్డిఓ విచారణ జరపాలని రైతులు డిమాండ్ చేశారు.

# అక్రమ మహారాష్ట్ర దేశీదారు తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్.. ఎక్సైజ్ సీఐ విజేందర్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 15 :- ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలో అక్రమంగా మహారాష్ట్ర దేశీ దారు మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ విజేందర్ తెలిపారు. మండలంలోని అర్లి గ్రామానికి చెందిన అశోక్ మహారాష్ట్ర దేశీ దారు మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకొని ఆయన వద్ద 60 దేశీ దారు సీసాలు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ విజేందర్ తెలిపారు.



# నగరంలో 58 కోట్ల 43 లక్షల విలువగల అభివృద్ధి పనులు పూర్తి చేశాం

**- నగరంలో డార్క్ స్పాట్ లేకుండా 352 నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు- కార్పొరేషన్ పరిధిలో 45 కోట్లతో నూతన సిసి రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం- పారిశుధ్య నిర్వహణ మెరుగుపరిచేలా నూతన వాహనాలు పరికరాల కొనుగోలు- రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనుల పై పత్రికా ప్రకటన విడుదల - రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి,ప్రతినిధి మే 15 ( తెలంగాణ పత్రిక) గత సంవత్సర కాలం రామగుండం నగరంలో 58 కోట్ల 43 లక్షల విలువగల అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరిగిందని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షగురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 15వ ఆర్థిక సంఘం ద్వారా 9 కోట్ల 64 లక్షల రూపాయలు, ఎల్.ఆర్.ఎస్ ఇంట్రెస్ట్ ఫండ్స్ క్రింద 84 లక్షల రూపాయలు, 14వ ఆర్థిక సంఘం క్రింద 50 లక్షల రూపాయలు, టి.యు.ఎఫ్.ఐ.డి.సి క్రింద 45 కోట్ల రూపాయలు, ప్రత్యేక అభివృద్ధి కింద కోటి 84 లక్షల రూపాయలు, వరద సహాయ నిధుల కింద 65 లక్షల రూపాయల తో వివిధ అభివృద్ధి పనులుపూర్తి చేసామన్నారు.నగరంలో డార్క్ స్పాట్ లేకుండా విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు ప్రాధాన్యత కల్పించామని అన్నారు. త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు నూతన డ్రైయిన్ నిర్మాణ పనులు పూర్తి చేశామని , మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ చేసేందుకు పకడ్బందీ చర్యలు తీసుకున్నామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగించి 80 లక్షల రూపాయలతో 8 ట్రాక్టర్లు,65 లక్షల 50 వేల రూపాయలతో 8 ట్రాలీలు,47 లక్షల రూపాయలతో 5 ట్రాక్టర్ విత్ ట్రాలీలను, 76 లక్షల రూపాయలతో 2 జేసిబీ లను మెరుగ్గా పారి శుధ్యం నిర్వహించేందుకు కొనుగోలు చేశామని తెలిపారు.పారిశుధ్య సిబ్బందికి అవసరమైన భద్రత సామాగ్రి కోసం 4 లక్షల 50 వేలు ఖర్చు చేశామన్నారు.83 లక్షల రూపాయలతో డ్రై రిసోర్స్ కేంద్రం, 5 ఇంక్లైన్ కాలనీ వద్ద కోటి 43 లక్షల రూపాయలతో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు పూర్తి చేశామనికలెక్టర్ తెలిపారు.4 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ రామగుండం నగరంలో నీటి సరఫరా కనెక్షన్స్ అవసరమైన డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ వేయడం వంటి పనులు పూర్తి చేశామన్నారు. రామగుండం నగరంలో డార్క్ స్పాట్ ఉండకుండా ఎల్ఆర్ఎస్ వడ్డీ సొమ్మును వినియోగించి 20 లక్షల రూపాయలతో స్ట్రీట్ లైట్స్, 25 లక్షల రూపాయలతో 400 ఎల్ఈడి లైట్స్, 36 లక్షల రూపాయలతో విద్యుత్ స్తంభాల తరలింపు పనులు చేపట్టి పూర్తి చేశామని అన్నారు. నగరంలో 352 నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి డార్క్ స్పాట్ లేకుండా చేశామని అన్నారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్..డి.సి) ద్వారా 45 కోట్ల రూపాయలుఖర్చు చేసి నగరంలోని వివిధ డివిజన్ లలో అవసరమైన చోట సీసీ రోడ్డు మురికి కాల్వ నిర్మాణ పనులు పూర్తి చేశామన్నారు.ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా కోటి 80 లక్షల రూపాయలతో సిసి రోడ్డు అండ్ గ్రౌండ్ డ్రైనేజ్, ఓపెన్ డ్రెయిన్ నిర్మాణ పనులుపూర్తి చేసామన్నారు.వరద సహాయక నిధుల నుంచి 65 లక్షల రూపాయలు ఖర్చు చేసి మ్యాన్ హోల్స్ నుమరమ్మతు పనులు పూర్తి చేశామన్నారు.గత సంవత్సర కాలంలో ప్రభుత్వం ఈ 58 కోట్ల 43 లక్షలు ఖర్చుచేసి అభివృద్ధి పనులు పూర్తి చేశామని,రాబోయే రోజులలో కూడా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు మరిన్ని ఖర్చు చేసి, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి కలెక్టర్ఒక ప్రకటనలో తెలిపారు.

# రెండేళ్లుగా స్తంభించిపోయిన ఆర్టీఐకు కమిషనర్‌ల నియామకం

## ఎం.గోపాలకృష్ణ ఆర్టీఐ వీపనగండ్ల మండల అధ్యక్షుడు

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 15 తెలంగాణ పత్రిక: సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన తెలంగాణ రాష్ట్రంలో సహచార హక్కు కమిషన్‌ను రెండేళ్లుగా ఏర్పాటు చేయలేదు. కమిషన్ ఏర్పాటు- నియామకాలను ప్రస్తుత, గత ప్రభుత్వాలు సరిగా పట్టించుకోకలేదు. దీంతో నెలలతరబడి లక్షల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. సమాచార హక్కు చట్టం ఉద్దేశ్యం కూడా నెరవేరడం లేదు. అయితే, తెలంగాణలో సమాచార కమిషనర్‌లు లేరని బాధపడ్డాం. తాజాగా ప్రధాన సమాచార కమిషనర్లు, నలుగురు కొత్త కమిషనర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. ఐఎఫ్ఎస్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డిని రాష్ట్ర సమాచార హక్కు ప్రధాన కమిషనర్ను నియమించారు. ఈ నియమకాలు స్వాగతించదగ్గ మంచి పరిణామంగా చెప్పుకోవచ్చు. కమిషనర్‌లుగా పాత్రికేయుల రంగం నుంచి పీవీ శ్రీనివాసరావు, బోరెడ్డిఅయోధ్యరెడ్డిని, న్యాయవాదుల రంగం నుంచి దేశాల భూపాల్, మొహిసినా పర్వీన్‌లను ఎస్ఐసీలుగా నియమించారు. ప్రభుత్వం ఏడుగురిని నియమించాలని ప్రతిపాదించింది. వారిలో కప్పర హరిప్రసాద్, వైష్ణవి, కేఎల్ఎన్ ప్రసాద్, రాములు ఉన్నారు. దీనికి సంబంధించిన ఫైలును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు పంపించింది. ఏ కారణాల వల్లనో గవర్నర్ ముగ్గురిని కాకుండా నలుగురి పేర్లను మాత్రమే ఖరారు చేసింది. ఇప్పటికైనా తెలంగాణలో ప్రభుత్వం నుంచి జవాబుదారీతనం, పారదర్శకత కోరుకునే పౌరులకు ఆర్టీఐ సేవలు అందుబాటులోకి వస్తాయనుకోవాలి. సీఎంగా పదవీ బాధ్యతలు తీసుకోకముందు రేవంత్ రెడ్డి ఒక విషయానికి సంబంధించి ఆర్టీఐ ఆఫీసులో దరఖాస్తు చేసుకున్నారు. నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు ప్రైవేటు లీజుకు సంబంధించి గత ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పంద వివరాలు అందించాలని టీపీసీసీగా ఉన్న రేవంత్ అడిగారు. ఒక పౌరుడిగా ఎంపీ, టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సమాచార హక్కు చట్టం కింద హెచ్ఎండీఏకు ఈ దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు స్పందించలేదు, దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. తాము అధికారంలోకి వస్తే సమాచార హక్కు చట్టాన్ని రాష్ట్రంలో పక్కా అమలు చేస్తామని రేవంత్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించి చాలా



హామీలు ఇచ్చారు. కానీ రేవంత్ అధికారం చేపట్టి ఏడాది పూర్తయినా సమాచార కమిషన్ నియామకం జరగలేదు. జనవరి 2025లో కూడా దీని మీద రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం స్పందించలేదు. నిర్దిష్ట సమయంలోగా ఖాళీగా ఉన్న సమాచార కమిషనర్ పోస్టులను భర్తీ చేయాలని సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని చాలా కాలం కిందటే ఆదేశించింది. దీనికి సంబంధించి 2023 జూన్‌లో నోటిఫికేషన్ను జారీ చేసింది. 2023 డిసెంబరులో ప్రభుత్వం మారడం, తర్వాత మళ్లీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో నియామక ప్రక్రియ ఆలస్యమైంది. అయితే, ఓ ప్రధాన కమిషనర్, ఆరుగుర కమిషనర్ల నియామకానికి సంబంధించి ప్రస్తుత ప్రభుత్వం గత జూన్‌లో మళ్లీ నోటిఫికేషన్ జారీ చేసింది. రాజకీయ జోక్యం లేకుండా నియామకాలు జరగాలని సీఎం బ్రహ్మాండంగా ఆదేశించారు. ఇందులో భాగంగా ఓ జాబితాను సిద్ధం చేశారు. అంతేకాకుండా ఇంటెలిజెన్స్ విచారణ కూడా మొదలుపెట్టారు. చివరాఖరికి కమిషన్ ఏర్పాటు, కమిషనర్ల నియామకం జరిగింది. ఇప్పుడైనా ప్రజల దరఖాస్తులకు స్పందన లభిస్తుందో లేదో వేచి చూడాలి. అయితే, ఆంధ్రప్రదేశ్లో కూడా కమిషనర్‌ల నియామకాల విషయంలో పురోగతి కనబడడం లేదు. సమాచార కమిషన్ నియామకాల అంశంపై సుప్రీంకోర్టు గతంలో మరోసారి ఏపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. నియామక ప్రక్రియను ప్రారంభించామని, త్వరలో పూర్తి చేస్తామని ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేసింది.

# బోరిగాం ఘటనపై స్పందించిన మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్

**- సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని గ్రామస్తులకు పిలుపు**



నిర్మల్ జిల్లా లోకేశ్వరం (భైంసా) మే 15 (తెలంగాణ పత్రిక): ముధోల్ మండలంలోని బోరిగాం గ్రామంలో బౌద్ధ పౌర్ణమి సందర్భంగా ఈ నెల 12న ఇరు వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఘటనపై మాజీ ఎమ్మెల్యే,ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్ గురువారం భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బోరుగాం గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడం దురదృష్టకరమని అన్నారు. గ్రామంలోని ప్రజలంతా సంయమనం పాటించాలని సమస్యను సాధ్యమైనంత వరకూ సామరస్యంగా పరిష్కరించుకోవాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ,కలెక్టర్ గ్రామాన్ని సందర్శించడం జరిగిందని సమస్యను అన్ని కోణాల్లో పరిశీలించి నివేదికను పై అధికారులకు, ప్రభుత్వానికి చేరవేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా తాను కూడా సమస్యను రెవిన్యూ మంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అప్పటివరకు గ్రామస్తులు అందరూ సంయమనం పాటిస్తూ ఎవరు కూడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు గానీ,చేష్టలకు గానీ పాల్పడకుండా ఉండాలని సూచించారు. ఇరు వర్గాలు అధికారుల సమక్షంలో కూర్చుని సమస్యను పరిష్కరించుకుందామని అన్నారు. ఈ సమావేశంలో భైంసా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెజ్జంకి ముత్యం రెడ్డి, రావుల గంగారెడ్డి, బషీర్,బంక బాబు, దేవిదాస్,రాంచంద్ర రెడ్డి తదితరులు ఉన్నారు.

# వివేకానందుని విగ్రహం ధ్వంసం

**- ఘటనకు నిరసనగా బంద్ - రాస్తారోకో నిర్వహించిన వివిధ సంఘాలు - నిరసనగా బైక్ ర్యాలీ**




నంగునూరు, మే 15 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన నంగునూరులోని వివేకానంద సర్కిల్లో ఏర్పాటు చేసిన వివేకానంద విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీంతో నంగునూరులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను, రాజగోపాలపేట ఎస్సై ఆసిఫ్ ఆధ్వర్యంలో పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఈ ఘటనను నిరసిస్తూ గురువారం నంగునూరులో బందు పాటించారు. వివేకానంద యూత్ అసోసియేషన్, వివిధ సంఘాలు, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నంగునూరులో బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం వివేకానంద సర్కిల్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో వల్ల వాహనాలు నిలిచిపోయాయి. టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, బీజేపీ సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు వెంకట్ రామిరెడ్డి, బీజేపీ నాయకులు కోల సతీశ్, పప్పు సురేందర్ రెడ్డి, జీడిపల్లి రజనీకర్ రెడ్డి, గంధం పరమేశ్వర్ రెడ్డి, పరకాల తిరుపతి రెడ్డి, అమిరిశెట్టి ప్రవీణ్, కుమార్ తుపాకుల నరేశ్, బూరుగు శ్రీనివాస్, సాధువుల నరేందర్, కాంగ్రెస్ నాయకులు చెలికాని యాదగిరి, గోనెపల్లి శివగౌడ్, బొల్లు సంజీవ్, కమలాకర్, తదితరుల ఆధ్వర్యంలో ఈ ర్యాలీ, రాస్తారోకో జరిగింది. ఈ సందర్భంగా ఆయా పార్టీలు వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ వివేకానందుడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వివేకానంద విగ్రహ ధ్వంసం ఘటన మంగళవారం రాత్రి ఘటన జరిగిందని భావిస్తున్నారు. బుధ వారం సాయంత్రం 7 గంటల సమయంలో వివేకానంద విగ్రహాన్ని ధ్వంసం చేసిన విషయాన్ని గుర్తించారు. విగ్రహం ముక్కు, గడబ ధ్వంసం అయింది. ఈ సంఘటనపై వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి బుధవారం రాత్రి రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వివిధ సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో గురువారం బందుకు పిలుపునిచ్చి బందు పాటించి, నిరసనగా బైక్ ర్యాలీ, రాస్తారోకో వహించారు. సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను ఆధ్వర్యంలో పోలీసులు వివేకానంద విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని మూడు రోజుల్లో పట్టుకొని చట్టపరంగా శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో ముగిసింది.

# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి మే 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి... త్రిబుల్ ఆర్ రీజినల్ రింగ్ రోడ్ భూములకు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం చెల్లింపులు ప్రామాణికంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీజనల్ రింగ్ రోడ్ (%===%) విస్తరణ పనుల ప్రగతిని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పరిధిలోని భూసేకరణకు సంబంధించి అంశాలపై గురువారం కలెక్టర్ మినీ సమావేశం మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతులతో మాట్లాడి సెట్ చేస్తామన్న నాయకులు ప్రామాణికంగా ఇస్తామని నష్టపరిహారం చెప్పడం సరికాదని రైతులు తెలిపారు. కోట్లల్లో డిమాండ్ ఉంటే లక్షలలో ఇచ్చే పరిహారం ఏం సరిపోతుందని రైతులు పేర్కొన్నారు. ఇలాంటి అప్పుడు రైతులకు త్రిబుల్ ఆర్ నష్టపరిహారం చెల్లించి ప్రతి రైతులను ఒప్పించి భూమి పోయిన రైతులకు ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలో భూసేకరణ చూపించాలి లేదా వారికి అనుసంధానం అయినటువంటి భూమిని మరోచోట చూపించాలని రైతులకు కొంచెం ప్రామాణికంగా ఎక్కువ తగ్గులు ఉండాలి గాని మరి మేము తక్కువ ఇస్తామంటే రైతులు భూములు ఎవరని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో త్రిపురారు కట్టే పరిస్థితిలో ఉమ్మడి మెదక్ జిల్లాలోని సంబంధించిన వివరాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని సమీక్ష సమావేశంలో తెలిపారు. వాడిని ప్రామాణికంగా తీసుకొని అందరికీ నష్టపరిహారం చెల్లించే విధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.

# విదేశీ సుందరీమణుల కాళ్ళను మన ఆడపడుచుల చేత కలిగించడం అవమానకరం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 15 ( తెలంగాణ పత్రిక ) తెలం గాణ ఆడబిడ్డలతో విదేశీ అందగత్తెల కాళ్ళను కడిగించడం అవమానకరం, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయుటవే, సాంప్రదాయాలను గౌరవించాలి తప్ప అవమానించడం సరికాదు, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే క్షమాపణ చెప్పి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి, ప్రపంచ అర్ధగత్తెల పోటీల పేరుతో తెలంగాణ మహిళలతో విదేశీ మహిళల కాలు కడిగించడం కాంగ్రెస్ ప్రభుత్వ బానిసత్వానికి మహిళలపై ద్వేష భావానికి నిదర్శనం ఇది తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవం మీద దాడి తెలంగాణ ఆడబిడ్డల ఆత్మ విమానాన్ని అందాల పోటీకి వచ్చిన సుందరి మరల పాదాల దగ్గర పెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడానికి తెలంగాణ రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి తీవ్రంగా ఖండించారు అందాల పోటీలో భాగంగా రామప్ప దేవాలయ సందర్శనకు వచ్చిన సుందరి మనుల కాళ్ళను తెలంగాణ ఆడపడుచుల చేత కడిగించి ఆత్మగౌరవాన్ని దెబ్బ తీశారు, దళిత గిరిజన మహిళల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీరు మరింత అవమానకరం, ఈ దారుణ చర్యకు రాష్ట్ర ప్రభుత్వమే క్షమాపణ చెప్పి, ఈ కార్యక్రమం నిర్వాహకులపై సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు, తెలంగాణ గర్వించే సమ్మక్క సారక్క పుట్టిన ఏరియాలో ఈ సంఘటన జరగడం చాలా బాధాకరం, ప్రతి ఒక్కరి గౌరవం తప్పనిసరే అందాల పోటీలకు వచ్చిన విదేశీ సుందరిమనుల గౌరవం కూడా చాలా ముఖ్యమే, కానీ మన ఆడపడుచుల గౌరవం తగ్గకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు కానీ మన సొంత ఆడపడుచుల గౌరవం తగ్గకుండా చూసుకునే బాధ్యత మన రాష్ట్ర ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం గా ఉండాలి, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని మన సంస్కృతిని మహిళల గౌరవాన్ని కాపాడడం మన బాధ్యత అని అన్నారు

# పాల్వంచలో గురువారం జరిగిన పలు శుభకార్యాలలో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి మే 16 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచలో గురువారం జరిగిన పలు శుభకార్యాల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాల్వంచ ప్రముఖులు,కనగాల రాంబాబు,జన్మదిన వేడుకల్లో కొత్వాల, పాల్గొని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ కొత్త వెంకటేశ్వర్రావు(మెక్) కాంగ్రెస్ నాయకులు కందుకూరు రాము, గంధం నరసింహారావు, పులి సత్యనారాయణ, మహేష్ బాబు ఫ్యాన్స్ పాల్గొన్నారు. ఆడమ్స్ ఇంజనీరింగ్ కాలేజీ రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ టీచర్స్ కాలనీ నివాసి బుడగం బాలకృష్ణ శివకుమారీల, కుమారుడు,ఫని సాయికృష్ణ లక్ష్మీ కళ్యాణిల, వివాహ రిసెప్షన్లో,కొత్వాల, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు చింతా నాగరాజు, ఎర్రంశెట్టి మధుసూదన రావు, బుడగం రామ్మోహన రావు బుడగం రమేష్ తదితరులు పాల్గొన్నారు. ముస్లిం మైనారిటీ నాయకులు,మహమ్మద్ జాకీర్, కుమారుడు వివాహం సందర్భంగా,కొత్వాల,పాల్గొని వధూవరులకు షాదీ ముబారక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, మైనారిటీ నాయకులు మస్తాన్ ఖురేషి, అక్బర్ సమీర్, అబ్దుల్ రహీం, కరీం, ఖలీల్ ,యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గీసుకొండ గ్రామ శ్రీమంతుడు పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ వజ్రోత్సవ జన్మదిన వేడుకలు



పరకాల నియోజకవర్గం మే 15 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా, గీసుకొండ మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ 75 వ జన్మదినం సందర్భంగా గీసుకొండ సోషల్ సర్వీస్ టీం స్థానిక గీతా లక్ష్మీనారాయణ మహిళా పరపతి సంఘం ఆధ్వర్యంలో కొనాయమాకుల బస్ స్టాండ్ లో ప్రయాణీకులు ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నర్సంపేట బస్ డిపో ఎంఎఫ్ ప్రభాకర్, ఏఈ నరేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సరస్వతీ పుష్కరాల సందర్భంగా మండుటెండల్లో విధులు నిర్వహించనున్న బస్ డ్రైవర్లు, కండక్టర్లకు 100మందికి తెల్ల రుమాళ్లను కూడా లక్ష్మీనారాయణ గారి సౌజన్యంతో పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గీసుకొండ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి, మాజీ చైర్మన్ రామా కుమారస్వామి, ఆర్టీసీ ఉద్యోగి వంగల రాంబాబు,గీసుకొండ సోషల్ సర్వీస్ టీం సభ్యులు కర్ణకంటి రాంమూర్తి, ముల్క సత్యనారాయణ, మహ్మద్ సోనీ,యాదగిరి కుమారస్వామి,పసుల సంపత్, వటుకుల రవికుమార్, గీతా లక్ష్మీనారాయణ మహిళా పరపతి సంఘం అధ్యక్ష కోశాధికారులు కర్ణకంటి రజిత, కత్తి హేమలత, గౌరవ సలహాదారులు కక్కెర్ల సుజాత, వీరగొని హేమలత,పసుల సునిత తదితరులు పాల్గొన్నారు.

## తేజస్వికి ఆర్థిక సహాయం అందించిన విశ్వబ్రాహ్మణ జిల్లా మహిళా అధ్యక్షురాలు గన్నోజు గోవిందమ్మ





(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 15): వేంసూరు మండలం వెంకటాపురం గ్రామం తేజ శ్రీ బీద కుటుంబం చదువులో ఫస్ట్ క్లాస్ లో పాస్ వారికి చదువుకునే ఆర్థిక స్తోమత లేదని తెలుసుకొని స్వయంగా వారి గ్రామం లో వారింటికి వెళ్లి వారిని కలిసి ఆర్దిక సహాయం విశ్వబ్రాహ్మణ మహిళ అధ్యక్షురాలు గన్నోజు గోవిందమ్మ మరియు వేంసూర్ మండలం విశ్వబ్రాహ్మణ సోదరులు ఆధ్వర్యంలో అందరు కలిసి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరియు గౌడుగు రమాదేవి కర్లపూడి నేలవేణి నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు బీరెల్లి జానకి రెడ్డి బీరెల్లి సూచిత్ రెడ్డి బీరెల్లి నిహార్ రెడ్డి సోలిపురం దుర్గారెడ్డి మరికొందరు పాల్గొన్నారు.

## భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి:కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ప్రతినిధి మే15 (తెలంగాణ పత్రిక) :పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఎలిగేడు మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్షఅన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఎలిగేడు తహసిల్దార్ కార్యాలయం సందర్శించి సదస్సుల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలన్నారు.మనకు వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు సంబంధిత నోటీసులు జారీ చేయాలని అన్నారు. భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య,తాహసిల్దార్ యాకన్న,డిప్యూటీ తాసిల్దార్ లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర...



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,15 (తెలంగాణ పత్రిక): జయ శంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల పరిధిలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి . రేగొండ మండలం కనిపర్తి గ్రామ వాస్తవ్యులు,సీనియర్ నాయకులు మునిగాల సంపత్ - లలిత కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో మరియు మొగుళ్ళపల్లి మండలం, చింతలపల్లి గ్రామ వాస్తవ్యులు చంద్రగిరి సాంబయ్య - సుభద్ర కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఆదుకోవాలి.



సంగారెడ్డి 15 మే (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్ర తినిధి..... జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులు ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ గురువా రం డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ అధికారు లు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం వివరాలను నమోదు చేయాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలిపారు. లేకుంటే రైతుల తరఫున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతుల ఆవేదన చూస్తే కండతడి వస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వానికి ఏమో ఏమి గిట్టనట్టుగా మాట్లాడటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి అందాల పోటీల నుండి తిరుగుతున్న రైతులేము అకాల వర్షాలకు నిండా మునిగిపోయి వరి ధాన్యాన్ని నానిపోయి ఉప్పలపై ప్రాణాలు పోతుంటే పట్టించుకోవడంలేదని ఆయన తెలిపారు. ఇలాంటి పరిస్థితి ఉంటే తప్పకుండా రాస్తారోకోలు ధర్నాలు చేయడం తప్పదని ఆయన డిమాండ్ చేశారు.

# రాజాపేట మండలంలో వేసవి శిభిరాలు ప్రారంభం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 15 : రాజపేట మండలంలో గురువారం మూడు ఉన్నత పాఠశాలలో వేసవి శిబిరాలు ప్రారంభమయ్యాయి. 15 రోజుల పాటు జరిగే ఆరు నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక వేసవి శిబిరాలు రాజాపేట ,రఘునాథపూర్,చల్లూరు ఉన్నత పాఠశాలలలో ఉల్లాసముగా ప్రారంభం అయ్యాయి.ఈ శిభిరాలలో యోగ,ధ్యానం,చెస్ ఆట,క్యారమ్ ఆట,మోటివేషన్ ఉపన్యాసాలు,నీతి కథలు,చిత్ర లేఖనం,బొమ్మల తయారీ విధానం మొదలగు వాటికి తర్ఫీదు ఇస్తారని,వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కార్యక్రమాలను ప్రారంభించి ఎంఈఓ చందా రమేష్ కోరారు.క్రమశిక్షణ తో జరిగే 15 రోజులు శిబిర నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని ఎంఈఓ చెప్పారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కె.మనోజ్ కుమార్,బి.వసంత,సట్టు జయంత,ఉపాధ్యాయులు పలుగుల రాజు,కీసరి రమేష్ ,నరసింహాచారి,కృష్ణమూర్తి, నామదేవ్,ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు.రాజపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన శిబిరానికి ఉపాధ్యాయులందరూ దూరంగా ఉండడం చర్చనీయాంశమైంది.ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు జయంత గత విద్యా సంవత్సరం స్కూల్ ఫండ్స్ దుర్వినియోగం,బాసాని యాదగిరి డబ్బులు డ్రా చేయడం,ఇతర అంశాలపై అందరూ అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లా విద్యాధికారి ఇలాగే నిర్లక్ష్యం వహిస్తే రాజపేట ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరే అవకాశాలు లేకుండా పోతాయి.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేయకుండా ఉండేందుకు ప్రభుత్వము ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపును మండల విద్యాధికారి చందా రమేష్ గురువారము ప్రారంభించారు.అనంతరం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత అధ్యక్షతన నిర్వహించిన సమావేశం లో మండల విద్యాధికారి మాట్లాడుతూ...విద్యార్థులలో మేధాశక్తి,ఏకాగ్రత, నైపుణ్యాలను పెంపొందించడానికి సమ్మర్ క్యాంపులు ఎంతో దోహదపడతాయని అన్నారు.ఈ సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.విద్యార్థులకు యోగ,సూర్య నమస్కారాలు,చెస్,క్యారమ్స్ లపై అవగాహన కల్పించారు. ఆ తర్వాత విద్యార్థులకు స్నాక్స్ అందించారు.ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ టి. రేణుక,పాఠశాల ఉపాధ్యాయిని ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా హైవే రోడ్ పై 3 ఎగ్జిట్ రోడ్ లు అందిన ఘనత ఒక్క సత్తుపల్లి నియోజకవర్గందే

### - తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి దయానంద్




వేంసూరు, మే 15 (తెలంగాణ పత్రిక)దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా హైవే రోడ్ పై 3 ఎగ్జిట్ రోడ్ లు అందిన ఘనత ఒక్క సత్తు పల్లి నియోజకవర్గందేనని తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు మండలం, లింగపాలెం హైవే రోడ్ ఎగ్జిట్ నుండి కల్లూరు మండలం, లింగాల హైవే రోడ్ ఎగ్జిట్ వరకు హైవే రోడ్ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో తుమ్మల మాట్లాడుతూ దేశ చరిత్రలో నే ఒక నియోజకవర్గం లో హైవే రోడ్ పై మూడు ఎగ్జిట్ రోడ్ లు ఇవ్వటం ఇదే ప్రధమం అని ఆ ఘనత మీ సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కి, సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలకు దక్కుతుంది అని తెలిపారు.. రైతుల కోసం అన్ని ప్రాంతాల్లో ఎగ్జిట్ పోల్ లు ఇవ్వాలి అని అధికారులకు తెలిపారు.. జులై 2 వ తారీకు కెల్లా హైవే రోడ్ పనులు పూర్తి చేయాలన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం లో హైవే పై 3 ఎగ్జిట్ లు ఇచ్చినందుకు ధన్యవాదములు తెలిపారు.. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి కీ సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రులు బట్టి కి, తుమ్మల కి, పొంగులేటి లకి ఈ సందర్భం గా మట్టా దంపతులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఎమ్మెల్యే దంపతులు తుమ్మలతో కలిసి హైవే రోడ్ పనులు పరిశీలించారు. సత్తుపల్లి నియోజకవర్గం రైతు సోదరులతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయికి, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కి రైతు సోదరులు సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రావి నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు,సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ లు, సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన ఖురేషి పై వ్యాఖ్యలు సరికావు....

మఠంపల్లి, మే 15(తెలంగాణ పత్రిక): కాశ్మీర్లోని పహిల్గాం లో ఉగ్రవాదులు జరిపిన దాడులను తిప్పికొడుతూ భారత ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ కార్యక్రమానికి నాయకత్వం వహించినటువంటి సోఫియా ఖురేషిని బిజెపి మంత్రి విజయ్ షా పాకిస్తాన్ ఉగ్రవాదుల యొక్క సోదరీ అని ప్రస్తావించడాన్ని దేశద్రోహంగా
పరిగణించి వెంటనే అరెస్టు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో గురువారం సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య తో కలిసి విలేఖరులతో మాట్లాడుతూ ప్రాణాలను లెక్కచేయకుండా ప్రభుత్వం ఆదేశించినట్టు పాకిస్థాన్ లో ఉన్నటువంటి ఉగ్రవాద శిబిరాలను ఎంతో ధైర్య సాహసాలతో ధ్వంసం చేసి ఆపరేషన్ సిందూర్ ను విజయవంతం చేసినటువంటి భారత జవాన్ సోఫియా ఖురేషిని మతం పేరుతో కించపరచడాన్ని సిపిఐ గా ఖండిస్తున్నామని, బిజెపికి చెందిన మంత్రి కొంతమంది నాయకుల వ్యాఖ్యలను బట్టి చూస్తుంటే జవానులు చేసినటువంటి త్యాగాలను పక్కనపెట్టి దానిని బిజెపి పార్టీకి కీర్తి తెచ్చిపెట్టే విధంగా మాట్లాడుతూ అందులో కూడా మతాన్ని తీసుకురావడం చూస్తుంటే వారికి ఈ దేశ సైన్యం పైన ఎంత ప్రేమ ఉన్నదో తెలియజేస్తుందని దేశ సైనికుల త్యాగాలను కించపరిచే విధంగా మాట్లాడడం సహించరానిదని ఆయన అన్నారు. ఉగ్రవాద దాడులను,మతపరమైన వ్యాఖ్యలను, సైనికుల త్యాగాలను వాడుకొని బిజెపి చేస్తున్న రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని గతంలో పుల్వామా దాడిని, పార్లమెంటు పై దాడి చేసిన సమయంలో బిజెపి తమ ఎన్నికల్లో వాడుకున్నట్టు ఇప్పుడు కూడా వాడుకుందామని ప్రయత్నిస్తుందని కానీ దాన్ని ప్రజలు తిప్పి కొట్టారని వారు అన్నారు. ఈ దేశ సైనికుల చేసిన పనిని మతం పేరుతో మాట్లాడినటువంటి బిజెపి మంత్రి విజయషా ను మంత్రివర్గం నుంచి తొలగించి దేశద్రోహిగా ప్రకటించి వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# సొసైటీ యార్డులో అపశృతి

### - ప్రభుత్వ సొసైటీలో ఒడ్లు తూర్పాల పోస్తూ మహిళ మృతి- ఒకరు మృతి ఇంకొకరికి గాయాలు అయినట్లు తెలిపిన గ్రామ ప్రజలు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 15 (తెలంగాణ పత్రిక):అన్నపరెడ్డిపల్లి : మండల పరిధిలో గల మర్రిగూడెం గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకున్నది ప్రభుత్వ సొసైటీ విధులు నిర్వహించే మహిళా వడ్లు తూర్పాల పోస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలింది.గురువారం రోజున ఉదయం ఏడు గంటలకు సొసైటీ ధాన్యం తూర్పల పోస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగలడంతో మరణించినట్లు గ్రామ ప్రజలు మీడియాకు తెలిపారు. ధాన్యం సూధం చేసే యంత్రానికి మరమ్మతుల లోపం ఉండడంతో ఈ ఘటన జరిగినట్టు సమాచారం ఈ ప్రమాదం లో అబ్బుగూడెం గ్రామానికి చెందిన మామిడి రెమ్మల్య వయసు ఇరువై సంవత్సరాల మహిళ మృతి చెందింది.ఆమెతోపాటు మరో మహిళకు విద్యుత్ షాక్ తో చెయ్యి కాలిపోగా,మరొ వ్యక్తి సొమ్మసిల్లగా ఆ ఇద్దరిని మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రి కి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు సొసైటీసభ్యులు తెలుపుతునారు. మృతి చెందిన మహిళకు తల్లి తండ్రి లేని అనాధ కావడం తో,బాధ్యతారాహిత్యంతో సొసైటీ వారు ఆ మహిళకు ఉపాధి అవకాశం ఇచ్చినట్లు తెలుస్తుంది. బుక్కెడు అన్నం కోసం కష్టపడుతూ ఆ మహిళ తన నిండు ప్రాణం బలిచేసుకున్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు.సమాచారం అందగానే పోలీసులు రంగంలోకి దిగి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. ఈ దారుణ ఘటన పైన స్థానిక ఎమ్మెల్యే స్పందించి కరెంట్ షాక్ గురైనా కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలి అంటూ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు



## ఆది శ్రీనివాస్ అంటే ఒక బ్రాండ్ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్

### వేములవాడ పట్టణ కార్యదర్శి కోయల్ కార్ మస్తాన్



వేములవాడ, మే, 15, తెలంగాణ పత్రిక. :వేములవాడ పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి కోయల్ కార్ మస్తాన్ మాట్లాడుతూ. ఆది శ్రీనివాస ని విమర్శించే వాళ్ళు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోండి. సుమారు 15 నెలలు అవుతుంది ఎమ్మెల్యేగా గెలిచి నిరంతరం ఏదో సమస్యపై ఏదో అభివృద్ధిపై ఇప్పటికి రోజు ఒక ఐదు గ్రామాలు తిరుగుతూనే ఉన్నాడు అసలు విరామం తీసుకోకుండా. వైద్యం కొరకు నియోజకవర్గంలో ఎవరు వచ్చినా సుమారు కొన్ని కోట్ల ఎల్ఓసిలు ఇప్పించాడు .గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఎల్ఓసి లు అంటే కూడా తెలియాని జనాలు, నాయకులు ఉన్నారు. అంతేకాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ లు కూడా ఇప్పిస్తేనే ఉన్నాడు.నియోజకవర్గంలో ఎన్నో రోజుల నుంచి కావలిసిన బ్రిడ్జిలు సబ్ స్టేషన్లు కోసం ఆ శాఖల మం త్రుల దగ్గరికి వెళ్లి వాళ్ళు సహకారంతో తీసుకొచ్చాడు . వేములవాడ అభివృద్ధి కొరకు నిరంతరం సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో శృంగేరి పీఠాధిపతుల సలహాలు సూచనలు అలాగే పట్టణంలోని పెద్దలు వర్తకులు రాజకీయ నాయకులు పాత్రికేయ మిత్రుల సలహాలు తీసుకొని ముందుకు వెళుతున్నాడు. దయచేసి అభివృద్ధి కి సహకరించండి.

## రౌడీషీటర్ల పరిశీలన.. కొంతమందిపై షీట్లు ఎత్తివేత



తొర్రూరులో డీఎస్పీ కౌన్సిలింగ్:పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక): తొర్రూరు సర్కిల్ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీట్లపై డీఎస్పీ క్రిష్ణ కిషోర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా నేరప్రవృత్తికి దూరంగా, సత్ప్రవర్తనతో జీవనం సాగిస్తున్న కొంతమంది రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీట్లను డీఎస్పీ పరిశీలించి అనంతరం జిల్లా ఎస్పీకి వివరించగా రౌడీ షీటర్ల పై ఉన్న షీట్లను ఎత్తివేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ...ఎవరైనా నేరాలకు దూరంగా ఉంటూ మంచి ప్రవర్తన కనబరిస్తే, వారి వివరాలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్తులో షీట్లు తొలగిస్తాం అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి గందరగోళం సృష్టించకుండా శాంతియుత వాతావరణాన్ని కల్పించాలని ఈ కౌన్సిలింగ్ చేపట్టాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు సీఐ టి. గణేశ్, సర్కిల్ ఎస్సైలు జి. ఉపేందర్, చి. రమేశ్‌బాబు, పి. రాజు, సురేష్, క్రాంతికిరణ్ పాల్గొన్నారు.

## మన్నెన్ని రాఘవయ్యకు నివాళు లర్పించిన ఎమ్మెల్యే దంపతులు



సత్తుపల్లి, మే 15 (తెలంగాణ పత్రిక):సత్తుపల్లి మండలం, బేతుపల్లి గ్రామం లో గురువారం జరిగిన కీ.శేలు మన్నెన్ని రాఘవయ్య దశ దిన కర్మ కు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, బుక్కా కృష్ణవేణి, మలిరెడ్డి మురళి రెడ్డి, సత్తుపల్లి మండలం, బేతుపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి చాటిన దంపతులు..

### - పాపకు సిందూరం అని పేరు

నంగునూరు, మే 15(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలో తమకు పుట్టిన పాపకు సిందూరం అని పేరు పెట్టి యువ దంపతులు తమ దేశభక్తిని చాటుకున్నారు. నంగునూరు మండలం మగ్దుంపూర్ చెందిన బీజేపీ సీనియర్ నేత వాసర యాదమల్లు కుమారుడు విక్రమ్, కోడలు కావ్యశ్రీకి మే 14వ తేదీన కుమార్తె జన్మించింది. పాకిస్థాన్ తో జరిగిన యుద్ధంలో భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా మనవరాలికి సిందూరం అని పేరు పెట్టినట్లు యాదమల్లు తెలిపారు.







## దశదినకర్మలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజ్ సెక్రెటరీ పసుపులేటి వీరబాబు.



కొత్తగూడెం ఆర్ సి మే 15 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని. పాత అంజనాపురం నందు. దొడ్డ నాగేంద్ర. దశదినకర్మలో పాల్గొని. వారి చిత్రపటానికి పూలమాల వేసి. శ్రద్ధాంజలి ఘటించి. వారి కుటుంబానికి. అండదండగా ఉంటానని. వారికి ఆపద వచ్చిన. ఫైర్ బ్రాండ్. రాజ్యసభ సభ్యురాలు. శ్రీమతి రేణుక చౌదరి, ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని. ఆయన అన్నారు. చరవానిలో మాట్లాడుతూ. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని. వీరబాబు నాయకత్వంలో. నీకు ఏ ఆపద వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని. వారితో మాట్లాడినారు. ఈ యొక్క కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు. పల్లె వీర ప్రసాద్. శ్రీకాంత్. పల్లె రాఘవులు. పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ఉత్సవాల ప్రతిష్టాపనకు భూమి పూజ



మంగపేట,మే15 (తెలంగాణ పత్రిక):మంగపేట మండలంలోని చెరుపల్లి(కొత్తపేట) గ్రామదేవతల (బొడ్రాయి) ప్రతిష్టాపన ఉత్సవాలు వైభవంగా ప్రారంభ అయ్యాయి.జూన్ 2 నుండి 6 వరకు నిర్వహిస్తున్న గ్రామ దేవత(బొడ్రాయి) ప్రతిష్టాపన వేడుకలలో భాగంగా గురువారం వేదబ్రాహ్మణులచేతుల మీదుగా భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య గణపతి పూజతో ఆరంభించి వైభవోత్సేకంగా భూమి పూజ చేశారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే సూచనలకు స్పందించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి మే 15 ( తెలంగాణ పత్రిక ) :సుల్తానాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జూనియర్ కాలేజీలోఅదనపు తరగతి గదుల నిర్మాణంలేక చాలీచాలనన్ని తరగతి గదులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని స్థానిక పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు దృష్టికి రాగా వారు సత్వరమే స్పందించి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ ని నిధులు మంజూరు చేయమని కోరగా జిల్లా కలెక్టర్ రూ 1.40 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.విదార్థులకు విద్యాభ్యాసంలో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదనే నేపథ్యంతో ఎమ్మెల్యే విజయరమణారావు చొరవ తీసుకున్నారు


## ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి.జిల్లా కలెక్టర్



నూతనకల్, మే 15,(తెలంగాణ పత్రిక)వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ నిర్వాహకులని ఆదేశించారు. గురువారం కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. నూతనకల్ మండలం ఎర్రపాడు ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కొనుగోలు కేంద్రంలోని సీరియల్ రిజిస్టర్ లను తనిఖీ చేసి సీరియల్ ప్రకారమే కాంటా వేసి మిల్లులకి తరలించాలని నిర్వాహకులకి సూచించారు.ఇప్పటి వరకు ఎర్రపాడు ఐకేపీ కొనుగోలు కేంద్రం నుండి 8017 క్వింటాల ధాన్యం మిల్లులకి తరలించటం జరిగిందని నిర్వాహకులు కలెక్టర్ కి ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సివిల్ సప్లై మేనేజర్ ప్రసాద్,తహసిల్దార్లు అమీన్ సింగ్,ఎంపీడీవోలు సత్యనారాయణ రెడ్డి,సునీత,మండల వ్యవసాయ అధికారి మురళి ఏపిఎం మధుసూదన్, ఏ పి ఓ వెంకన్న,ఏ పి యం మైసయ్య, రమణాకర్, సెంటర్ ఇంచార్జి లు నాగార్జున, సునీత,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మిక సేవాసమితి

మందమర్రి టౌన్ మే 15 (తెలంగాణ పత్రిక) ఆటో కార్మిక సేవా సమితి ట్రెజరర్ గోశిక ప్రభాకర్ తల్లి జ్ఞాపకార్థంగా బస్టాండ్ శివాని హైస్కూల్ దగ్గర కుటుంబ సభ్యులతో అంబలి సల్ల పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆటో కార్మికుల సేవాసమితి చైర్మన్ నేరెళ్ల వెంకటేష్.వైస్ చైర్మన్లు ఎండి గౌస్, గంగిపల్లి అంజి, డైరెక్టర్ సముద్రాల శ్రీనివాస్. ట్రెజరర్ బొల్లు రవి అడ్వైజర్ పంబాల శ్రీనివాస్,ఎగ్జిక్యూట్ నెంబర్ ఇంద్ర మల్లేష్ ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి దుర్గం రవి ఈ కార్యక్రమంలో పాల్గొని అంబలి చల్ల పంపిణీ చేయడం జరిగింది



# పారదర్శకంగా నిరు పేదలను యువ వికాసం లబ్ధిదారులుగా ఎంపిక చేయాలి

### - మే 20 లోపు లబ్ధిదారుల వివరాలను ఎంపీడీవోలు సమర్పించాలి- రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల, మే15,(తెలంగాణ పత్రిక) జిల్లాలో పారదర్శకంగా నిరు పేదలను యువ వికాసం లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో రాజీవ్ యువ వికాసం క్రింద మనకు 36 వేల 819 దరఖాస్తులు వచ్చాయని, వీటిని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పరిశీలించి 30 వేల 627 దరఖాస్తులను బ్యాంకులకు ఫార్వర్డ్ చేశామని , 6 వేల 192 దరఖాస్తులను వివిధ కారణాల చేత తిరస్కరించామని అన్నారు.బ్యాంకులు 30 వేల 627 దరఖాస్తుదారుల బ్యాక్ గ్రౌండ్ స్ట్రూట్ ని పూర్తి చేశాయని తెలిపారు. గంభీర్ రావు పేట మండలంలో దళారులు యువ వికాసం పథకం క్రింద యూనిట్ ఇప్పిస్తామని ప్రజల నుంచి డబ్బులు తీసుకుంటున్నట్లు సమాచారం అందుతుందని, పారదర్శకంగా యువ వికాసం యూనిట్ల ఎంపిక జరుగుతుందని ఎవరు డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. సిరిసిల్ల జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా జరిగిందని, అదేవిధంగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తూ నిరుపేదలకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తూ పారదర్శకంగా వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్



అధికారులను ఆదేశించారు.దళారుల ఒత్తిడి లేకుండా పేదలకు మాత్రమే పథకం అందాలని, ఎక్కడైనా అనర్హులకు చేరితే సమానత అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలను మోసగిస్తున్న దళారుల పట్ల కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, ఎల్ డి ఎం మల్లికార్జున్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి భారతి బీసీ వెల్ఫేర్ అధికారి రాజ మనోహర్ ఈ.డి.ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, ఎం.పి.డి.ఓ.లు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలి

### -వారంలోగా రేషన్ కార్డుల పరిశీలన పూర్తి చేయాలి-టెలి కాన్ఫరెన్స్ లో అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 15 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద రైతులు, ప్రజల నుంచి ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపిన మీదట, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జతేష్ వి. పాటిల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం పెండింగ్ భూభారతి దరఖాస్తులు, రేషన్ కార్డులు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరియు పెండింగ్ ఎలక్షన్ దరఖాస్తులు పై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1679 భూభారతి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పెండింగ్ దరఖాస్తులు వివరాలను నివేదిక సమర్పించాలని ఏ స్థాయిలో ఎన్ని రోజులు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి అన్న వివరాలు తెలియ పరచాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ అధికారులు పారదర్శకంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలన్నారు.ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు తలొగ్గకుండా భూభారతి దరఖాస్తుల విచారణలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజా పాలన మరియు మీ సేవ ద్వారా వచ్చిన రేషన్ కార్డు దరఖాస్తుల పరిశీలన వారంలోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ను ప్రామాణికంగా తీసుకుంటుందని, కాబట్టి పేదలకు అందించే సంక్షేమ పథకాల మంజూరులో రేషన్ కార్డు కీలకం అందువలన రేషన్ కార్డు కోసం చేసుకున్న దరఖాస్తు ల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి, కొత్త రేషన్ కార్డులు మరియు అదనపు కుటుంబ సభ్యుల జతపరచటం, చనిపోయిన వారి పేర్లను తీసివేయడం వంటివి త్వరితగతను పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను




వేగవంతంగా చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎంత ఉంది సరిపడా బ్యాగులు అందుబాటులో ఉన్నాయా లేదా ధాన్యం రవాణా అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తరలించడానికి ఎన్ని లారీలు అవసరమవుతుందో అంచనా వేసుకుని దానికి తగినట్టుగా రవాణాకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వాహనాలలో దాన్యం లోడింగ్ చేయుటకు సరిపడా హమాలీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. ఎక్కడైనా ధాన్యం రవాణా లో ఇబ్బంది కలిగితే పౌరసరఫరాల శాఖ అధికారులకు తెలియపరచి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కేవలం ధాన్యంలోని తేమను చూడటం మాత్రమే కాకుండా, రంగు మారిన ధాన్యం గుర్తించి ఆ ధాన్యాన్ని విడిగా లారీలలో కాకుండా ట్రాక్టర్ ద్వారా మిల్లర్లతో సమన్వయ చేసుకొని రవాణా చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అవకతవకలకు లేదా అలసత్వం ప్రదర్శించిన కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎన్నికల దరఖాస్తులు ఫారం 6, 7 మరియు 8 లను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

### జిల్లా పోలీసులందరికీ ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 15 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం : జిల్లాలోని అన్ని పోలీస్ కార్యాలయాలు పోలీస్ స్టేషన్లలో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గురువారం తమ కార్యాలయం నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకొని,భవిష్యత్తులో నీటి కొరతను అధిగమించవచ్చుని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు. భవిష్యత్ తరాలకు నీటి కొరత ఏర్పడకుండా వర్షపు నీటిని ఆదా చేసుకుంటూ ప్రజలందరూ బాధ్యతగా తమ నివాస ప్రదేశాలలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంకుడు గుంతల ఏర్పాటును ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లా పోలీస్ కార్యాలయాల్లో



పోలీస్ స్టేషన్ల ప్రాంగణాలలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకునే విధంగా అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్అభిషేక్ అగస్త్య



ఖమ్మం తెలంగాణ పత్రిక ప్రతినిధిఖమ్మం నగర పాలక సంస్థ పరిపాలన వ్యవస్థ పౌర అవసరాలను దృష్టిలో పెట్టుకొని మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో, నగరంలోని వివిధ వార్డుల్లో నిర్మాణంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ (%ఖ+ణ%) వ్యవస్థ పనులను అధికారులు తో కలిసి మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య పరిశీలించారు.పరిశీలనలో భాగంగా నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, పాల్గొన్నారు. అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా వర్షాకాలం ప్రారంభమవుతున్న దృష్ట్యా పనులను వేగవంతం చేయాలని సూచించారు.నగర ప్రజలకు ఎటువంటిఅసౌకర్యం కలగకుండా, నాణ్య మైననిర్మాణ ప్రమాణాలను పాటిస్తూ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో నీటి నిల్వ, కాలువలలో జమయ్యే చెత్త వంటి సమస్యల నివారణకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ కీలకమైందని పేర్కొన్నారు.అభివృద్ధి పనుల్లో పారదర్శకత, వేగం, నాణ్యత పరిరక్షణే లక్ష్యంగా ఉండాలని అధికారులకు తెలియజేశారు. అవసరమైతే మానిటరింగ్ మెకానిజాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

## అగ్ని ప్రమాదం లో ఇల్లు కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) మే 15 : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం గ్రామంలో మూడు రోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయి న బంద లక్ష్మి కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలని విషయం తెలుసుకొన్నా గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపా అధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయం కింద కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు. 25 కేజీల రైస్ బ్యాగ్ అందజేశారు. గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం సుధాకర్, కొక్కురి రాజు, మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సొలం సతీష్, బంద రాములు, పొనగంటి కృష్ణారావు, కుంట రఘుబాబు, పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు, గుండారపు కృష్ణ, మంచర్ల సాంబం, కుంట సందీప్, కుంట సంపత్, ఎక్కిపోయిన సాయికిరణ్, దర్రాజు కృష్ణమూర్తి, మంచర్ల రమేష్,, బట్ట పురుషోత్తం,బట్ట చిరంజీవి,మాసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొని అభినందించారు.

## ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న నాయకులు



గజ్వేల్ ప్రతినిధి, మే 15,(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం గురువారం గజ్వేల్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం గజ్వేల్ పట్టణంలోని ఒక ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం బ్లాక్ ప్రెసిడెంట్, మండల ప్రెసిడెంట్, టౌన్ ప్రెసిడెంట్, విలేజ్ ప్రెసిడెంట్, వార్డ్ ప్రెసిడెంట్ లకు సంబందించిన కార్యకర్తల బయోడేటాను ఈ సమావేశంలో తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, డీసీసీబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు మల్లాది పవన్ కుమార్, రోహిత్, మార్కెట్ కమిటీ చైర్మన్లు వంటేరు నరేందర్ రెడ్డి, విరుపాక శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ ఎం ఎల్ ఏ గండ్ర ఆత్మీయ పరామర్శ



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,15:(తెలంగాణ పత్రిక): జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం, గుడిపాడ్ గ్రామ వాస్తవ్యులు ( బి అర్ ఎస్ పార్టీ )మాజీ ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ పరమావధించగా నేడు వారి ఇంటికి వెళ్ళి వారి పార్థీవ దేహం వద్ద నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.అదే విధంగా చిట్యాల మండలం, ఒడితల గ్రామ వాస్తవ్యులు మెరుగు నాగేంద్ర మాతృమూర్తి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పట్టం వద్ద వాళు లర్పించారు.వారి వెంట బి అర్ ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ త్వరగా పూర్తి చేయాలి:కలెక్టర్

### - కొనుగోలు కేంద్రం పరిశీలన

ఎల్లారెడ్డి, మే15(తెలంగాణ పత్రిక): వరి ధాన్యం పంటను త్వరితగతిన తూకం వేసి మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.గురువారం సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి పాక్స్ ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరి ధాన్యం సేకరణ త్వరగా చేపట్టాలని అన్నారు.రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు ముందస్తుగా చేపట్టాలని తెలిపారు.అకాల వర్షాల వలన ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు టార్పాలిన్ లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.ఆరబెట్టిన ధాన్యం ను త్వరగా తూకం వేసి సంబంధిత మిల్లులకు తరలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ సదాశివరెడ్డి,పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్,జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు,జిల్లా సహకార అధికారి రామ్ మోహన్,ఎంపీడీఓ సంతోష్ కుమార్, తహసీల్దార్ గంగాసాగర్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జాతీయ అధ్యక్షులు కోటంరాజు విక్రమ్ రావు మృతి తీరనిలోటు

**- టి డబ్ల్యూ జె ఎఫ్ వేములవాడ అధ్యక్షులు తొగరి కరుణాకర్.**



వేములవాడ, మే,15, తెలంగాణ పత్రిక.తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అనుబంధ యూనియన్ అయిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జాతీయ అధ్యక్షులు కోటంరాజు విక్రమ్ రావు మొన్న లక్నోలో మరణించిన విషయం తెలిసిందే. ఆయన మృతి పట్ల టి డబ్ల్యూ జే ఎఫ్ వేములవాడ నియోజకవర్గం అధ్యక్షులు తొగరి కరుణాకర్ ఆధ్వర్యంలో యూనియన్ తరుపున 2 నిముషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేసారు. అనంతరం కరుణాకర్ మాట్లాడుతూ విక్రమ్ రావు మృతి యావత్ జర్నలిస్ట్ ల కుటుంబానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి సుంకరి నరేందర్, కోశాధికారి బొప్పు భిక్షపతి, ఉపాధ్యక్షులు కవ్వల సురేందర్, ఏం ఏ రఫిక్, సయ్యద్ షబ్బీర్, సభ్యులు, మోటం సంజీవ్, కళ్యాడపు వెంకటమల్లు, నిమ్మశెట్టి రాజు, గోపు ప్రవీణ్, చిర్రం ప్రసాద్, నడకట్ట మధు, పొలాస సంతోష్, కీర్తి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా నిబంధనలు పాటించని హాస్పిటల్స్ లపై నోటీసుల జారీ స్కానింగ్ సెంటర్లు సీజ్


కోదాడ : మే 15 (తెలంగాణ పత్రిక ) సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశానుసారం రిజిస్ట్రేషన్ లేకుండా నడుపుతున్న ఆసుపత్రులపై నకిలీ వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించడం మన బాధ్యత అని జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లాలో ఉన్న అన్ని ప్రైవేట్ మరియు ల్యాబ్ స్కానింగ్ సెంటర్ లను పరివేక్షించుటకు జిల్లా వైద్యాధికారి పరిరక్షణలో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ క్రింద క్లినికల్ ఎస్టాబ్లిష్ చట్టం సమర్థవంతంగా అమలు పరచుటకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. కోదాడ డివిజన్లో ఒక బృందం సూర్యాపేట డివిజన్లో రోడ్డు బృందాలు తనిఖీలు చేపడుతున్నాయి ఇప్పటివరకు చేసిన తనిఖీల్లో నిబంధనలు పాటించని 12 ఆస్పత్రులకు నోటీసులు 7. ఆసుపత్రులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగింది రెండు స్కానింగ్ సెంటర్లు సీజ్ చేయబడ్డాయి భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం అమలుపరచుటకు జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీకి అనుసంధానంగా ఇద్దరు వైద్యులతో కూడిన ఒక ప్రత్యేక సెల్ ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వైద్యాధికారి వివరించారు. జిల్లా వ్యాప్తంగా నోటీసులు ఇచ్చిన ఆస్పత్రులు సూర్యాపేట డివిజన్ చెందిన 1. శ్రీ సూర్య హాస్పిటల్, 2. చిన్నారి పిల్లల హాస్పిటల్, 3. శ్రీ భవాని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, 4. అను హాస్పిటల్, 5. రోహిణి హాస్పిటల్, 6. రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, 7. సాయిరాం హాస్పిటల్, 8. సాయి గణేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, 9. శ్రీ సాయి మారుతి హాస్పిటల్, 10. శ్రీ రుద్ర హాస్పిటల్, 11. యూనిక్ రెయిన్బో చిల్డ్రన్ హాస్పిటల్, హుజూర్నగర్ హాస్పిటల్స్ 1. చందన హాస్పిటల్,2. గాంధీ హాస్పిటల్, కోదాడ హాస్పిటల్స్ 1. లక్ష్మీ నవీన్ హాస్పిటల్, 2. శ్రీ సురక్ష హాస్పిటల్, సీజ్ చేసిన సెంటర్లు 1. ఆపిల్ స్కానింగ్ సెంటర్,2. శరత్ కార్డయాక్ సెంటర్ లను జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారుల బృందంచే నోటీసులు జారీ చేయబడ్డాయి అని పేర్కొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన ఐదుగురికి జైలు శిక్షా,27 మందికి జరిమానా...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 15:మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 32మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ ఈ రోజు కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ మేడం ముందర హాజరుపరచగా 27 మందికి రూ : 38500/- జరిమానా విధించారు. వివరాలు ఇలా ఉన్నాయి. శంకర్ ధర్మారం తండ్రి నారాయణ నివాసము కోటగల్లి,ఎంబు సాయిలు తండ్రి సాయిలు నివాసము సుభాష్ నగర్ అను వ్యక్తులకు ఒక రోజు జైలు శిక్ష, పరశురాం తండ్రి చంద్రం నివాసము కర్ణాటక,శనిగరం రాజు తండ్రి నరసయ్య నివాసం గౌతమ్ నగర్,ఈదుల నరేందర్ తండ్రి పోశెట్టి నివాసం నవీపేట్ అను వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష విధించారు.

# ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని సెల్ టవర్ ఎక్కి నిరసన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 15:ఇందిరమ్మ ఇల్లుకు అన్ని అర్హతలు ఉన్న అధికారులు తిరస్కరించడంతో ఓ వ్యక్తి సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిసిన ఘటన కలకలం రేపింది. వివరాలలోకి వెళితే నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం గ్రామనికి చెందిన ఎం. .సాయిలు అనే వ్యక్తి ఇందిరమ్మ ఇల్లు రాలేదని సెల్ టవర్ ఎక్కి నిరసనతెలిపాడు.ఇందిరమ్మ ఇల్లుకు అన్ని అర్హతలు ఉన్నాయని, ముందుగా ఇల్లు కోసం బేస్మెంట్ వరకు కట్టుకోవడం జరిగిందని, అధికారులు అనర్హత గా ప్రకటించడంతో గురువారం రోజున మల్లారం గ్రామంలోని సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. ఈ విషయంపై స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి కి సమాచారం ఇవ్వడంతో ఆయన ఫోన్ లో అక్కడ ఉన్న స్థానిక నాయకులతో మాట్లాడి ఎం. సాయిలు అనే వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఆయన సెల్ టవర్ దిగి ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్థానిక నాయకులు కూడా ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు.

# ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 15: రాష్ట్ర విద్యా శాఖ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో కరిక్యులర్ అండ్ థెరపిక్ స్ట్రాటజీస్ ఫర్ సీడబ్ల్యూఎస్ఎన్ (చైల్డ్ విత్ స్పెషల్ నీడ్) అంశంపై ఐదు రోజుల శిక్షణ తరగతులు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా శిక్షణ తరగతులను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, బోధనా సామర్థ్యాలను మెరుగుపర్చే దిశగా ఉపాధ్యాయులకు తర్ఫీదు ఇస్తున్న తీరును పరిశీలించారు. ప్రత్యేకించి గణితం, ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్న అంశాల గురించి స్టేట్ రిసోర్స్ పర్సన్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో, ఆకట్టుకునే విధంగా పాఠాలను ఎలా బోధించాలి, అభ్యాసన సామర్థ్యాలను ఎలా పెంపొందించాలి అనే దానిపై అందిస్తున్న శిక్షణను కలెక్టర్ ఆయా తరగతి గదులను సందర్శించి నిశితంగా పరిశీలన జరిపారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన ప్రత్యేక జాగ్రత్తల గురించి స్టేట్ రిసోర్స్ పర్సన్లు అవగాహన కల్పించారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని, నేర్చుకున్న అంశాలను తరగతి గదులలో పాటిస్తూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను బోధించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులకు హితవు పలికారు. విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావిస్తూ, వారి బంగారు భవిషత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఇతర అధికారులు ఉన్నారు.

# కార్మిక సోదరి, సోదరులారా మేల్కోండి....

**- మే ,20వ తేదీన ,దేశవ్యాప్తసార్వత్రికసమ్మెను విజయవంతం చేయండి**

**- నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి.**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 15)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామం కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక, రైతు ప్రజావ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల ,మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నది. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చింది. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన, పోరాటాలతో లేబర్ కోడ్ లను అమలు చేసేందుకు ఐదు సంవత్సరాలు ఆలస్యమైనా, ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తి గా హరించే ప్రయత్నం చేస్తుంది. 2025,,26, బడ్జెట్లో తమ కార్పొరేట్ విధానాలకు అనుకూలంగా కేటాయింపులు చేసింది. సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టింది. సామాన్యులపై భారాలు మోపి, కార్పొరేట్ గుత్తేదారు సంస్థలకు, బడా పెట్టుబడిదారులకు వేల కోట్లు రాయితులు ప్రకటించింది. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా, ఈ సమస్యలు మరింత తీవ్ర రూపం దాల్చి ఆర్థిక విధానాలను విచక్షణ రహితంగా అమలు చేస్తున్నది. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కు కొట్టేందుకు, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు 2025, మే 24 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం మే, 20న జరిగే సమ్మెకు సమయత్వం కావాలని సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులందరూ ఈ సమ్మెను విజయప్రదం చేయాలని బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ను విడుదల చేస్తూ కార్మిక సంఘాలకు పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ గురిజాల శ్రీధర్, మరియు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, మరియు రత్నంపేట హమాలి కార్మికులు చిలువేని రాజు, గడ్డి మైపాల్, గడ్డి శ్రీకాంత్, గడ్డి అనిల్, ర్యాగల్ల లచ్చయ్య, గడ్డి శ్రీధర్, పర్లపెల్లి అంజయ్య, మార రవి, ఓరుగంటి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో... నాణ్యమైన ఉచిత విద్య

**- జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 15 (తెలంగాణ పత్రిక):జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన ఉచిత విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అన్నారు. సమీకృత కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో 6 మైనారిటీ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశం కొరకు కరపత్రాలను జిల్లా కలెక్టర్ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవలే కాస్మోటిక్ చార్జీలు పెంచినారని 2025-2026 సంవత్సరానికి గాను 5వ తరగతిలో మైనార్టీ గురుకులాల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని అడ్మిషన్ పొందవలసిందిగా ఈ అవకాశాన్ని మైనారిటీ విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎల్సీ సుధా రాణి, మరియు సిద్దిపేట జిల్లాలోని మైనారిటీ పాఠశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన కుటుంబాన్ని ఆదుకుంటాం..





**- విద్యుత్ ప్రమాదంలో 26 మేకలు గొర్రెలు మృత్యువాత**

**- తక్షణమే 21,500 ఆర్థిక సాయం**

**- ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు కృషి చేస్తా.**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

పెద్దపల్లి, ప్రతినిధి మే 15 ( తెలంగాణ పత్రిక ) పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన రాజ కొమురయ్య 26 మేకలు గొర్రెలు అకాల వర్షం కారణంగా కరెంట్ షాక్ తో మరణించడంతో గురువారం రోజున బాధిత కుటుంబాన్ని స్థానిక నాయకులతో అధికారులతో కలిసి స్థానిక పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పరామర్శించారు.తదుపరి బాధిత కుటుంబనికి 21,500 రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.గొర్రెల పెంపకం పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న కుటుంబం ఈ ప్రమాదం వల్ల ఎంతో నష్టపోయిందన్నారు. ఈ కుటుంబానికి తాము అండగా ఉంటామని చెప్పారు. సి యం డీ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి అవసరమైన సహకారాన్ని బాధిత కుటుంబానికి అందించాలని కోరడం జరిగిందని, దీనికి వారు సానుకూలంగా స్పందించారని చెప్పారు. ప్రభుత్వ పరంగా కూడా సహాయాన్ని అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎ.డి.ఈ మధుకర్ ఎ ఈ,మోహన్ తహసిల్దార్,జె సునీత సి.ఐ సుబ్బా రెడ్డి మాజీ సర్పంచ్, ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్ డబ్ల్యూ జె జాతీయ అధ్యక్షులు కోటం రాజు విక్రమ్ రావుకి ఘన నివాళి అర్పించిన టీడబ్ల్యూజెఎఫ్





పెద్దపల్లి ప్రతినిధి మే 15 ( తెలంగాణ పత్రిక ) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టీడబ్ల్యూజెఎఫ్ అనుబంధ గా ఉన్న జాతీయ సంఘం ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ఐఎఫ్ డబ్ల్యూ జె కు నాయకత్వం వహిస్తున్న జాతీయ అధ్యక్షులు కోటం రాజు విక్రమ్ లక్నోలో మరణించిన విషయం తెలిసిందే. ఆయన మృతి పట్ల టి డబ్ల్యూ జే ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి సుంక మహేష్ ఆధ్వర్యంలో యూనియన్ తరుపున 2 నిముషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు.విక్రమ్ రావు మృతి యావత్ జర్నలిస్ట్ ల కుటుంబానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు.అనంతరం పెద్దపల్లి బస్టాండ్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఫణి సుదర్శన్, యూనియన్ సభ్యులు సబ్బు సతీష్, శ్రీనివాస్, షాబీర్ పాషా, తోటపెల్లి మహేష్ కాల్వల భాస్కర్ ఇరుగురాల ప్రశాంత్, మేడి దేవేందర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలు



ఇల్లంతకుంట వే 15 తెలంగాణ పత్రిక ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహరెడ్డి ఆద్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షల తెలిపినా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బిఆర్ఎస్ నాయకులు, ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# తడిచిన ధాన్యాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యేగుజ్జుల రామకృష్ణారెడ్డి

పెద్దపల్లి, ప్రతినిధి మే 15 ( తెలంగాణ పత్రిక )పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో అకాల వర్షానికి తడిచిన ధాన్యాన్ని పరిశీలించి రైతులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని భరోసాఇచ్చారు అనంతరం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి మాట్లాడుతూ తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జిల్లా కలెక్టర్ కూడా ఒక రైతు విషయాన్ని పట్టించుకోని వ్యవసాయ అధికారులను త్వర త్వరగా ధాన్యాన్ని కాంటాలు వేసి లోడింగ్ చేసే విధంగా వ్యవసాయ మార్కెట్ల అధికారులు ఆదేశించాలని కోరారు మార్కెట్ కమిషన్లకు కక్కుర్తి పడికాంట్రాక్టర్లు ప్లాట్ఫామ్ మీద నీళ్లు ఆగేలాగాఅడ్డదిడ్డంగా సిమెంట్ ఫ్లోరింగ్ చేశారని అట్టి కాంట్రాక్టర్ల పై కూడా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు మొక్కజొన్న



మామిడి తోటలు నష్టపోయిన రైతులకు కూడా నష్ట పరిహారాన్ని ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు

# గాండ్ల పట్టణ సంఘం భవనాన్ని ప్రారంభించిన - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్,నూడా చైర్మన్ కేశ వేణు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 15:సిర్నాపల్లి గడి గాండ్ల పట్టణ సంఘం రెండొవ అంతస్థు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది.ముఖ్యఅతిథి ఎమ్మెల్యే , నూడా చైర్మన్ కేశ వేణు, సంఘం పెద్దమనుషులతో కలిసి భవనాన్ని ప్రారంభించడం జరిగింది.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారు మాట్లాడుతు ఇందూర్ పట్టణ గాండ్ల సంఘం రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచేవిదంగా ఐక్యమత్యంతో అంచలంచలుగా ఎదగడం అభినందనీయం అన్నారు.గాండ్ల పట్టణ సంఘం రెండవ అంతస్తుకు కింద 5 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు, రాబోయే రోజుల్లో కూడా సంఘం అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.తాను ఎమ్మెల్యేగా గెలిచి దాదాపు రెండు ఏండ్లు కావొస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఎమ్మెల్యే నిధులు కూడా మంజూరు చేయలేదని అన్నారు.నియోజకవర్గం అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కలిసి



రావడానికి సిద్ధంగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపుతుందని అన్నారు.టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ అర్బన్ నియోజకవర్గంపై ప్రత్యేక చొరవ తీసుకొని స్పెషల్ ఫండ్ మంజూరు చేయాలనీ విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో గాండ్ల పట్టణ సంఘం అధ్యక్షులు అశోక్, నాగరాజు, నూడా చైర్మన్ కేశవేణు, నరాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ రికార్డులు పకడ్బందీగా నిర్వహించాలి





**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జిల్లా:- (ప్రతినిధి- సాయన్న ) మే 15 తెలంగాణ పత్రిక రెవెన్యూ రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలాల్లో పెండింగ్‌లో ఉన్న భూసమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అటవీశాఖతో ఉన్న భూ వివాదాలపై రెవెన్యూ, అటవీశాఖల అధికారులు కలిసి సర్వే చేసి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి మండలానికి సంబంధించిన భూముల వివరాలతో సమగ్ర ప్రొఫైల్ తయారు చేయాలని, ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి చట్టాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న కుంటాల మండలంలో ప్రస్తుతం ఉన్న భూ సమస్యల పరిష్కార దశలను కలెక్టర్ అధికారులతో చర్చించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసిల్దార్లు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24న శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవం...

మఠంపల్లి, మే 15(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లి లో ఈనెల 24న గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇట్టి మహోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖమంత్రి కెప్టెన్ యన్. ఉత్తమ్కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే యన్. పద్మావతి రెడ్డి హాజరుఅవుతున్నారని అదేరోజు అన్నదానం ఏర్పాటు చేసినట్లు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకుపాత్రలు కాగలరని గౌడ సభ్యులు తెలిపారు.



# ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం అకాల వర్షాలు అన్నదాతను ఆందోళనకు గురిచేస్తున్నాయి

**- కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం తడిసిపోయి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**

వెల్దుర్తి, మే 15, (తెలంగాణ పత్రిక):ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం అకాల వర్షాలు అన్నదాతను ఆందోళనకు గురిచేస్తున్నాయి, కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం తడిసిపోయి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం యశ్వంత్ రావు పేట గ్రామంలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం తడిసిపోయి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక, ధాన్యం తూకం వేయడంలో ఆలస్యం కావడంతో తరచూ వర్షాలు పడి తాము ఇబ్బంది పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లారీలు ఏర్పాటు చేయకపోవడంతో ఎక్కడి ధాన్యం అక్కడే ఉందని దీంతో వర్షంతో తడిసిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి లారీలు ఏర్పాటు చేసి ధాన్యం రైస్ మిల్లులకు తరలించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు



# నూతనంగా నిర్మిస్తున్న ఐటిఐ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ని సందర్శించిన ఎమ్మెల్యే...





**- 43.30 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు.**

**- పట్టణాభివృద్ధికి ప్రత్యేక కృషి.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం.**

పెద్దపల్లి, ప్రతినిధి మే 15 ( తెలంగాణ పత్రిక )పెద్దపల్లి పట్టణంలో జిల్లా కలెక్టర్ నిధులతో ఐ.టి.ఐ కళాశాలలో కాంపౌండ్ వాల్ గ్రౌండ్ నుండి డ్రైనేజీ నిర్మాణం 16.30,000/- రూపాయలు 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన నూతన పబ్లిక్ టాయిలెట్స్ ఎల్లమ్మ గుండమ్మ చెరువు పై నూతన పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం కోసం 27,00,000/- రూపాయలతో కాంగ్రెస్ పార్టీనాయకులు అధికారులతోకలిసి పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శెంకుస్థాపన చేశారు.ముందుగా పెద్దపల్లి ఐటిఐ కళాశాలలో నూతనంగా నిర్మిస్తున్న అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ని సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు.కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.పెద్దపల్లి ఐటిఐ కళాశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణం సీసీ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని ఐటిఐ వాకర్స్ అసోసియేషన్ వారి విజ్ఞప్తి మేరకు త్వరలోనే వాకింగ్ ట్రాక్ చుట్టూ విద్యుత్ దీపాలు అన్ని సౌకర్యాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ వద్ద నిత్యం వచ్చే ప్రజల దృష్ట్యా పబ్లిక్ టాయిలెట్ మినీ ట్యాంక్ బండ్ పై వచ్చే ప్రజల సౌకర్యార్థం అక్కడ కూడా పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి అడగగానే నిధులు కేటాయిస్తున్నటువంటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పెద్దపల్లి పట్టణ ప్రజలతరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.ఐటీఐ మైదానంలో నూతనంగా 8 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కూడా త్వరలోనే ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మరియు ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ మున్సిపల్ సిబ్బంది మరియు మాజీ కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఖైరగూడ ఓపెన్ కాస్ట్‌లో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



**- ఈ నెల 20 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి**

**- 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**

తెలంగాణ పత్రిక రెబ్బెన మే15: కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని గురువారం నాడు ఏఐటియుసి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఖైరగూడ ఓపెన్ కాస్ట్ లో సింగరేణి కాలరీస్ కాలరీస్ వర్కర్స్ యూనియన్ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి మాట్లాడుతూ సంపద సృష్టికర్తలు కార్మికవర్గం ఆ కార్మిక వర్గానికి హక్కులు లేకుండా చేసే కార్మిక చట్ట సవరణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్ లుగా చేసి కార్మిక వర్గానికి హక్కులు లేకుండా కేవలం కార్పొరేటు వ్యాపార వర్గాలకు అనుకూల కార్మిక చట్టసవర్లను మార్చడాన్ని వ్యతిరేకిస్తూ ఈ దేశ వ్యాప్త సమ్మె జరగబోతోందని వెంటనే కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని 4 కోడ్ లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అని ఏలిపారు దేశం వెలిగిపోతుంది. అనే కేంద్ర ప్రభుత్వం ఈ దేశంలో పనిచేస్తున్న అసంఘటితరంగా కార్మిక వర్గానికి పని భద్రత లేదని సమాన పనికి సమాన వేతనాలు లేవని స్కీం వర్కర్లను చాలీచాలని వేతనాలతో వాళ్ళ శ్రమ దోచుకుంటున్నారు అని వారు తెలిపారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ యూనియన్ లో పలువురు కార్మికులు, ఇ పి ఆపరేటర్స్. కుదేరు పంచాక్షరి, ఇప్ప శంకర్, దూలం సదయ్య, మాలెం కృష్ణంరాజు, తుంగ పిండి శ్రావణ్, బి తిరుమలేష్, జనరల్ అసిస్టెంట్ ఇడితేనేని శ్రీనివాస్, నూనె అశోక్,బైరీ శంకర్, పలుమూరు కార్మికులు యూనియన్ లో చేరారు ఈ కార్యక్రమానికి గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బయ్య మొగిలి, ఆర్గనైజింగ్ కార్యదర్శిలు, జూపాక రాజేష్, బి జగ్గయ్య, ఎం శేషశయనారావు, మీసా చంద్రశేఖర్, దేవరకొండదివాకర్, సహాయ కార్యదర్శి, మాల ఓదెలు, షిఫ్ట్ ఇంచార్జ్, తుంగలవెంకటేష్, గజ్జెల్లి తిరుపతి,మోడం సత్యనారాయణ, వీరు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను సందర్శించిన కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 15: రాష్ట్ర విద్యా శాఖ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో కరిక్యులర్ అండ్ థెరపిక్ స్ట్రాటజీస్ ఫర్ సీడబ్ల్యూఎస్ఎన్ (చైల్డ్ విత్ స్పెషల్ నీడ్) అంశంపై ఐదు రోజుల శిక్షణ తరగతులు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా శిక్షణ తరగతులను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, బోధనా సామర్థ్యాలను మెరుగుపర్చే దిశగా ఉపాధ్యాయులకు తర్ఫీదు ఇస్తున్న తీరును పరిశీలించారు. ప్రత్యేకించి గణితం, ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్న అంశాల గురించి స్టేట్ రిసోర్స్ పర్సన్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో, ఆకట్టుకునే విధంగా పాఠాలను ఎలా బోధించాలి, అభ్యాసన సామర్థ్యాలను ఎలా పెంపొందించాలి అనే దానిపై అందిస్తున్న శిక్షణను కలెక్టర్ ఆయా తరగతి గదులను సందర్శించి నిశితంగా పరిశీలన జరిపారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన ప్రత్యేక జాగ్రత్తల గురించి స్టేట్ రిసోర్స్ పర్సన్లు అవగాహన



కల్పించారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని, నేర్చుకున్న అంశాలను తరగతి గదులలో పాటిస్తూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను బోధించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులకు హితవు పలికారు. విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావిస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఇతర అధికారులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వధించిన కర్రీ నాగేంద్రబాబు

మంగపేట,మే,15(తెలంగాణ పత్రిక)మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనల మేరకు ఈరోజు మంగపేట మండలం వాగోడ్డు గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్రీ రాంబాబు స్వరూప ల దంపతుల కుమారుడు ప్రేమ్ కుమార్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు ఈ కార్యక్రమం లో...మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్,యువజన కాంగ్రెస్ నాయకులు ఎడ్ల నరేష్, మద్దెల



ప్రవీణ్, బూర్గుల సతీష్, మూగల చంటి,బిల్పటి నరేష్, బోడ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు...

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థులను సన్మానించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు



### - మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

వెల్దుర్తి, మే 15, (తెలంగాణ పత్రిక):వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థులను ఎంపీ రఘునందన్ రావు సన్మానించారు. బుధవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెల్దుర్తి మండలం చెందిన భావన 564 మార్కులు సాధించగా, హనుమాద్రి చంద్ర వర్ధన్ గౌడ్553, జగ్గా శ్రీ చరణ్ గౌడ్551, హనుమాద్రి పావని 550, మార్కులు సాధించి పదవ తరగతిలో ప్రతిభ కనబరిచారు వీరిని ఎంపీ రఘునందన్ రావు సన్మానించి అభినందించారు. శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు తీసుకురావాలని రాబోవు రోజుల్లో గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఎంఈఓ యాదగిరి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో మున్నూరు కాపుల లెక్క పక్కా తేల్చాలి...

### - ముకాస రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండ దేవయ్య




పెద్దపల్లి, ప్రతినిధి మే 15 (తెలంగాణ పత్రిక )కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా జనగణనతో పాటు చేపట్టబోయే కులగణనలో తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల లెక్క పక్కా తేల్చాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర తాజా మాజీ అధ్యక్షులు కొండ దేవయ్య అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో దాదాపు 40 లక్షల వరకు ఉన్న మున్నూరు కాపు జనాభా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగననలో తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర చేపట్టే కులగణనలో మున్నూరు కాపులు సర్వే సందర్భంగా వారి పేర్ల చివరన పటేల్ అని తప్పకుండా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు మన సంఘంలో కొందరు మున్నూరు కాపులు కానీ వారు కూడా పదవుల్లో ఉండి పెత్తనం చెలాయిస్తున్నారని, ఇక అలా జరగకుండా కేవలం మున్నూరు కాపుల బలాన్ని చాటాలని అన్నారు. ఏ పార్టీలు అధికారంలో ఉన్నా మున్నూరు కాపులకు అన్యాయమే జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు సంఘం భవనాల నిర్మాణానికి నిధులు ఇస్తూ 2 ఎకరాల చొప్పున స్థలం కేటాయించాలని కోరారు. మున్నూరు కాపుల రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలంటే మన బలం, సత్తా చాటాలని అవసరముందన్నారు. మన వాటాను దక్కించుకోవడానికి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అవగాహన సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ స్థాయిలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు ఓటు హక్కు కల్పించి రాష్ట్ర స్థాయిలో ప్రజాస్వామ్య బద్ధంగా ఓట్ల ద్వారా రాష్ట్ర కమిటీ నియామకానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంట రాజేష్, నాయకులు తూముల శ్రీనివాస్, కొప్పుల మహేష్, కందుకూరి అంజయ్య, దండె వెంకటేశ్వర్లు, దొడ్ల మహేందర్, సాయి, బైరెడ్డి సాగర్, ఆకుల సాంబ, జొన్నల రవి, ఆకుల రాజిరెడ్డి, ఆడప లక్ష్మన్, బత్తుల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కి అరుదైన గౌరవం



సత్తుపల్లి, మే 15 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కి అరుదైన గౌరవం దక్కింది. టిపిసిసి ప్రధాన కార్యదర్శి గా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ని నియమిస్తూ భారత పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడంలో నిత్యం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ చేస్తున్న కృషిని చూసి ఏఐసీసీ , పీసీసీ కమిటీలు కలిసి ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నిత్యం నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యేగా, ప్రజల అవసరాలు తీరుస్తున్న ఎమ్మెల్యే గా , ఇటు రాజకీయ రంగంలోనే కాకుండా మళ్ళీ వైద్య రంగంలో కూడా ఎంతో సేవలందిస్తు ప్రజల్లో తెచ్చుకున్న మంచి పేరుకు గుర్తింపు గా ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇంత మంచి అవకాశాన్ని సత్తుపల్లి నియోజకవర్గానికి ఇచ్చిన పెద్దలు రాహుల్ గాంధీకి, సోనియా గాంధీ కి, కేసి. వేణుగోపాల్ కి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మీనాక్షి నటరాజ్ కి, రాష్ట్ర మంత్రివర్యులకు ముఖ్యంగా ఖమ్మం జిల్లా మంత్రులు తుమ్మల, బట్టి, పొంగులేటి లకు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష







### - రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

పెద్దపల్లి,ప్రతినిధి మే 15 ( తెలంగాణ పత్రిక) ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలనుఅందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారంజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షపెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని దయాగ్నస్టిక్ హబ్, ఆయుర్వేద హెూమియో సెంటర్, ఆయుష్మాన్ భారత్ వెల్ నెస్ సెంటర్, మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న డెంటల్ సెంటర్, కంటి విభాగం, గర్భిణీ మహిళల వార్డు, ల్యాబ్, ఆరోగ్య మహిళా కౌంటర్ ల, 2డి ఎకో రూం, వివిధ ఓపి రూమ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూడయాగ్నొస్టిక్ హబ్ వద్ద అన్ని రకాల వైద్య పరీక్షలు తప్పనిసరిగా జరగాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సంఖ్య పెరగాలని, దీనికి జిల్లా యంత్రాంగంనుంచి పూర్తి స్థాయిలోసహకారం అందిస్తామన్నారు.మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు.ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులు కూర్చునే విధంగా అధికంగా కుర్చీలు వేయాలని,ఓపి రూమ్ వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పెంచాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో రోగులు వీక్షించేందుకు వీలుగా 2,3 ప్రదేశాలలో టీవీలు ఏర్పాటు చేయాలని తెలిపారు.నూతనంగాఆసుపత్రికి వచ్చిన ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్ జిల్లాకలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సిబిల్ స్కోరనిర్ణయాన్ని “వెనక్కి తీసుకోవాలి



సంగారెడ్డి మే 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.%ొ%రాజు యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ అమలు చేయాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయి బాషా డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాన్ని అమలు చేయాలని కోరారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. చేతకాని గవర్నమెంట్ కు చెప్పడం ఎందుకు మల్ల సర్కిల్ స్కోర్ నిర్ణయాన్ని పెట్టడం ఎందుకని ఆయన మండిపడ్డారు. చేతనైతే చేయండి లేదంటే మొత్తానికి వెనక్కి తీసుకోండి ప్రతి ఒక్కరి ఈ పథకాన్ని అమలు చేయాలని మొదలు చెప్పి ప్రతి నిరుద్యోగికి రాజీవ్ వికాస పథకం ఇస్తామని చెప్పింది కాంగ్రెస్ గవర్నమెంట్ కాదా అని ఆయన డిమాండ్ చేశారు. కాదని చెప్పండి మేము వెనక్కి వెళ్ళిపోతాం మీరే చేయండి ఆశలు అడియాశలు చేస్తున్నా ప్రభుత్వాన్ని గద్దె దించవాలంటే యువకులు ముందుండాలని ఆయన ప్రశ్నించారు. యువకులే ఏ పార్టీనైనా పైకి లేపుతారు దించుతారు అలాంటప్పుడు ఓ వికాస రాజు పథకాన్ని అందరికీ అయ్యేలా చూడాలని ఆయన హెచ్చరించారు.

## ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను సందర్శించిన కలెక్టర్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మే:-15 రాష్ట్ర విద్యా శాఖ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో కరిక్యులర్ అండ్ థెరపిక్ స్ట్రాటజీస్ ఫర్ సీడబ్ల్యూఎస్ఎన్ (చైల్డ్ విత్ స్పెషల్ నీడ్) అంశంపై ఐదు రోజుల శిక్షణ తరగతులు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా శిక్షణ తరగతులను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, బోధనా సామర్థ్యాలను మెరుగుపర్చే దిశగా ఉపాధ్యాయులకు తర్ఫీదు ఇస్తున్న తీరును పరిశీలించారు. ప్రత్యేకించి గణితం, ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్న అంశాల గురించి స్టేట్ రిసోర్స్ పర్సన్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో, ఆకట్టుకునే విధంగా పాఠాలను ఎలా బోధించాలి, అభ్యాసన సామర్థ్యాలను ఎలా పెంపొందించాలి అనే దానిపై అందిస్తున్న శిక్షణను కలెక్టర్ ఆయా తరగతి గదులను సందర్శించి నిశితంగా పరిశీలన జరిపారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన ప్రత్యేక జాగ్రత్తల గురించి స్టేట్ రిసోర్స్ పర్సన్లు అవగాహన కల్పించారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని, నేర్చుకున్న అంశాలను తరగతి గదులలో పాటిస్తూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను బోధించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులకు హితవు పలికారు. విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావిస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఇతర అధికారులు ఉన్నారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని మే 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం...




కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండల కేంద్రంలో బస్టాండు సమీప పాఠశాలలోని సిఐటియు మండల ఉపాధ్యక్షులు శోభ అధ్యక్షతన సిఐటియు మండల కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం సమ్మె పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ బీజేపీ నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం రైతాంగం, ఉపాధిహామీ పథకం, సంఘటిత అసంఘటిత కార్మికులు పెద్ద ఎత్తున సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గ హక్కులు కాలరాస్తుందని, వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి పేదల పొట్టలు కొడుతుందని వారు విమర్శించారు. ధరలు నిరుద్యోగం ఎన్నడూ లేనంతగా పెరిగి ప్రజల కొనుగోలు శక్తి తీవ్రంగా పడిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మోడీ ప్రభుత్వానికి దున్నపోతు మీద వర్షం పడ్డట్లు ఉందని విమర్శించారు.దేశంలో 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రజల రెక్కల కష్టంతో పెరిగి పెద్దదైన ప్రభుత్వ రంగ సంస్థలని, గనులు భూములు ఓడరేవులు స్వదేశీ విదేశీ సహజ వనరులన్నిటిని బడా పెట్టుబడుదారులకు కారు చౌకగా అమ్ముతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మతం పేరుతో ప్రజల మధ్య విద్వేష రాజకీయాలు చేస్తూ సమస్యలను పక్కదోవ పట్టిస్తూ కాలం గడుపుతుందని ఎద్దేవ చేశారు. ఈ విధానాలను ప్రతిఘటించడం కోసమే కార్మిక వర్గం రైతాంగం 145 కోట్ల ప్రజల ప్రయోజనాల కోసం జరుగుతున్న ఈ పోరాటంలో రైతాంగం కార్మిక వర్గం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ మండల అధ్యక్షులు ఎల్కరి పార్వతీ ఉపాధ్యక్షులు శ్రీలత విమల, పద్మా మరియు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు మహేశ్వరి, శ్రీలత మమత రజిత ,తెలంగాణ గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు వెంకటేశం రాజన్న, అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు మమత,లుపాల్గొన్నారు.

## శివా లక్ష్మి తయారమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా



సత్తుపల్లి, మే 15 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి మండలం, బేతుపల్లి గ్రామం లో సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు మాతృమూర్తి కే. శేలు శివా లక్ష్మి తయారమ్మ ఇటీవల మరణించగా గురువారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి కుటుంబాన్ని పరామర్శించి తయారమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, బుక్కా కృష్ణవేణి, మలిరెడ్డి మురళి రెడ్డి, సత్తుపల్లి మండలం, బేతుపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

# మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే దంపతులు



సత్తుపల్లి, మే 15 (తెలంగాణ పత్రిక) మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామం లో తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు ని కలిసి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యల పై తుమ్మలతో మాట్లాడారు. అనంతరం తుమ్మల తో కలిసి శ్రీరాంపురం గ్రామం లో ప్రైవేట్ కార్యక్రమం లో పాల్గొన్నారు...

# నూతన వధూవరులను ఆశీర్వధించిన కర్రీ నాగేంద్రబాబు



మంగపేట,మే,15(తెలంగాణ పత్రిక) మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనల మేరకు ఈరోజు మంగపేట మండలం వాగోడ్డు గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్రీ రాంబాబు స్వరూప ల దంపతుల కుమారుడు ప్రేమ్ కుమార్ వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు ఈ కార్యక్రమం లో మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్,యువజన కాంగ్రెస్ నాయకులు ఎడ్ల నరేష్, మద్దెల ప్రవీణ్, బూర్గుల సతీష్, మూగల చంటి,బిల్పటి నరేష్, బోడ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు...

# మహా అన్నదాన కార్యక్రమం...



మంగపేట మే 15 (తెలంగాణ పత్రిక)మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం గుట్టపై వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తుల సహకారంతో, కమలాపురం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది దీనికి ఈకార్యక్రమంలో సుమారు 5వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మెన్ యర్రంగారి సురేష్, డైరెక్టర్లు వేమా రవి, మండవ రామకృష్ణ, గ్రామస్తులు నల్లూరి పద్మారావు వేమా పద్మారావు,, వేమా సురేష్, సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు, సుంకర రంగరామ కృష్ణ, బండారు వెంకటేశ్వర్లు, కోరుకొప్పుల రాంబాబు, గద్దె బాబీ, పంజాల శేఖర్,విరగని సాయిరాం, కోలగాని పుల్లయ్య, బెరెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ మతిస్థిమితం కోల్పోయారు



**- ఇరుగు పిచ్చయ్య**

మతంపల్లి, మే 15(తెలంగాణ పత్రిక)రామప్ప ఆలయ సందర్శన సందర్బంగా 'మిస్ వరల్డ్' కంటెస్టెంట్లను కూర్చోబెట్టి కాళ్లు కడిగించడం, టవల్తో తుడిపించడంతో రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు బి ఆర్ ఎస్ మతంపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య విమర్శలు చేశారు. ఇది తెలంగాణ ఆడబిడ్డలను అవమానించడమేనంటూ ఆయన మండి పడ్డారు.'కాంగ్రెస్ ముఖ్యమంత్రి అధికారికంగా మతిస్థిమితం కోల్పోయారు' అంటూ ఈ ఘటనపై విమర్శలు గుప్పించారు.

# నష్టపోయిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి మే 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డి మండలం, కొండాపూర్ మండలం కోనాపూర్ గ్రామంలో అకాల వర్షానికి నష్టపోయిన పంటలను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గురువారం పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక గ్రామంలోని 20080 ఎకరాల మొక్కజొన్న నష్టపోయినట్లు తెలిపారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరీక్షించి పంట నష్ట నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి రైతు దగ్గర ప్రతి గింజ మిగలకుండా మన కాంగ్రెస్ గవర్నమెంట్ ఎక్కడ ఉంటుందని ఆయన మండిపడ్డారు. అకాల వర్షాలు రావడంతో ఎక్కడి రాశులు అక్కడే ఉండి వడ్లు మక్కలు అన్ని తడిసిపోయి ముద్దయిపోయినయని రైతులు బాధతో చెప్పుకుంటూ ఏడుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం ఇలాంటి అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందని నష్టపోయిన వారికి నష్టపరిహారం కానీ వారికి ఏదో ఒక రకంగా సాయపడే విధంగా ఉండాలని ఆయన కోరడం జరిగినది.

# ముత్యంపేటలో విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియ



మల్లాపూర్ మే 15 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియ ను మండల వ్యవసాయాధికారి లావణ్య పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూవ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో కీలకం అయినటువంటి ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన నమోదు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన వివరాలను వ్యవసాయ శాఖకు అందించాలని ఈ క్రమంలో తమ పట్టాదారు పాస్ పుస్తకం మరియు ఆధార్ కార్డు నెంబరు ఆధార్ కార్డుకు జత చేసినటువంటి మొబైల్ ఫోన్ నెంబరు అందజేయాల్సి ఉంటుంది ఈ మొబైల్ నెంబర్ కు మూడు ఓటిపిలు రావడం జరుగుతుంది ఈ వివరాలను వ్యవసాయ విస్తీర్ణాధికారికి అందించినట్లయితే 11 అంకెలతో కూడినటువంటి రైతు విశిష్ట సంఖ్య అందజేయబడుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం చేపట్టేటువంటి వివిధ సంక్షేమ పథకాల్లో అమలులో పారదర్శకంగా ఉండడానికి ఈ విశిష్ట సంఖ్య ఎంతో కీలకం కానుంది కావున రైతులు తప్పనిసరిగా ఈ రైతు విశిష్ట సంఖ్యను పొందడానికి పైన పేర్కొన్నటువంటి వివరాలు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులకు(%ాజుూ%)అందజేయాలని తెలిపారు ఈ విశిష్ట సంఖ్య కేవలం కేంద్ర ప్రభుత్వం చేపట్టేటువంటి సంక్షేమ పథకాలకు మాత్రమే ఉపయోగపడుతుంది ముఖ్యంగా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన వంటి పథకాల అమలులో ఈ విశిష్ట సంఖ్య తప్పనిసరిగా అవసరం ముఖ్యంగా వచ్చే 20 విడత పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిధులు విడుదల కావాలంటే ఈ 11 సంఖ్యల రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అనిల్ రైతులు దౌడే తిరుపతి వాకిటి రంజిత్ బిరుకుల రాజ%శే% తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2న తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో యువ కవుల సమ్మేళనం...



**- పోస్టర్ ఆవిష్కరించిన జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**- తెలంగాణ జీవన విశిష్టతను చాటిచెప్పడానికే ఈ సమ్మేళనం**

**- యువతలో సాహిత్యాభిలాషను, చైతన్యాన్ని నింపడానికి ఇది దోహదపడుతుంది**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 15:తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన యువ కవుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జాగృతి ప్రకటించింది. తెలంగాణ సారస్వత పరిషత్ లో జరగనున్న ఈ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్ ను గురువారం నాడు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... తెలంగాణ జీవనశైలి విశిష్టతను చాటి చెప్పడంతో పాటు యువతలో సాహితీ స్పృహను, చైతన్యాన్ని పెంపొందించడానికి ఈ యువ కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ తాత్వికతను, చరిత్రక నేపథ్యాన్ని, సాంస్కృతిక వైభవాన్ని, సౌభ్రాతృత్వాన్ని, సహనశీలతను, సమగ్రతను, సమాజంలో ఉండే సమిష్టితత్వాన్ని ప్రతిబింబించేలా యువ కవులు తమ కలాలకు పదును పెట్టాలని కవిత పిలుపునిచ్చారు.పాల్గొన దలచిన కవులు, కవయిత్రులు 35 ఏళ్ల లోపువారు అయి ఉండాలి. తెలుగు, హిందీ ఇంగ్లీష్, ఉర్దూలలో కవితలు వినిపించవచ్చు. నమోదు చేయించుకోవడానికి కవులు తమ వివరాలతో ఈ నెల 26 లోపు%ఝజఊష్ఘ్.వశ్రీఖఅ-స్తుఖఅఖఏస్త్రఝఅశ్రీ.ఎశీఎ% కు మెయిల్ చేయాలి. కవులు తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమ చరిత్రను, పోరాట స్ఫూర్తిని చాటిచెప్పాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ నేల మీద అనేక గొప్ప కవులు, కవయిత్రులు తమ రచనల ద్వారా సామాజంలో చైతన్యాన్ని రగిలించారని, ఆ పరంపరను కొనసాగించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. గోల్కొండ కవుల సంచిక ద్వారా సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణ రచయితలు, కవులు, కవయిత్రుల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పారని, ఆ స్ఫూర్తితో తాము ముందుకు సాగుతున్నట్లు తెలియజేశారు. అయితే, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సాహిత్యానికి కనీస గౌరవం ఇవ్వడం లేదని విమర్శించారు. దాశరథి శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అలాగే, జానపదానికి గౌరవం దక్కడం కోసం జీవితాంతం కృషి చేసిన బిరుదురాజు శత జయంతి కు రాష్ట్ర ప్రభుత్వం కనీస గౌరవం ఇవ్వలేదని, గొప్ప కవులు, కళాకారులు సమాజానికి చేసిన సేవలను ప్రభుత్వం విస్మరించడం తగదని సూచించారు. ఈ కార్యక్రమంలో కవులు కాంచనపల్లి, వనపట్ల సుబ్బయ్య, ఘనపురం దేవేందర్, జాగృతి నాయకులు నవీన్ ఆచారి, శ్రీధర్ రావు, మనోజ్ గౌడ్, లలిత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేస్తాం రైతులు ఆందోళన చెందొద్దు...





**- వెల్దుర్తి తాసిల్దార్ బాల లక్ష్మి**

వెల్దుర్తి, మే 15, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల పరిధిలోని యశ్వంత్ రావు పేట, మంగల్ పర్తి, కుక్కునూరు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం తహసిల్దార్ బాల లక్ష్మి సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం బస్తాలను లారీలు ఏర్పాటు చేసి మిల్లులకు తరలించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రైతులు ఆందోళన చెందువద్దని పండించిన పంట పూర్తిస్థాయిలో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. సుమారు 650 బస్తాల ధాన్యం తడిసిపోయినట్లు గుర్తించారు. రైతులకు ఇబ్బంది కలకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామని ఆందోళన చెందవద్దని ఆమె సూచించారుఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్ రైతులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ బుక్ ఆఫ్ రికార్డులో సాహితీ వేత్త డా. చిటికెన

**- సాహిత్యంలో విశిష్ట సేవలు చేస్తున్న డా.చిటికెన కిరణ్ కుమార్ కు బుక్ ఆఫ్ రికార్డు**



సిరిసిల్ల టౌన్ మే 15(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన పలు జాతీయ అంతర్జాతీయ అవార్డుల గ్రహీత, ఇంటర్నేషనల్ బెనెవోలెంట్ రీసెర్చ్ ఫోరం సభ్యుడు, ప్రముఖ సాహితీ వేత్త డా. చిటికెన కిరణ్ కుమార్ కు మనం బుక్ ఆఫ్ రికార్డు అందుకున్నారు. కిరణ్ కుమార్ సాహిత్య,సామాజిక, రాజకీయ అంశాలపై అనేక రచనలు కథలు, కవితలు, విమర్శనా వ్యాసాలు రాయగా, వంద పై చిలుకు పత్రికలలో ప్రచురితమయ్యాయి. సామాజిక ఇతి వృత్తంతో తను రచించిన "ఓ తండ్రి తీర్పు " లఘు చిత్రానికి ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ అవార్డులు లభించాయి. దక్షిణ కొరియా, జపాన్, శ్రీలంక నిర్వహించిన ప్రపంచ శాంతి శిఖరాగ్ర సదస్సుల వెబినార్ల లో కిరణ్ కుమార్ పాల్గొన్నారు. తన సేవలను గుర్తించి అంతర్జాతీయ గుర్తింపు పొందిన సంస్థ డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్ పేరును బుక్ ఆఫ్ రికార్డులో నమోదు చేస్తూ గురువారం రోజున ప్రశంసా పత్రాన్ని ఆన్లైన్ ద్వారా పంపించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం, మానేరు రచయితల సంఘం, సిరిసిల్ల సాహితీ సమితి కవులు, రచయితలు కిరణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

# నిజామాబాద్ ఫైర్‌స్టేషన్ అధికారిగా శంకర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మే:-15 నిజామాబాద్ ఫైర్‌స్టేషన్ అధికారిగా శంకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నిర్మల్ ఫైర్‌స్టేషన్ నుంచి పదోన్నతిపై నిజామాబాద్‌కు వచ్చారు. అలాగే బోధన్ ఎస్ఎఫ్‌వోగా సుభాష్‌నియమితులయ్యారు. ఆయన ఆదిలాబాద్ నుంచి పదోన్నతిపై బోధన్ వచ్చారు. అలాగే నిజామాబాద్ ఫైరింజన్ పైలెట్‌గా పనిచేస్తున్న ఎండీ షఫీ పదోన్నతిపై ఆదిలాబాద్ ఇచ్చోడ ఎస్ఎఫ్‌వోగా వెళ్లారు. వీరికి డీఎఫ్‌వో పరమేశ్వర్ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఎస్ఎఫ్‌వో శంకర్ మాట్లాడుతూ ఎక్కడా అగ్నిప్రమాదాలు జరిగినా వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు. ఎఫ్‌వో శంకర్ 8712699225కు ఫోన్ చేయాలని లేదా అగ్నిమాపక కేంద్రం 8712699224కు సమాచారం ఇవ్వొచ్చని సూచించారు.

# వికలాంగుల హక్కులకు భంగం కల్గించిన కండక్టర్ పై చర్యలు తీసుకోవాలి...

**- ధరణికోట నర్సింహ వి.హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు**
**- కొడారి వెంకటేష్ సామాజిక కార్యకర్త**






యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) మే 15: వికలాంగుల హక్కుల చట్టం – 2016 కు భంగం కల్గించిన తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ ఉద్యోగి టి ఎస్ ఆర్టీసీ బస్ కండక్టర్ పై చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి హెచ్ పి ఎస్ ) అధ్యక్షులు ధరణికోట నర్సింహ,సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ లు డిమాండ్ చేశారు.గురువారం వారు భువనగిరి లో మీడియాతో మాట్లాడుతూ జి. రేణుక అనే వికలాంగురాలు, తన చంటి పిల్లాడితో భువనగిరి నుండి ఉప్పల్ వెళ్ళడానికి జనగాం డిపో కు చెందిన ఆర్టీసీ బస్ నెంబర్ టి ఎస్ సి 7 6864 ఎక్స్ ప్రెస్ బస్ ను గురువారం ఉదయం 7. 15 నిమిషాలకు భువనగిరి లో ఎక్కి ఉప్పల్ వెళుతూ,బస్ లో వికలాంగులకు కేటాయించిన సీట్లలో కూర్చోవడానికి ప్రయత్నం చేసింది.కానీ అప్పటికే ఆ సీట్లో ఇతరులు కూర్చున్నారు. రేణుక బస్ కండక్టర్ తో చెప్పి వికలాంగులకు కేటాయించిన సీట్లలో కూర్చోవడానికి ప్రయత్నం చేసింది. కానీ కండక్టర్ ఎలాంటి స్పందన లేకుండా,వికలాంగురాలైన రేణుక కు సహకరించకుండా, ఆమె ను అసభ్య పదజాలంతో దూషించి సీటు ఉన్న బస్ లో రావాలని,వికలాంగులకు కేటాయించిన సీట్లలో ఎవరైనా కూర్చోవచ్చు అని,బస్ లో రాసినంత మాత్రాన అది అమలు జరిగదని,వెటకారంగా మాట్లాడుతూ, వికలాంగురాలైన రేణుక ఆత్మాభిమానం దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన కండక్టర్ పై చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ లు డిమాండ్ చేశారు.జనగాం జిల్లా తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ డిపో మేనేజర్,వరంగల్ రీజినల్ మేనేజర్ లు వెంటనే స్పందించి,కండక్టర్ పై చర్యలు తీసుకోవాలని లేనిచో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆద్వర్యంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

# 18 వార్డులో మున్సిపల్ కమీషనర్ పర్యటన



మందమర్రి టౌన్ మే 15 (తెలంగాణ పత్రిక)చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి 18 వ వార్డులో పర్యటించిన సందర్భంలో యువ నాయకులు జావిద్ ఖాన్ వార్డులో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే కి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీసీ రోడ్, సెప్టిక్ ట్యాంక్, నిర్మాణ చేపట్టాలని మున్సిపల్ కమీషనర్ కి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.మున్సిపల్ కమీషనర్ 18 వార్డులో పర్యటించి సీసీ రోడ్ ,సెప్టిక్ ట్యాంక్, మిషన్ భగీరథ, వాటర్ సప్లయ్ చేపట్టేందుకు చర్యలు చేపడతామని మున్సిపల్ కమీషనర్ తుంగపిండి రాజలింగు వార్డు ప్రజలకు తెలియజేయడంతో 18 వార్డు ప్రజలందరూ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకులు పుల్లూరి లక్ష్మణ్, ఎండీ ఇషాక్, వార్డు ఇంచార్జ్ గోగుల రాజయ్య, బూడిద శంకర్, వేముల శ్రీనివాస్, రెడ్డి ఐలయ్య, సమయ్యా వంశీకృష్ణ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు

మే 15 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోనీ గాంధీనగర్ ప్రైమరీ స్కూల్లో,జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 8 లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లైబ్రరీ సెస్ ద్వారా లైబ్రరీల ఏర్పాటు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. 35 లక్షలతో రాయికల్ సారంగాపూర్ చల్గల్ లో సైతం గ్రంథాలయాలు ఏర్పాటు చేశామన్నారు. ఒక కోటితో జిల్లా కేంద్ర గ్రంథాలయం ధరూర్ క్యాంపులో నిర్మాణంలో ఉంది అన్నారు. అలాగే రాష్ట్రంలో ఎస్సీ స్టడీ సర్కిల్ మరియు బీసీ స్టడీ సర్కిల్ కూడా ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ పలువురు


కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో సమ్మర్ క్యాంప్ ప్రారంభించిన ఎంఈఓ శ్రీనివాసరావు

కోటగిరి తెలంగాణ పత్రిక మే 15 కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నందు మండల విద్యాధికారి ఎన్ శ్రీనివాస్ సమ్మర్ క్యాంప్ ప్రారంభించారు ఈ క్యాంపు నందు విద్యార్థిని విద్యార్థులకు ప్రతిరోజు యోగా డ్రాయింగ్ కరటేశిక్షణ డ్యాన్స్ నేర్పడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపులో చేరి ఉచితంగా నేర్పిస్తున్న శిక్షణలో పాల్గొన్నలాని కోరారు.



# దేశభక్తి చాటిన దంపతులు..

**- పాపకు సిందూరం అని పేరు**

నంగునూరు, మే 15(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలో తమకు పుట్టిన పాపకు సిందూరం అని పేరు పెట్టి యువ దంపతులు తమ దేశభక్తిని చాటుకున్నారు. నంగునూరు మండలం మగ్దుంపూర్ చెందిన బీజేపీ సీనియర్ నేత వాసర యాదమల్లు కుమారుడు విక్రమ్, కోడలు కావ్యశ్రీకి మే 14వ తేదీన కుమార్తె జన్మించింది. పాకిస్థాన్ తో జరిగిన యుద్ధంలో భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా మనవరాలికి సిందూరం అని పేరు పెట్టినట్లు యాదమల్లు తెలిపారు.



# బోరిగాం ఘటనలో బాధ్యులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి...

**- అక్రమంగా అరెస్టు చేసిన దళిత నాయకులను తక్షణమే విడుదల చేయాలి**
**- దళిత సంఘ నాయకుల డిమాండ్**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం (ముధోల్) మే 15 (తెలంగాణ పత్రిక): బోరిగాం ఘటనలో బాధ్యులను తక్షణమే అరెస్టు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత సంఘ నాయకులు గురువారం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని నాగార్జున నగర్ కమ్యూనిటీ హాల్లో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బోరిగాం ఘటనను దళిత నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా తెలంగాణ సమతా సైనిక్ దళ్ ఉపాధ్యక్షులు నారాయణ వాగ్మారే మాట్లాడుతూ.. ముధోల్ మండలంలోని బోరిగాం గ్రామంలో ఈనెల 12న బుద్ధ పౌర్ణమి సందర్భంగా గ్రామ దళితులు ప్రభుత్వ భూమిలో బుద్ధ విగ్రహాన్ని ఏర్పాటు చేసే క్రమంలో ఓర్వలేని మరో వర్గం వారు ఘర్షణకు తెరలేపి దళిత మహిళలపై రాళ్లు విసరడం జరిగిందని కానీ పోలీసులు దళిత నాయకులను అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. తక్షణమే అరెస్టు చేసిన దళిత నాయకులను విడుదల చేసి ఘర్షణకు తెర లేపిన అసలైన వారిని పట్టుకొని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అన్నారు. అదేవిధంగా ఘర్షణలో గాయాల పాలైన మహిళలకు సరైన చికిత్స అందించి నష్టపరిహారం




కూడా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే అధికారులు బుద్ధ విగ్రహాన్ని ఎక్కడి నుంచి అయితే తరలించారో తిరిగి అదే స్థలంలో ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. లేనియెడల మండలంలోని గ్రామాలతో పాటు జిల్లాలోని దళిత సంఘాలతో కలిసి బోరిగాంలోని దళితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా భీమ్ ఆర్మీ మాజీ అధ్యక్షులు హాజేకర్ ప్రకాష్, ముధోల్ మండల దళిత సీనియర్ నాయకులు సోన్కాంబ్లె శ్రావణ్, మండల సమతా సైనిక్ దళ్ అధ్యక్షులు విశ్వంభర్, విట్టొలి గ్రామ దళిత సంఘ అధ్యక్షుడు కాలేవార్ గంగాధర్, కుంకుల్కర్ శంకర్, కీర్తిరత్న రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుని విగ్రహం ధ్వంసం...

**- ఘటనకు నిరసనగా బంద్**
**- రాస్తారోకో నిర్వహించిన వివిధ సంఘాలు**
**- నిరసనగా బైక్ ర్యాలీ**

నంగునూరు, మే 15 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన నంగునూరులోని వివేకానంద సర్కిల్లో ఏర్పాటు చేసిన వివేకానంద విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీంతో నంగునూరులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను, రాజగోపాలపేట ఎస్సై ఆసిఫ్ ఆధ్వర్యంలో పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఈ ఘటనను నిరసిస్తూ గురువారం నంగునూరులో బందు పాటించారు. వివేకానంద యూత్ అసోసియేషన్, వివిధ సంఘాలు, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నంగునూరులో బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం వివేకానంద సర్కిల్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో వల్ల వాహనాలు నిలిచిపోయాయి. టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, బీజేపీ సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు వెంకట్ రామిరెడ్డి, బీజేపీ నాయకులు కోల సతీశ్, పప్పు సురేందర్ రెడ్డి, జీడిపల్లి రజనీకర్ రెడ్డి, గంధం పరమేశ్వర్ రెడ్డి, పరకాల తిరుపతి రెడ్డి, అమిరిశెట్టి ప్రవీణ్, కుమార్ తుపాకుల నరేశ్, బూరుగు శ్రీనివాస్, సాధువుల నరేందర్, కాంగ్రెస్ నాయకులు చెలికాని యాదగిరి, గోనెపల్లి శివగౌడ్, బొల్లు సంజీవ్, కమలాకర్, తదితరుల ఆధ్వర్యంలో ఈ ర్యాలీ, రాస్తారోకో జరిగింది. ఈ సందర్భంగా ఆయా పార్టీలు వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ వివేకానందుడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వివేకానంద విగ్రహ ధ్వంసం ఘటన మంగళవారం రాత్రి ఘటన జరిగిందని భావిస్తున్నారు. బుధ వారం సాయంత్రం 7 గంటల సమయంలో వివేకానంద విగ్రహాన్ని ధ్వంసం చేసిన విషయాన్ని గుర్తించారు. విగ్రహం ముక్కు, గదబ ధ్వంసం అయింది. ఈ సంఘటనపై వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి బుధవారం రాత్రి రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వివిధ సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో గురువారం బందుకు పిలుపునిచ్చి బందు పాటించి, నిరసనగా బైక్ ర్యాలీ, రాస్తారోకో వహించారు. సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను ఆధ్వర్యంలో పోలీసులు వివేకానంద విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని మూడు రోజుల్లో పట్టుకొని చట్టపరంగా శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో ముగిసింది.

# రైతులు కాలానికి అనుగుణంగా మారాలి

మే 15 (తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్ మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా రైతులు కాలానికి అనుగుణంగా మారాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు పోలాస వ్యవసాయ పరిశోధన కళాశాల వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయడం వల్ల ఉపయోగం ఉంటుందన్నారు. ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయంపై ఆధారపడాలని రైతులు శాస్త్రవేత్తల సలహాలు సూచనలు తీసుకోవడం వల్ల ఉపయోగం ఉంటుందని తెలిపారు. వ్యవసాయంలో పెరిగిన నూతన సాంకేతికతను రైతులు అందిపుచ్చుకోవాలని సూచించారు. రైతు విజ్ఞాన కేంద్రం కల్లెడలో ఏర్పాటుకు తను వంతు కృషి చేస్తానని అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం సైతం జగిత్యాల లో మంజూరు కోసం ఎంపీ అరవింద్ తో



కలిసి కేంద్ర మంత్రులను కలవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పొలస వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు పలువురు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి ఏఐటీయూసీ పిలుపు.

**- నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానలకు నిరాసనగ....**

కోటగిరి తెలంగాణ పత్రిక మే 15..కోటగిరి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర ఈనెల 20న దేశవ్యాప్తంగా సర్వదిక సమ్మెను జయప్రదం చేయగలరని ఏఐటియుసి నాయకులు కార్మికులు వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఏ. విటల్ గౌడ్ నల్ల గంగాధర్ మాట్లాడుతూ..... 11 సంవత్సరాల నుండి బిజెపి ప్రభుత్వ పాలనలో కార్మిక చట్టాలను తుంగలో తొక్కి అన్ని రకాల వస్తువులు పెరుగుతున్నాయి, కార్మికుల జీతాలు మాత్రం పెరగలేని పరిస్థితుల్లో ఉన్నారని మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మిక వ్యతిరేక విధానాలకు ఎందుకు కారణమని అన్నారు. కార్మికులకు ఉద్యోగ ఆరోగ్య భద్రత కరువైందని కార్మికులు 13 గంటలు పని చేయాలని కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్



కోడ్ లను తెచ్చి కార్మికులకు మరణ శాసనం చేస్తున్నారని అన్నారు. పని గంటల పెంపుదలకు వ్యతిరేకంగా ఈనెల 20 న జాతీయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా సర్వదిక సమ్మెను జయప్రదం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కార్మిక లోకానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు దుబస్ సాయిలు వీరేశం రాజు గూడు గోపి రాములు తదితరులు పాల్గొన్నారు

# సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

కోటగిరి తెలంగాణ పత్రిక మే 15.కోటగిరి మండల కేంద్రంలోని మే 20న నిర్వహించబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని గురువారం సిఐటియు నాయకుడు పుప్పల లింగం ఆధ్వర్యంలో కార్యకర్తలు వాల్ పోస్ స్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా లింగం మాట్లాడుతూ... ఉమ్మడి మండలాల గ్రామపంచాయతీ కార్మికులు సకాలంలో హాజరై సమ్మెను విజయవంతం చేయాలని కార్మికుల అందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు




పుప్పల లింగం గంగవ్వ బాలమణి లక్ష్మీ లింగవ్వ తదితరులు పాల్గొన్నారు.

# జాన్కంపేటలో రూ.15 లక్షల విలువైన సొత్తు చోరీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే:-16 ఘటన స్థలాన్ని పరిశీలించిన బోధన్ ఏసీపీఎడపల్లి మండలంలోని జాన్కంపేటలో శుక్రవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. జాన్కంపేటకు చెందిన నీల భాస్కర్ తన అన్న కొడుకు వివాహం ఉండటంతో శుక్రవారం ఇంటికి తాళం వేసి నిజామాబాద్ కు వెళ్లారు. అర్ధరాత్రి దొంగలు ఇంట్లోకి చొరబడి పడ్డారు 14 తులాల బంగారం, రెండు కిలోల వెండి, మూడు లక్షల ఇరవై వేల నగదును అపహరించారు. ఘటన స్థలాన్ని శనివారం బోధన్ ఏసీపీ పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయి



**- ఎఆర్ లో 7 గురుకి కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 15 :- పదోన్నతి పొందిన అధికారులకు నిర్మల్ మరియు జగిత్యాల్ జిల్లాలకు బదిలీలుపదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. గురువారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు ఏఆర్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి పొందుతున్న 7 మంది అధికారులను పోలీసు ముఖ్య కార్యాలయానికి ఆహ్వానించి భుజాలకు పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి అభినందనలు తెలియజేశారు. పదోన్నతి పొందిన అధికారులు ఎన్ కిషన్ రావు, ఎం అశోక్, జే దుదిరామ్, ఆర్ గోవింద్, ఎల్ దినేష్, ఎన్ అరవింద్, ఆర్ రామారావు ఉన్నారు. వీరందరికీ జిల్లా ఎస్ పీ పదోన్నతి పొందిన శుభ సంతోషం సమయంలో శుభాకాంక్షలు తెలియజేశారు. వీరందరికీ జోన్ పరిధిలో ఉన్న నిర్మల్, జగిత్యాల జిల్లాలలో ఖాళీలను బట్టి బదిలీలు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, సీసీ కొండరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలి




**- ఆలేరు ఉన్నత పాఠశాల హెచ్.ఎం దాసరి మంజుల.**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) మే 15:తెలంగాణ విద్యాశాఖ తలపెట్టిన ఉన్నత పాఠశాల స్థాయి సమ్మర్ క్యాంపు ఈ రోజు బాలుర ఉన్నత పాఠశాలలో ప్రారంభం అయ్యింది.కార్యక్రమాన్ని ప్రారంభించిన పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల మాట్లాడుతూ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి విద్యార్థులను కోరారు.మానసిక ,శారీరక వికాసానికి దోహదపడే అంశాలు ఇక్కడ నేర్పిస్తామన్నారు.ఉదయం 8 గంటలకు ప్రారంభమై11 గంటల వరకు ఉంటుందన్నారు.తొలుత యోగ సాధన చేయిస్తూ ఆ తర్వాత ఇండోర్ గేమ్స్ క్యారమ్,చెస్ వంటి ఆటల్లో తర్ఫీదు ఇస్తామన్నారు..దీనితో పాటు తెలుగు,హిందీ,ఇంగ్లీష్ భాషల పై ప్రత్యేకతరగతులునిర్వహిస్తున్నామన్నారు.ఆటలు,పాటలు,కథలు,చిత్రలేఖనం,ఆయా అంశాలపై ప్రత్యేక నిపుణులచే శిక్ష ఇప్పిస్తామన్నారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాటు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కూడా ఈ క్యాంప్ లో పాల్గొనవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డి,డాక్టర్ పోరెడ్డి రంగయ్య,ఎన్సిసి అధికారిదూడలవెంకటేష్,పి.మేఘరాజు,ఎం.శ్రీధర్,ఆదినారాయణ,సి ఆర్ పి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ కళాశాల మంజూరు కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎనలేని కృషి..

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**





కరీంనగర్ టౌన్,మే15(తెలంగాణ పత్రిక)కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ పరిధిలో న్యాయ కళాశాలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతి రావడం పట్ల కరీంనగర్ బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ యూనివర్సిటీ ప్రాంగణం వద్ద ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అర్జున్ మెగ్వాల్, బండి సంజయ్ కుమార్ ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూశాతవాహన యూనివర్సిటీ పరిధిలో లా కాలేజీ మంజూరు కోసం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంతో కృషి చేశారని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ పరిధిలో లా కళాశాల అనుమతికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపినందుకు , లా కాలేజీ నీ మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ , కేంద్ర మంత్రులు అర్జున్ రామ్ మేగ్వాల్, బండి సంజయ్ కుమార్ కు భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా పక్షాన ధన్యవాదాలుతెలియజేసినట్లు చెప్పారు. ప్రధానంగా 120 మంది విద్యార్థులతో(రెండు సెక్షన్లు) ఎల్ఎల్ బి కోర్సుకు, ఈ సంవత్సరం నుండే అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఇది లా విద్యను అభ్యసించే వారి భవిష్యత్తుకు ఎంతో ప్రయోజనం మేలు చేసే విషయమన్నారు.న్యాయ కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా యువత న్యాయవిద్యను అభ్యసించి సమాజానికి దేశానికి సేవ చేసే అవకాశం లభిస్తుందని దానికోసం ఈ న్యాయ కళాశాల వర్గం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గతంలో శాతవాహన వర్సిటీలో లా కళాశాల మంజూరు చేయాలని కోరుతూ వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారని, ఈ నేపథ్యంలో గత నెల మొదటి వారంలో ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్, మాజీ మేయర్ సునీల్ రావును వెంటబెట్టుకుని బండి సంజయ్ న్యూఢిల్లీలోని కేంద్ర న్యాయశాఖ మంత్రిత్వ కార్యాలయానికి వెళ్లి, సంబంధిత శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ను కలిసి లా కాలేజీని మంజూరు చేయడంతోపాటు ఈ ఏడాది నుండే అడ్మిషన్లు ప్రారంభమయ్యేలా చూడాలని కోరుతూ బండి సంజయ్ కుమార్ వినతి పత్రం సమర్పించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ విషయంపై శాతవాహన వర్శిటీని వర్చువల్ గా తనఖీ చేయడంతోపాటు వివరణలతో కూడిన నివేదిక కోరిందన్నారు.లా కాలేజీ కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ పట్టు పట్టి సాధించారని, ముఖ్యంగా బండి సంజయ్ కృషికి, వినతులకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ శాతవాహన వర్శిటీకి లా కాలేజీకి అనుమతి ఇవ్వడంతోపాటు, విద్యా సంవత్సరం(2025-26) నుండి ఎల్.ఎల్.బి కోర్సు ప్రారంభమయ్యే విధంగా తగిన చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రోగ్రాం అనంతరం శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్స లర్ ను బిజెపి శ్రేణులందరూ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పుష్ప గుచ్చాన్ని అందించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు , లీగల్ సేల్ జాయింట్ కన్వీనర్ చంద్రమౌళి, లీగల్ సెల్ బాధ్యులు కిరణ్ సింగ్,వెన్న ఆనందం, కామారపు విశ్వప్రసాద్, సందూరి భూమి రెడ్డి,బండారి శ్రీనివాస్ ,చంద్రపాటి కిరణ్ కుమార్ ,తిరునహరి ప్రవీణ్ కుమార్ ,ఆంజనేయులు, ఎస్ .దత్తాత్రేయ ,కొట్టే వంశీకృష్ణ,చంద్ర ప్రకాష్ రెడ్డి ,ఆనంద భాస్కర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, స్టేట్ కౌన్సిల్ మెంబర్లు దండు కొమురయ్య, నాంపల్లి శ్రీనివాస్, ఏన్నం ప్రకాష్, దూలం కళ్యాణ్ , జాడి బాల్ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, నాగసముద్రం ప్రవీణ్, పొన్నాల రాము,అడిచర్ల రాజు, మామిడి చైతన్య, బండారి గాయత్రీ దేవి , మల్లేశం, వాసు , పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలి...

**- నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా,యువజన సంఘాల నాయకుల అరెస్ట్!!!**







యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) మే 15:ప్రపంచ అందాల పోటీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యాదగిరిగుట్ట పట్టణంలో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా సంఘాలు యువజన సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నాం.తెలంగాణ రాష్ట్రంలో అప్పులు పుట్టలేదు ఖజానా ఖాళీ అని చెబుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి అప్పుల రాష్ట్రంలో అందాల పోటీలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు.అందాల పోటీలు నిర్వహించడమే కాకుండా ప్రసిద్ధ ప్రాంతాలను సందర్శించడానికి ప్రభుత్వం ఖర్చు చేస్తున్న ప్రజాధనం వలన రాష్ట్రం మరింత దివాలా తీసే ప్రమాదంలో ఉందని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు రాచకొండ సీత,ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మండల కార్యదర్శి అరే పుష్ప,వార్త కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గడ్డం నాగరాజు,ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎలగందుల సిద్ధులు,ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్ ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడానికి అప్పు పుట్టడం లేదని ప్రకటిస్తున్న ముఖ్యమంత్రి 250 కోట్ల రూపాయలను ఖర్చుచేసి అందాల పోటీలు నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు.రామప్ప సందర్శనకు వెళ్లిన సుందరీ మనులకు తెలంగాణ మహిళల చేత కాలు కడిగించడం అంటే తెలంగాణ రాష్ట్ర ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టడమేనని విమర్శించారు.యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి విచ్చేస్తున్న సుందరి మనులను యాదగిరిగుట్ట చుట్టూ ఉన్న ప్రజల దుర్భర జీవితాలను చూపించాలని కోరారు.కార్పొరేట్ వ్యాపారస్తులు వ్యాపారాల కోసం ఈ అందాల పోటీ నిర్వహిస్తున్నారు తప్ప సామాన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు.అందాల పోటీలో మహిళలు కట్టుకునే చీర నుండి ఉపయోగించే కాస్మోటిక్,చివరకు ఒంటిమీది గుడ్డలను వ్యాపార వస్తువులుగా స్త్రీని ఉపయోగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాబట్టి వెంటనే తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచ 72వ అందాల పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తమ్ముడి మాధవి గడ్డం పద్మ సుంకే సుగుణ తమ్మడి ఉమా మునికుంట్ల నరసమ్మ విద్యార్థి యువజన సంఘాల నాయకులు రాచకొండ ఉదయ్ చిరుబోయిన కృష్ణ ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల పకడ్బందీ ఏర్పాట్లు

**-అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 15: 2024-25 విద్య సంవత్సరం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం తన చాంబర్లో సంబంధిత వివిధ శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను ఇంటర్ విద్య అధికారి శ్రీ రవికుమార్ తో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, మే నెల 22వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు మొత్తం18,837 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 36 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్ రవాణా సదుపాయం కల్పించాలని ఆర్టీసీ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారికి సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు చేరే విధంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ కు సూచించారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయినుంచిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తెలియజేశారు. పరీక్షలు పూర్తైన తర్వాత జవాబు పాత్రల బండల్లను పోస్టల్ శాఖ వారు తమ ఆధీనంలో కి తీసుకుని ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా నిర్ణీత ప్రాంతాలకు జాగ్రత్తగా చేర్చాలని పోస్టల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సజావుగా కొనసాగేలా అందరు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి, మూత్రశాలలు, మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఇంటర్ విద్య అధికారి శ్రీ రవికుమార్ మాట్లాడుతూ కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా ఆరుగురు సిట్టింగ్ స్క్వాడ్, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమిస్తున్నమని అన్నారుమొత్తం 36 పరీక్ష కేంద్రాల్లో సీ. సీ. కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని అన్నారు.వేసవి దృశ్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా మంచినీటి వసతి తో పాటు ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాగే వైద్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రథమ చికిత్స నిర్వహణ కోసం ఏర్పాట్లు, కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేస్తామన్నారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి, ట్రాన్స్ కో, పోస్టల్, రెవెన్యూ వివిధ శాఖల అధికారులు, అడిషనల్ పోలీసు కమిషనర్ బస్వారెడ్డి, ఇంటర్ పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, కనక మహాలక్ష్మి పాల్గొన్నారు.

# సుందరగిరిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**- నాడు చదువు చెప్పిన గురువులకు ఆత్మీయ సత్కారం...**

**- ఆడుతూ పాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చెసుకున్న పూర్వవిద్యార్థులు...**

చిగురుమామిడి,మే15(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-07వ 10వ తరగతికి చెందిన దాదాపు 50మంది పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై గురువారం కలిశారు.చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు.చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు,జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు.కుటుంబ సమస్యలు,ఉద్యోగాలు,బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు.అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దాం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో గురువులు సోమయ్య,రవీందర్ రెడ్డి,రఘునాథ్,దేవిక,రాజయ్య,కిష్టయ్య,మహేందర్ రెడ్డి,శారద,పూర్వ విద్యార్థులు బొల్లి లలిత, శ్రీమూర్తి సతీష్,గిరబోయిన రవీందర్,బుర్ర వినోద్ కుమార్,ఎనగందుల సంపత్,శేషం ప్రియాంక,బట్టు శ్రీనివాస్,శ్రీమూర్తి అరవింద,అనూష,శ్రీతేజ, అనూష,స్వప్న,మానస,తిరుమల,కంది ప్రదీప్,బొమ్మగాని రామకృష్ణ,తులాల వెంకటేష్,కేంశెట్టి అజయ్,జీల రమేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# దాడికి ప్రతి దాడి సరి అయింది కాదు

## అనవసరమైన సంఘటనలలో పాల్గొని కేసుల పాలు కావద్దు..

### నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి



నల్లబెల్లి మే 15 (తెలంగాణపత్రిక):మూడు చెక్కలపల్లి గ్రామస్తులతో మాట్లాడిన ఏసిపి రవీందర్ రెడ్డి దాడికి ప్రతి దాడి సరియైనది కాదని ఆ దాడి బాధితులకు పోలీస్ శాఖ ద్వారా చట్టపరంగా న్యాయం జరుగుతుందని నర్సంపేట ఏసిపి మూడు చెక్కలపల్లి గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించారు. మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన హత్య సంఘటనపై నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు పంపిన విషయం తెలిసిందే. హత్య జరిగిన సంఘటనలో మృతి చెందిన మృతుని బంధువులు హత్యకు పాల్పడిన వ్యక్తుల మధ్య గొడవలు జరుగుతుండడంతో దీనిపై విషయం తెలుసుకున్న ఏసిపి మూడు చెక్కలపల్లికి గ్రామానికి చేరుకొని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దాడులు చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి తగు న్యాయం. రక్షణ. పొందాలె తప్ప దాడికి ప్రతి దాడి చేస్తే ముందుగా దాడికి పాల్పడిన వారితోపాటు తర్వాత దాడికి పాల్పడిన వారిపై సైతం కఠినంగా వ్యవహరించడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.. అనవసరమైన సంఘటనలలో తల దూర్చి ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకోకూడదని ఆయన గ్రామస్తులకు సూచించారు ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారి పైన కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించారు. నల్లబెల్లి ఠాణా లో ఏసిపి ఆకస్మిక తనిఖీ నల్లబెల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ (ఠాణా)ను నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ముందుగా రికార్డులను పరిశీలించి మండలానికి సంబంధించిన సరిహద్దులను తదితర అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కర్తవ్యనిర్వహణలో సమాజంలోని పోలీసులు ప్రజలకు స్నేహితులని వారికి రక్షణ కల్పించడంతోపాటు అందుబాటులో ఉండడం మన బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. పెండింగ్ కేసులకు సంబంధించిన ఫైల్లను తర్వాత గతిన పూర్తి చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట స్థానిక ఎస్సై వి గోవర్ధన్ సిబ్బంది పాల్గొన్నారు..

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా ప్రపంచ రికార్డు పోస్టర్ ఆవిష్కరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 15 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోపాల్ రెడ్డి నేతృత్వంలో జి.వి.ఆర్. కారాటే అకాడమీ ఆధ్వర్యంలో జరగనున్న ఆరో ప్రపంచ రికార్డు ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్‌ను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ ఉమా రమేశ్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇది తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పదకొండవ సంవత్సరం సందర్భంగా నిర్వహించబడుతున్న విశిష్ట కార్యక్రమం. ప్రతి బేసి సంవత్సరంలో ప్రపంచ రికార్డు సృష్టించాలనే సంకల్పంతో జి. అమృత రెడ్డి,జి.ఘణ సంతోషిని రెడ్డి అనే ఇద్దరు సహోదరీలు గత ఐదు ప్రపంచ రికార్డులను విజయవంతంగా పూర్తి చేశారు.ఈ ఏడాది వారు పదకొండు అధ్యాయాలు,121 స్వీయ రక్షణ సాంకేతికతలను కేవలం పదకొండు నిమిషాల్లో ప్రదర్శించనున్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా మొట్ట మొదటి సారిగా జరిగే విభిన్నమైన రికార్డు ప్రయత్నంగా నిలవనుంది. ఈ కార్యక్రమం మే 25 ఉదయం 10:30 గంటలకు, నారాయణగూడలోని జి.వి.ఆర్. కారాటే అకాడమీ ప్రాంగణంలో నిర్వహించబడుతుంది. ఈ వేడుకకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ భారతదేశ ప్రధాన సమన్వయకర్త బింగి నరేందర్ గౌడ్,లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ సమన్వయకర్త డాక్టర్ ఎం. విజయలక్ష్మి గౌరవ అతిథులుగా హాజరవుతారని నిర్వాహకులు గోపాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమాన్ని జి.వి.ఆర్. కారాటే అకాడమీ యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారంగా వీక్షించవచ్చు అని తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు పేదవారికి వరం కావాలి



కామారెడ్డి, మే 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం లోని లింగుపల్లి, అంచనూర్, చింతామన్ పల్లి, అంబర్పేట్ గ్రామాలలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ గత పాలకుల అసమర్ధత వలన ఒక్క డబుల్ బెడ్ రూమ్ నిర్మాణము కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు పథకం తీసుకువచ్చారని అన్నారు. 1989 సంవత్సరంలో ప్లాట్లు, ఇండ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం కు ఉందని అన్నారు. 2004 నుండి 75 వేలు, స్కీమ్ ద్వారా ఇల్లు నిర్మించి ప్రారంభించారని గుర్తు చేసారు. ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి హయంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేయడం ప్రాముఖ్య పాత్ర వహిస్తుందని గుర్తు చేసారు. కామారెడ్డి నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కృషితో ఈసారి ఐదు లక్షల స్కీం తో ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. లింగుపల్లి గ్రామం కి 12 మందికి ఇల్లు మంజూరు కాగా 7 గురు శంకుస్థాపన చేశారనీ, అంచునూరు గ్రామంలో 27 మంజూరు కాగా 11 శంకుస్థాపనలు, అంబారిపేటలో 48 మంజూరు కాగా 25 శంకుస్థాపనలు, చింతామణి పల్లి లో 22 మంజూరు కాగా 16 శంకుస్థాపనలు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,నాయకులు, ఇందిరమ్మ ఇల్లు కమిటీ సభ్యులు,లబ్ధిదారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియా ని సందర్శించిన డెప్యూటీ డైరక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్(సెంట్రల్)

## మేనిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్ మరియు క్లైమెట్ చేంజ్, చెన్నై శ్రీ డాక్టర్ వి. జార్జ్ జెన్నర్, ఐఎఫ్ఎస్






కొత్తగూడెం టౌన్ మే 15( తెలంగాణ పత్రిక):కొత్తగూడెం ఏరియాని తేదీ 15.05.2025న గురువారం నాడు శ్రీ డాక్టర్ వి. జార్జ్ జెన్నర్, ఐఎఫ్ఎస్, డెప్యూటీ డైరక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్(సెంట్రల్), మేనిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్ మరియు క్లైమెట్ చేంజ్, చెన్నై గారు వారి బృందంతో కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వారిని కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు పుష్పగుచ్చం తో స్వాగతం పలికారు.అనంతరం పద్మావతి ఖని ఏజెంట్ బి రవీందర్, మేనేజర్ ఎం.వి.ఎన్ శ్యాం ప్రసాద్ ఇరువురు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా మైన్ నందు బొగ్గు ఉత్పత్తి మరియు రవాణాకు సంబంధించిన వివరాలను వివరించారు. అలాగే మైన్ నందు బొగ్గు ఉత్పత్తికి వినియోగిస్తున్న కంటిన్యూస్ మైనర్, ఎల్.హెచ్.డి యంత్రాల పనితీరును వివరించారు. తదుపరి వారు అండర్ గ్రౌండ్ మైన్ నందు దిగి మ్యాన్ రైటింగ్ సిస్టం, అండర్ గ్రౌండ్ లోని పంపింగ్ స్టేషన్, సబ్ స్టేషన్, కంటిన్యూస్ మైనర్ పని స్థలాలను సంబంధిత అధికారులతో వీక్షించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ డైరక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్(సెంట్రల్), మేనిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్ మరియు క్లైమెట్ చేంజ్, చెన్నై గారితో పాటు డాక్టర్ జి.త్రినాథ్ కుమార్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ (సెంట్రల్) , ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్, హైద్రాబాద్, ఎన్విరాన్మెంట్ అడ్వైసర్ ఫారెస్ట్రీ ఎం.సి.పార్గిన్, ఐఎఫ్ఎస్( రిటైర్డ్ పిసిసిఎఫ్), వరంగల్ సర్కిల్ చీఫ్ కన్సెర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డి.భీమా నాయక్, ఐఎఫ్ఎస్, ఖమ్మం జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కొత్తగూడెం యు.కోటేశ్వరరావు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు జిఎం (ఎస్టేట్స్) ఎన్. రాధకృష్ణ, ఎస్ఓటు జిఎం జీవీ కోటిరెడ్డి, పద్మావతి ఖని ఏజెంట్ బి. రవీందర్, మేనేజర్ ఎం.వి.ఎన్ శ్యాం ప్రసాద్, ఫారెస్ట్ ఆఫీసర్ హరినారాయణ, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా, పద్మావతి ఖని సంక్షేమ అధికారి షకీల్, సర్వే ఆఫీసర్ ప్రదీప్ కుమార్, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రోబోటిక్ యంత్రంతో రైతులు అన్ని పనులు చేసుకోవచ్చు

### -షర్మిల, వ్యవసాయ శాఖ రాష్ట్ర సంచాలకురాలు





నంగునూరు, మే15 (తెలంగాణ పత్రిక):రోబోటిక్ యంత్రం పామ్ ఆయిల్, పత్తి పంట, మామిడి తోటల్లో కలుపు తీసేందుకు ఉపయోగపడుతుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకురాలు షర్మిల చెప్పారు. వ్యవసాయ శాఖ, సమాచార సాంకేతిక శాఖ సహకారంతో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలోని పామ్ ఆయిల్ పంటలో రోబోటిక్ యంత్రంతో కలుపు తీసే విధానాన్ని గురువారం ప్రదర్శించారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా రోబోటిక్ యంత్రంతో కలుపు తీసే ప్రదర్శనను చేపట్టారు. రోబోటిక్ యంత్రంతో కలుపు తీయడం, చెరువులు చల్లడం, పురుగు మందులను పిచికారి చేసే విధానాలను ప్రదర్శించి విధానాన్ని రైతులకు ద్వారా వివరించారు. సంచాలకురాలు షర్మిల, సమాచార సాంకేతిక శాఖకు చెందిన అధికారి సుధీర్, ఫామ్ సాతీ ప్రతినిధి సుశాంత్ లు ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు రోబోటిక్ యంత్రం గురించి వివరించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రోబోటిక్ 6.1 నూతన వెర్షన్ తో ఈ రోబోటిక్ యంత్రాన్ని తయారు చేసినట్లు తెలిపారు. పైలెట్ ప్రాజెక్టులో రోబోటిక్ మిషన్ ఎంత మేర రైతులకు ఉపయోగపడుతుంది, ఈ యంత్రంలో ఇంకా ఏమైనా మార్పులు చేసేందుకు రైతుల సలహాలు తెలుసుకునేందుకు ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామని చెప్పారు. పంటల సాగులో కూలీలు పని చేసినప్పుడు అయ్యే ఖర్చు ఎంత, సాంకేతిక విధానంలో ఖర్చు ఎంత అనే విషయాన్ని తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశామన్నారు. క్షేత్ర స్థాయిలో రైతుల సలహాలను సేకరించి వ్యవసాయ రంగంలో మరింత సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, ఉ ద్యానవన శాఖ అధికారి బాలాజీ, నితీష్ కుమార్, రైతు బంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి, రైతులు తిప్పని నాగేందర్, వేణు, లింగయ్య, ఉమా మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి

## ఆల్ ట్రేడ్ యూనియన్ లు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



నర్సంపేట మే 15 (తెలంగాణపత్రిక) కార్మిక చట్టాలను అమలు చేయాలని కార్మికులకు, గుదిబండగా మారిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు నర్సంపేట పట్టణంలో వరంగల్ రోడ్డు కూడాలీ నుండి జయలక్ష్మి సెంటర్ వరకు సిఐటియు బి ఆర్ టి యు ఏ ఐ టి యు సి ఏఐఎఫ్టియూ న్యూ ఐఎఫ్టియు ల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎఫ్ టి యు న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మూడెం మల్లేశం బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు బానోత్ సాగర్, ఏ ఐ టి సి జిల్లా నాయకులు గుంపల్లి మునీశ్వర్, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ లు మాట్లాడుతూ కార్పొరేట్లకు కార్మికులను కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్ల రద్దుకై కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దశాబ్ద కాలంగా పోరాడి సాధించుకున్న హక్కులను చట్టాలను కార్పొరేట్ సంస్థలకు పణంగా పెట్టి శ్రామిక వర్గ శ్రమశక్తిని కారు చౌకగా దోచుకోవడానికి మరిన్ని అదనపు లాభాలను పోగు చేసుకోవడానికి పని గంటల భారాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందని దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఇరువైన దేశవ్యాప్తంగా సంఘటితమై సమ్మె చేస్తున్నారని అన్నారు సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు హనుమకొండ శ్రీధర్, పట్టణ కార్యదర్శి రాజు, బి ఆర్ టి యు జిల్లా నాయకులు పెరమండ్ల రవి, నాయిని వేణు చంద్ ,బొల్లం ప్రసాద్ అనిల్, ఏఐఎఫ్టియు న్యూ నాయకులు అశోక్ ,రవి, పైడి ,ఆనంద్, ఐ ఎఫ్ టి యు నాయకులు కుమార్, ప్రదీప్ ,తదితరులు పాల్గొన్నారు


# హరీష్ రావు పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్రంగా ఖండించారు




కరీంనగర్ టౌన్,మే15(తెలంగాణ పత్రిక) కరీంనగర్ లోని వారి క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకత్వం అనేది వాటి అంతర్గత వ్యవహారం అని అన్నారు.పీసీసీ అధ్యక్షుడి గా మహేష్ కుమార్ గౌడ్ ని చేశారు మమ్మల్ని అడిగి చేశారని,ఆయన్ను ఎందుకు పెట్టారు దళితుడి కి ఎందుకు ఇవ్వలేదు అని మేము అడిగామని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా పని చేసే పార్టీ అని,ఎవరైతే తెలంగాణ ప్రజలకు ఎక్కువ మేలు జరుగుతుందో వారినే బీఆర్ఎస్ ఎంచుకుంటుంది.దళిత ముఖ్యమంత్రి అన్నది 2014 కి ముందు మేము అధికారం లోకి రాలేదు విజయ రామారావు ను బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ గా నియమించమని, వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్నిఅభివృద్ధి చేసే విజన్ ను సిద్ధం చేసుకున్న కేసీఆర్ సీఎం అయితేనే మంచిది అనుకుని పార్టీ తెలంగాణ ముక్త కంఠం తో నిర్ణయం తీసుకుంది అందుకే దళితుడు సీఎం కాలేదని,తెలంగాణ రాష్ట్రం కొత్తగా వచ్చిన రాష్ట్రం కనుక కేసీఆర్ తప్ప ఎవ్వరు సీఎం అయినా రాష్ట్రానికి నష్టం జరిగేదని,రేవంత్ రెడ్డి సీఎం అయినంక చూస్తున్నాం అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రఘువీర్ సింగ్, గుంజపడుగు హరిప్రసాద్, మైకేల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల్లో పట్టుబడిన నగదు 13 కోట్లు...

## ఆర్టిఐ ద్వారా వివరణ కోరిన చదువు జితేందర్ రెడ్డి..



వీణవంక ప్రతినిధి, మే 15( తెలంగాణ పత్రిక) సాధారణ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో 13 కోట్ల పైగా నగదు పట్టుబడినట్లు ఆర్.టి.ఐ. దరఖాస్తుకు కరీంనగర్ కమీషనర్ కార్యాలయం ద్వారా సమాచారం ఇచ్చారు.2023 సాధారణ అసెంబ్లీ మరియు,2024 పార్లమెంట్ ఎన్నికల్లో, ఎన్నికల నియమావలి ఉన్న సమయంలో వివిధ తనిఖీల్లో కరీంనగర్ జిల్లా పరిధిలో పట్టుబడిన నగదు మరియు మద్యం వివరాలు తెలుపాలని ఎప్రిల్ మొదటి వారంలో సమాచార హక్కు ద్వారా మండలం లోని బొంతుపల్లి గ్రామానికి చెందిన చదువు జితేందర్ రెడ్డి దరఖాస్తు చేయగా, కమిషనర్ అఫ్ పోలీస్ కరీంనగర్ కార్యాలయం నుండి సంబంధిత పౌర సమాచారఅధికారి ఇటీవల సమాధానం పంపారు. 2023సాధారణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో 4,40, 62,576 కోట్ల రూపాయల నగదు,2641లీటర్ల మద్యం పట్టుబడగా,2024 పార్లమెంట్ ఎన్నికల సమయంలో 8,36,90,651కోట్ల రూపాయల నగదు,1615లీటర్ల మద్యం తనిఖీల్లో పట్టుబడినట్లు సమాచారం ఇచ్చారు.రెండు ఎన్నికల్లో కలిపి పట్టుబడిన మొత్తం 13,37,53,227 కోట్ల రూపాయల నగదును డిస్ట్రిక్ గ్రీవెన్స్ కమిటీకి ఇవ్వడం జరిగిందనీ,4,256 లీటర్ల మద్యాన్ని ఎక్సైజ్ వారికి కోర్టు ముందు డిపాజిట్ చేయడం జరిగిందనీ వ్రాతపూర్వక సమాచారం తెలిపారు.గ్రీవెన్స్ కమిటికి ఇచ్చిన రూపాయలు దేనికి ఉపయోగిస్తారో అనే వివరాలను కూడా తెలుసుకోవడం జరుగుతుందనీ దరఖాస్తు దారుడైన చదువు జితేందర్ రెడ్డి తెలిపారు.

# బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్ కు ఆత్మీయ సన్మానం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 15 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కోడె రమేష్ ని గంభీరావుపేట మండల ముదిరాజ్ కమిటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యుల తో పాటు నాగంపేట ముదిరాజ్ సంఘ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించి స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేశారు భారతీయ జనతా పార్టీ ముదిరాజ్ కుల బాంధవులను గుర్తించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కి మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం కోడె రమేష్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి కంకణ బద్దునుడై అహర్నిశలు కృషి చేస్తానని తెలుపుతూ ముదిరాజ్ కుల బాంధవుల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శాత్రబోయిన లక్ష్మణ్ పిట్ల బాబు రమేష్. దేవదాసు. ఆనందం. దేవేందర్. సంజీవ్. వెంకటయ్య. నర్సయ్య. స్వామి. నర్సయ్య. బాలయ్య శ్రీనివాస్ తో పాటు నాగంపేట్ ముదిరాజ్ కుల బంధువులు కంకణాల నారాయణ దేవయ్య రంగు దేవరాజు మహేష్ మల్లేశం నరసయ్య పరుశరాములు బిజెపి నాయకులు నాగరాజు గౌడ్ మల్లేష్ యాదవ్ డాక్టర్ సత్యనారాయణ స్వామి దేవేందర్ నవీన్ నాయకులు పాల్గొన్నారు

## ప్రాణభయం ఉందని సీపీకి ఫిర్యాదు చేసిన రిటైర్డ్ టీచర్ రఘునాథరెడ్డి...



వీణవంక ప్రతినిధి, మే 15( తెలంగాణ పత్రిక) వీణవంక మండలం చల్లూరు గ్రామంలో 23 మంది షాపు యజమానులు 30 సంవత్సరాలుగా చల్లూరు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల స్థలాన్ని ఆక్రమించి షాపు నిర్మించారని, కలెక్టరేట్కు ఫిర్యాదు చేయగా, ఇటీవలే అట్టి విషయంపై, కరీంనగర్ జెడ్పి డిప్యూటీ సీఈఓ పవన్ కుమార్ విచారణ చేపట్టగా, వారి ముందే ఉద్దేశపూర్వకంగా,గడ్డం నారాయణ, కళ్యాణ్, కోమల్ రెడ్డిలు నానా బూతులు తిడుతూ.. షాపుల యజమాలను నాపై రెచ్చగొట్టడం జరిగిందని, నాకు షాపు యజమానుల వల్ల, ముగ్గురు వ్యక్తుల వల్ల ప్రాణభయం ఉందని, కరీంనగర్ సీపీకి ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇప్పలపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ ముదిగంటి రఘునాథరెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు.

## రిసెప్షన్ వేడుకల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నల్లబెల్లి మే 15 (తెలంగాణపత్రిక) నల్లబెల్లి మండలం లెంకాలపల్లి గ్రామానికి చెందిన కీసరి శ్రీలత–పెద్ద రవి దంపతుల కుమారుడు గంగరాజు–అంజలి లా రిసెప్షన్ వేడుకలకి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## చిల్లర్గి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం...



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :పిట్లం మండలం చిల్లర్గి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం (హైదరాబాద్) సుశీల నేత్రాలయ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రీ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేసుకున్నారు. అవసరమైన వారికి కంటి అద్దాలను,మందులను సుశీల నేత్రాలయ వైద్య సిబ్బంది అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సోమాజిగూడ ప్రెస్క్లబ్లో తెలంగాణ సినిమా పై చర్చ వేదిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 15( తెలంగాణ పత్రిక )తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు అవుతున్న తెలంగాణ సినిమా రంగంపై ఆంధ్ర ఆధిపత్యం కొనసాగుతుంది, పేరుకే తెలంగాణ ఫిలిం ఛాంబర్, చిన్న సినిమాలకి థియేటర్లు దొరకటం లేదు, కొద్దిమంది ఆంధ్ర సినీ పెద్దల చేతిలో సినిమా థియేటర్లు ఉన్నాయి, థియేటర్ల మాఫియా విధానాన్ని ప్రభుత్వం అరికట్టాలని వక్తలు డిమాండ్ చేశారు, 100 ఎకరాల తెలంగాణ ఫిలిం సిటీని అభివృద్ధి చేయాలని, గద్దర్ ఫిలిం అవార్డ్స్ తెలంగాణ సినిమాలకే ఇవ్వాలని చర్చ వేదికలో తెలంగాణ సినిమా ప్రొడ్యూసర్లు ,డైరెక్టర్లు మాట్లాడారు, తెలంగాణ సినిమా వేదిక గౌరవ సలహాదారు, ప్రఫుల్ రాంరెడ్డి, వేదిక రాష్ట్ర కన్వీనర్ లారా, కో, కన్వీనర్ మోహన్ బైరాగి, జైహింద్ గౌడ్, సయ్యద్ రఫీ, మురళీధర్ దేశ్ పాండే, సురేష్ రెడ్డి, నరసింహారెడ్డి డైరెక్టర్ శ్రీనివాస్, రవి, ప్రసాద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## వీణవంక తహసీల్దారును సన్మానించిన బొంతుపల్లి గ్రామస్తులు..

వీణవంక ప్రతినిధి,మే 15( తెలంగాణ పత్రిక):వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన గ్రామ మాజీ ఉపసర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ బావు సంపత్,బావు రాయమల్లు, పొన్నాల లక్ష్మన్, కుమారస్వామి లు తహసిల్దారును మర్యాదపూర్వ కలుసుకొని, పూల గుచ్ఛములు అందజేస్తూ, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



## గాయత్రి బ్యాంకు ఆధ్వర్యంలో ప్రమాద బీమా



కోరుట్ల తెలంగాణ పత్రిక, మే 15.కోరుట్ల గాయత్రి బ్యాంకు శాఖ యందు జరిగిన ఒక కార్యక్రమం లో గాయత్రి బ్యాంకు యొక్క ఖాతాదారులైన శివరాత్రి సాగర్ ప్రమాదవ శాత్తు మరణించగ మృతుడికి ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా పై గల ప్రమద భీమా సౌకర్యం ద్వారా అతని తల్లి అయిన శివరాత్రి లక్ష్మి కి 1 లక్ష రూపాయల చెక్కును కోరుట్ల ఇంచార్జ్ తహసీల్దార్ ఎండీ ఫారూక్ మరియు బ్రాంచి మేనేజర్ పి. రోహిత్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కోరుట్ల ఇంచార్జ్ తహశీల్దార్ ఎండీ ఫారూక్ మాట్లాడుతూ ఖాతాదారులకు కనీస డిపాజిట్ ల తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద మరియు మధ్య తరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. ఏ టీ ఏం లలో నగదు అన్ని వేళల అందుబాటులో ఉంచడం ద్వారా కోరుట్ల మరియు పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తుందని ఇప్పుడు బ్యాంకింగ్ కరెస్పాండెంట్ నియమించి బ్యాంకింగ్ సేవలను అందించడం ద్వారా కోరుట్ల పరిసర గ్రామ ప్రజలకు మరింత చేరువయ్యారని అన్నారు. అనంతరం బ్రాంచి మేనేజర్ పి. రోహిత్ మాట్లాడుతూ తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ 5700/– తో రుణాలను అందిస్తున్నాము. కోరుట్ల పరిసర గ్రామాలలో 22 బ్యాంకింగ్ కరస్పాండెంట్ లను నియమించామని తద్వారా పెన్షనర్లు మరియు ఇతర ఖాతాదారులు ఇట్టి బ్యాంకింగ్ కరెస్పాండెంట్ వద్ద బ్యాంకు లావాదేవీలను నిర్వహించుకోవాలని తెలియజేశారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకి కావాల్సిన ఫోటో మరియు జీరాక్స్ బ్యాంకు యందే ఉచితంగా అందిస్తున్నామని కనీసం 3 ఎకరాలు ఉన్నవారికి గరిష్టంగా లక్ష యాభై వేల రూపాయలు వరకు వ్యవసాయ రుణాలని అందిస్తున్నామని వినియోగదారులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు.

## తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం



వేములవాడ, మే,15, తెలంగాణ పత్రిక.వేములవాడల పట్టణంలో గుమ్మి పుల్లయ్య భవన్లో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత గోవర్ధన్ రాష్ట్ర అధ్యక్షులు వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీడీ కార్మికులకు ఈ పి ఎఫ్ ఓ ద్వారా కనీస పెన్షన్ 6000 ఇవ్వాలని, ఈ స్ఐ హాస్పిటల్ అన్ని జిల్లాలలో నిర్మించాలని,ప్యాకర్లు,షేకర్లకు మాత్రమే ఈఎస్ఐ సౌకర్యం ఉందని,కానీ జిల్లాలో అందుబాటులో లేదని ఎలావెళ్ళాలో,ఎవరిని సంప్రదించాలో తెలియదని,వర్ది బీడీ లేకుండా అందరు కార్మికులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, నెలలో 24 రోజులు పని కల్పించాలని అన్నారు. అనంతరం మే 20 న జరుపతలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,కాంట్రాక్టు ,ఔట్సోర్సింగ్ విధానం రద్దుచేయా లని,అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,8 గంటల పని విధానం అమలు చేయాలని,చట్టాలను,కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం ఈ నెల 20 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సుతారి.రాములు, ముక్రం, కడారి. రాములు,అజ్జ. వేణు,తోట.భిక్షపతి, కొక్కుల.శాంత, అనసూయ, వెన్న.మహేష్,అయ్యవారు.లక్ష్మన్, ఆది.రంగారెడ్డి,బాలాగౌడ్, పార్వతి, శాంత తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డి కృషితో ఖమ్మం రైల్వే స్టేషన్ రోడ్డు విస్తర



తెలంగాణ పత్రిక ప్రతినిధి:జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఎదుట ఇరుకు రోడ్డు, దాని వెంట దుకాణాలతో రద్దీ ఏర్పడి రైల్వే ప్రయాణికులు, ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్న సమస్యకు.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో.. పరిష్కారం లభించబోతోంది. ఇటీవల కాలంలో.. రైల్వే స్టేషన్ లో ఎస్కలేటర్, ఇతర అభివృద్ధి పనులను ఎంపీ రఘురాం రెడ్డి రెండుసార్లు పరిశీలించిన సందర్భాల్లో.. రోడ్డు విస్తరణ లేక ఇబ్బంది పడుతున్న విషయం ఆయన దృష్టికి వచ్చింది. ఆ తర్వాత రైల్వే జీఎంను కలిసి ప్రాధాన్యతను వివరించగా.. ఆమోదం లభించింది. ఈ క్రమంలో మంగళవారం పలువురు చిరు వ్యాపారులతో కలిసి..మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లి కమిషనర్ అభిషేక్ అగస్త్యను ఎంపీ కలిశారు. దుకాణాలు నిర్వహించే వారికి.. రోడ్డు విస్తరణ తర్వాత ప్రత్యామ్నాయంగా ఆ ప్రాంతంలో ఏర్పాట్లు చేయాలని సూచించగా.. అందుకు కమిషనర్ అంగీకరించారు. రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. దీంతో.. గత 30 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రైల్వే స్టేషన్ ఎదుట రోడ్డు విస్తరణ పనులకు మోక్షం లభించబోతోంది. ఎంపీ రఘురాం రెడ్డి ఎంతో చొరవ చూపి..రోడ్డు విస్తరణ చేపడుతున్నారని, అలాగే.. తమ జీవనోపాధి దెబ్బ తినకుండా.. ప్రత్యామ్నాయం చూపారని పేర్కొంటూ అక్కడి చిరు వ్యాపారులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడల్లో రాణించిన హార్టికల్చర్ పాలిటెక్నిక్ విద్యార్థులు - 25 ఓరల్ ఛాంపియన్షిప్ సాధించిన విద్యార్థులు



గరిడేపల్లి,మే 15(తెలంగాణ పత్రిక ):సూర్యపేట జిల్లా గడ్డిపల్లి హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు మొదట బహుమతి గెలుపొందారు. వనపర్తి జిల్లా మోజెర్ల గ్రామంలోని ఉద్యాన కళాశాలలో ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు మే 13,14 న నిర్వహించినట్లు గంటా గోపాల్ రెడ్డి ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల సెక్రటరీ డా.ఏం. స్నేహలత తెలియజేశారు. విద్యార్థిని,విద్యార్థులు క్రికెట్,వాలీబాల్, రంగోలి,ఫోక్ డాన్స్,క్విజ్, స్కిట్,డిబేట్,అథ్లెటిక్స్ అయిన లాంగ్ జంప్,షాట్ పూట్, రన్నింగ్ 100,200,400 మీటర్ల పరుగులో మొదట బహుమతి,కోకో,క్యారమ్, టెన్నీ,కాయిట్,చెస్,దేశభక్తి గీతం,పోస్టర్ ప్రదర్శన లో రెండవ బహుమతి పొందారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన గడ్డిపల్లి విద్యార్థులు ఓరల్ ఛాంపియన్షిప్ 2025 గెలవడం జరిగింది. ముఖ్య అతిథిగా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, డీన్ ఆఫ్ హార్టికల్చర్ మరియు డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా.జె.చీన హాజరయ్యారు. చదువుతో పాటు క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చీన తెలిపారు. గెలిచిన విద్యార్థులకు బహుమతులను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా డా.గంటా గోపాల్ రెడ్డి ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలో విజయోత్సవ ర్యాలీ మరియు అభినందన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులను కెవికె మరియు కళాశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన కళాశాల ఇంచార్జి మరియు కేవికే శాస్త్రవేత్త సి. హెచ్.నరేష్ మరియు శాస్త్రవేత్తలు డి.ఆదర్శ్, ఎ.కిరణ్,టి. మాధురి,ఎన్.సుగంధి,ఆఫీసు సూపరిండెంట్ బి.ఉపేందర్ కళాశాల ఆఫీసు సిబంది బి.సౌమ్య,డి.హర్షిణి,కృష్ణ మరియు 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవరపల్లిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



కల్లూరు మే 15(తెలంగాణ పత్రిక): మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు దేవరపల్లి పట్టాభిరామ్ ఇటీవల హైదరాబాద్లో రోడ్డు ప్రమాదంలో కారు ధ్వంసం అయి తన డ్రైవర్కు కాళ్లు విరిగిన విషయము పాఠకులకు విదితమే అందులో భాగంగా పట్టాభిరామ్ హైదరాబాదులో గల ప్రముఖ హాస్పిటల్ లో చికిత్స అనంతరం తిరిగి ఇంటికి చేరుకున్న విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్తుపల్లి నియోజకవర్గ ముద్దుబిడ్డ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పట్టాభిరామ్ తన నివాస గృహము అయినటువంటి లింగాల గ్రామానికి గురువారం తన అనుచరులతో చేరుకుని పట్టాభిరామ్ ను రోడ్డు ప్రమాదం గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని అటు పిమ్మట పట్టాభిరామ్ కారు డ్రైవర్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ప్రముఖ ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామకృష్ణ దేవరపల్లి భాస్కరరావు కాటమనేని వెంకటేశ్వరరావు మాజీ ఎంపీటీసీ సభ్యులు వేము కృష్ణ, కళ్యాణ్ కిషోర్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూక్యా కళ్యాణి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



పెనుబల్లి, మే 15 (తెలంగాణ పత్రిక):పెనుబల్లి మండలం, బ్రహ్మాల కుంట గ్రామం లో కీశేలు భూక్యా కళ్యాణి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని గురువారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, పెనుబల్లి మండలం, బ్రహ్మాలకుంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



తెలంగాణ పత్రిక ఖమ్మం స్టాపర్ /కల్లూరు( మే 15):పెరిగిన ఎండ తీవ్రతల దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా ఉండేందుకు ఎంఎల్ఏ మట్ట రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ సూచనల మేరకు మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోట్రు అర్జున్ రావు ఇటీవల అనారోగ్యంతో మరణించిన తన తండ్రి పోట్రు భద్రయ్య జ్ఞాపకార్థంగా గురువారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను సూచించడం జరిగింది. అనారోగ్య పరిస్థితుల లక్షణాలు ఏమైనా కనిపిస్తే తక్షణమే డాక్టర్ సలహాల మేరకు వైద్యం చేయించుకోవడం మంచిదని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. పని వేళల్లో సమయపాలన పాటించాలని ఎండ తీవ్రతలు పెరగక ముందే కనీస వేతనం వచ్చేలా పనిచేసి ఇంటికి చేరుకోవాలని అన్నారు. అదేవిధంగా పంచాయతీ కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే ప్రజలకు మంచినీటి అవసరతను తీర్చేందుకు వాటర్ క్యాన్ లు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ దొడ్డపునేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు నల్లగట్ల పుల్లయ్య,గూడ జోజి,సింగిశాల సునీత, గ్రామ సెక్రెటరీ ఎస్ కే సైదులు, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో మానవత్వాన్ని చాటుతున్న రవి



కామారెడ్డి, మే 15,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాకు చెందిన రవి 37 వ సారి పాముకాటు బాధితుడికి సకాలంలో ఏ పాజిటివ్ ప్లేట్ లెట్స్ అందజేసి మానవత్వాన్ని చాటడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ దోమకొండ మండల కేంద్రానికి చెందిన రవి ప్రతి సంవత్సరం 4 సార్లు రక్తదానం చేయడంతో పాటుగా,ప్లేట్ లెట్స్ అవసరం అయినా కూడా బాధితులకు అందజేస్తూ ఆదర్శంగా నిలవడం అభినందనీయమని అన్నారు. రక్తదాత రవి ని స్ఫూర్తి గా తీసుకొని యువత రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.

## ఎస్సై ఆధ్వర్యంలో హనుమాన్ స్వాములకు భిక్ష

నంగునూరు, మే 15 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో హనుమాన్ మాలధారణ స్వాములకు గురువారం రాజగోపాలపేట ఎస్సై ఎండీ ఆసిఫ్ ఆధ్వర్యంలో భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. నంగునూరు లోని తోకలకొండపై వెలసిన రామాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీపీ మధు, రూరల్ సీఐ శ్రీను, చిన్న కోడూరు ఎస్సై బాలకృష్ణ, పలువురు పోలీస్ అధికారులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మధు, రూరల్ సీఐ శ్రీనివాస్, రాజగోపాలపేట ఎస్సై ఎండీ ఆసిఫ్ సుమారు 150 మంది హనుమాన్ మాలధారణ స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమాన్ మాలధారణ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తితో భజనలు చేశారు. అనంతరం హనుమాన్ స్వాములు భిక్షను స్వీకరించారు. హనుమాన్ స్వాములతో పాటు ఏసిపి మధు, రూరల్ సీఐ శ్రీనివాస్, రాజగోపాల్ పేట ఎస్సై ఎండీ ఆసిఫ్ సహ పంక్తిలో భిక్షను స్వీకరించారు.



## పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం"



ఎల్లారెడ్డి, మే15(తెలంగాణ పత్రిక):సదాశివనగర్ మండలం పద్మాజివాడి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గురువారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు.ఉన్నత పాఠ శాల 2007-08ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో సమ్మేళనం జరుపుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్పిన మాజీ ఉపాధ్యాయులను ఆహ్వానించి వారి ఆశీర్వాదం పొందారు.అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయుల విద్యాబోధనను గుర్తు చేసుకొని వారిని కొనియాడారు.ఆ తర్వాత ఉపాధ్యాయులను పూలమాల,శాలువాలతో సన్మానించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



మే 15 (తెలంగాణ పత్రిక) చిన్నశంకరంపేట:చిన్న శంకరం పేట మండల కేంద్రానికి చెందిన డోలీ నరసయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని స్పందించి ఎన్నారై అధినేత కంజర్ల చంద్రశేఖర్ గురువారం బాధిత కుటుంబానికి వెళ్లి పర్మాశించి రూ.ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఎర్రగంటి కృష్ణయ్య, సుంకరి వెంకట్ గౌడ్, నిద్రపోయిన స్వామి, తుపాకుల శ్రీనివాస్, కుమ్మరి లింగం, సజీద్, శ్రీకాంత్, నిరంజన్, మహేష్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్:అభిషేక్ అగస్త్య



ఖమ్మం తెలంగాణ పత్రిక ప్రతినిధి:ఖమ్మం నగర పాలక సంస్థ పరిపాలన వ్యవస్థ పౌర అవసరాలను దృష్టిలో పెట్టుకొని మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో, నగరంలోని వివిధ వార్డుల్లో నిర్మాణంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ (%ఖ+ణ%) వ్యవస్థ పనులను అధికారులు తో కలిసి మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య పరిశీలించారు.పరిశీలనలో భాగంగా నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, పాల్గొన్నారు. అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా వర్షాకాలం ప్రారంభమవుతున్న దృష్ట్యా పనులను వేగవంతం చేయాలని సూచించారు.నగర ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, నాణ్యమైన నిర్మాణ ప్రమాణాలను పాటిస్తూ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో నీటి నిల్వ, కాలువలలో జమయ్యే చెత్త వంటి సమస్యల నివారణకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ కీలకమైందని పేర్కొన్నారు.అభివృద్ధి పనుల్లో పారదర్శకత, వేగం, నాణ్యత పరిరక్షణే లక్ష్యంగా ఉండాలని అధికారులకు తెలియజేశారు. అవసరమైతే మానిటరింగ్ మెకానిజాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

## రోడ్డు భద్రతలను పాటించాలి డిటిఓ రామచంద్రర్

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక):ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతలు పాటించి ప్రమాదాలు నివారించాలని జిల్లా రవాణా శాఖాధికారి .రామచందర్ అన్నారు. గురువారం జిల్లాకేంద్ర0లోని ఆర్టిఓ కార్యాలయంలో ఎంవిఐ లు గాదె మోహన్. రాయమల్లు.తో కలసి పాఠశాల కళాశాలల బస్ యజమానులకు డ్రైవర్లు సహాయకులకు అవగహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్ లు .ఫీట్నెస్ లు కలిగివుండలని.రాబోవు విద్యాసంవత్సరం ప్రారంభ0 ముందే వాహనాలు సరైన ధ్రువపత్రాలు ఫీట్నెస్ చేసుకోవాలని సూచించారు. తదితర విషయలపై అవగహన కలిపించారు ప్రభుత్వ జిల్లా పరీక్షల సహాయాధికారి మర్యాల ఉదయ్ బాబు మాట్లాడుతూ బస్ యజమానులు డ్రైవర్ భద్రత నియమ నిబంధనలు పాటించాలని ప్రతి బస్ లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించారాదని అన్నారు..ట్రస్మా జిల్లా అధ్యక్షులు దేవాబుషణం మాట్లాడుతూ .డ్రైవర్లు మానసికంగా శరీరకంగా దృఢత్వం కలిగి ఉండాలని పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని .మత్తు పానీయాలు సేవించి డ్రైవింగ్ చేయరాదాని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తిరుపతి చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ దీకొండ .సంజీవ్ కుమార్ ,.రాష్ట్ర నాయకులు గోపాల్, సుదర్శన్ గౌడ్ , కార్యనిర్వాహక కార్యదర్శి రాధాకృష్ణ చారి, మాలిక్, బిలవేని.నరేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ధనము, దానము మధ్య అంతరం ఏమిటీ?

### లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,మే 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఈ లోకంలో ఎన్నడూ స్థిరంగా ఉండనివి కొన్నిఉన్నాయి.ఏను గు చెవులు,రావిఆకులు,సముద్రపుఅలలూ.అలాంటివేవాటన్నింటినీ మించి అస్థిరమైనది- ధనండబ్బు అంతటి నిలకడ లేనిది మరొకటి లేదు. సంప దకు ప్రతీక 'లక్ష్మి'. లక్ష్మీదేవికి 'చంచల' అని పేరు.అది ఎక్క డ దాచినా దాగదు. దొంగల పాలు కావచ్చు. అగ్నికి ఆహు తి కావచ్చు. తుదకు రాజేప్రజో పయోగార్థం లాక్కోవచ్చు. న్యాయార్జిత విత్తం కొబ్బరికా యలో నీరులా వచ్చి చేరుతుం ది.అది ఆరోగ్యకరం, రుచికరం. అధర్మ సంపాదన ఒట్టి కుండ లో నీరు వంటిది. అదిఏనాటికైనానేలపాలుకాకతప్పదు.వామ నావతార ఘట్టంలో బలి చక్రవర్తి ఏం చెప్పాడు.కారే రాజులు రాజ్యముల్ కలుగ వే!వాళ్లంతా సిరి మూటగట్టుకొని పోగలిగారా? ఈ భూమి మీద వాళ్ల పేరైనా మిగిలి ఉందా? కానీ మహా త్యాగమూర్తులైన శిబిచక్రవర్తివంటివారినిమాత్రం మరచిపోలేదు గదా' అనిగురువుకేహితోపదేశంగావించాడు. నువ్వు తిన్నది నేలపాలు, ఇత రులకు పెట్టింది నీ పాలు!' అని లోకోక్తి.లక్షాధికారైన లవణ మ న్నమె గాని, మెరుగు బంగారం బు మింగబోడు!' అంటారు. ఒకరికి ఇవ్వకుండా, తాను అనుభవించకుండా ఉంటే అది తుదకు దొంగలపాలే! పాత్రత. నెరిగిదానంచేయాలి.అపాత్రదానం అపాయకరం.అసలు దానంపుచ్చుకోవడాన్నేతప్పుప డతాయిధర్మశాస్త్రాలు. అపరిగ్రహణం' అనేది ఒక ఉత్తమ వ్ర తం. ఎవరినీ యాచించి ధనం తీసుకోకపోవడమే ఈ వ్రత లక్షణం. ఒకవేళ తీసుకోవలసి వస్తే, ముందుగా దాత చేతిలో ఏదైనా పెట్టి, తరవాతే పుచ్చు కోవాలంటారు.భార్యామణి బలవంతంపై, కుచేలుడు శ్రీకృష్ణుణ్ని అర్థించడానికివెళ్ళా డు. తీరా అక్కడికి వెళ్ళిన తర వాత నోరు పెగలలేదు. తీసు కెళ్ళిన అటుకుల్ని ఇస్తే కృష్ణు డు ఆప్యాయంగా భుజించా డు. కుచేలుడు తానుగా యాచించలేదు. పరమాత్మ దయ ప్రసరిస్తే ఎవరికి ఏ సమయంలో ఏది లభించాలో అది లభించకుండా ఉంటుం దా.ఈ కాలంలో బతుకులు జీవన ప్రధానంగా సాగుతున్నాయి. ఏదో ఒక విధంగా అధికంగా సంపాదించడమే ఎక్కువమంది బుర్రల్లో సదా సాగే ఆలోచన. ప్రజలు జీవనానికి ఇస్తున్న ప్రాధాన్యం కర్తవ్యానికి ఇవ్వడంలేదు.దమం అంటే ఇంద్రియ నిగ్రహం, దేవతలకు అవసరమైనది. అసురులు క్రూరంగా ఉంటారు. అందువల్ల వాళ్లకు 'దయ' ఇక ... మనుషులు సహజంగా లోభులు. వాళ్లకు 'దత్త' అని ప్రబోధించాడు ప్రజాపతి.దురాశతో అధికంగా కూడబెట్టడంవల్ల మానవాళి కష్టాల పాలవుతుంది. అందుకే ప్రజాపతి దత్త- 'దానం చేయండి' అని ప్రబోధించాడని చెబుతారు.దానం అయిదు రకాలంటారు- ధర్మం, అర్థం, భయం, కామం, కారుణ్యం. వీటివల్ల దాతకు ఇహలోకంలో కీర్తి, పరలోకంలో ఉత్తమగతీ కలుగుతాయి.అసూయ లేకుండా ఇస్తే అది ధర్మదానం. యాచకులు ప్రశంసిస్తూ ఉండగా ఇస్తే అర్థదానం. దానం ఇవ్వకపోతే ఏం చేస్తారో అనే భయంతో ఇచ్చేది భయదానం. ఇష్టమైన వ్యక్తికి ఇస్తే కామ దానం. పేదవాడికి జాలితో ఇచ్చేది కారుణ్య దానం. వీటిలో ఏ రకమైన దానమైనా అది పుణ్యాన్ని కీర్తిని ప్రసాదించేదే!దానంతో తపస్సుతో స్వర్గానికి వెళ్ళవచ్చు గదా! ఈ రెండింటిలో ఏది ఉత్తమమైనది?' అని ధర్మరాజు భీష్ముణ్ని ప్రశ్నించాడు.దానికి భీష్ముడి జవాబు- 'తపస్సు ప్రభావం వల్ల పవిత్ర హృదయులైన రాజులు ఉత్తమ గతులు పొందుతారు. ధర్మపరాయణులైన రాజులు దాన పుణ్యాసక్తులై నిస్సందేహంగా ఉత్తమ లోకాలకు వెళ్తారు. మార్గాలు వేరైనా ఫలితం ఒకటే! అయితే ఈ రెండో మార్గంలో వెళ్లాలంటే ధనం పుష్కలంగా ఉండాలి! ఈ లోకంలో ఎన్నడూ స్థిరంగా ఉండనివి కొన్ని ఉన్నాయి. ఏనుగు చెవులు, రావి ఆకులు, సముద్రపు అలలూ.అలాంటివే! వాటన్నింటినీ మించి అస్థిరమైనది- ధనం!డబ్బు అంతటి నిలకడ లేనిది మరొకటి లేదు. సంపదకు ప్రతీక 'లక్ష్మి'. లక్ష్మీదేవికి 'చంచల' అని పేరు. అది ఎక్కడ దాచినా దాగదు. దొంగలపాలు కావచ్చు. అగ్నికి ఆహుతి కావచ్చు. తుదకు రాజే ప్రజోపయోగార్థం లాక్కోవచ్చు.న్యాయార్జిత విత్తం' కొబ్బరికాయలో నీరులా వచ్చి చేరుతుంది. అది ఆరోగ్యకరం, రుచికరం.అధర్మ సంపాదన ఓటికుండలో నీరు వంటిది. అది ఏనాటికైనా నేలపాలు కాక తప్పదు. వామనావతార ఘట్టంలో బలి చక్రవర్తి ఏం చెప్పాడు? కారే రాజులు రాజ్యముల్ కలుగవే!. వాళ్లంతా సిరి మూటగట్టుకొని పోగలిగారా? ఈ భూమి మీద వాళ్ల పేరైనా మిగిలి ఉందా? కానీ మహా త్యాగమూర్తులైన శిబి చక్రవర్తి వంటివారిని మాత్రం మరచిపోలేదు గదా అని గురువుకే హితోపదేశం గావించాడు.నువ్వు తిన్నది నేలపాలు, ఇతరులకు పెట్టింది నీ పాలు!' అని లోకోక్తి. లక్షాధికారైన లవణమన్నమె గాని, మెరుగు బంగారంబు మింగబోడు!' అంటారు.లి ఒకరికి ఇవ్వకుండా, తాను అనుభవించకుండా ఉంటే అది తుదకు దొంగలపాలే! పాత్రతనెరిగి దానం చేయాలి. అపాత్రదానం అపాయకరం.అసలు దానం పుచ్చుకోవడాన్నేతప్పుపడతా యి ధర్మశాస్త్రాలు.లి 'అపరిగ్రహణం' అనేది ఒక ఉత్తమ వ్రతం. ఎవరినీయాచించి ధనం తీసుకోకపోవడమే ఈ వ్రత లక్షణం. ఒకవేళ తీసుకోవ లసి వస్తే, ముందుగా దాత చేతిలో ఏదైనా పెట్టి, తరవాతే పుచ్చుకోవాలంటారు. భార్యామణి బలవంతంపై, కుచేలుడు శ్రీకృష్ణుణ్ని అర్థించడానికివెళ్ళా డు. తీరా అక్కడికి వెళ్ళిన తరవాత నోరు పెగలలేదు. తీసుకెళ్ళిన అటుకుల్ని ఇస్తే కృష్ణుడు ఆప్యాయంగా భుజించాడు. కుచేలుడు తానుగా యాచించలేదు. పరమాత్మ దయ ప్రసరిస్తే ఎవరికి ఏ సమయంలో ఏది లభించాలో అది లభించకుండా ఉంటుందా!లి లిఈ కాలంలో బతుకులు జీవన ప్రధానంగా సాగుతున్నాయి. ఏదో ఒక విధంగా అధికంగా సంపాదించడమే ఎక్కువమంది బుర్రల్లో సదా సాగే ఆలోచన. ప్రజలు జీవనానికి ఇస్తున్న ప్రాధాన్యం కర్తవ్యానికి ఇవ్వడంలేదు.మన సంప్ర దాయంలో ఒక కథ ఉంది%ొ% ప్రజాపతి తన సంతానానికి మూడుసార్లు 'ద' అని బో ధించాడు. దేవతలకు 'దమం', మనుషులకు దత్త దానంఅసురులకు దయ ఇవీ ప్రజాపతి సందేశాలు దమం అంటే ఇంద్రియ నిగ్ర హం, దేవతలకుఅవసరమైనది అసురులు క్రూరంగా ఉంటా రు. అందువల్ల వాళ్లకు 'దయ'. ఇక .మనుషులు సహజంగా లోభులు. వాళ్లకు 'దత్త' అని ప్రబోధించాడుప్రజాపతి. దురాశతోఅధికంగాకూడబెట్టడంవల్ల మానవాళికష్టాల పాలవుతుంది.అందుకేప్రజాపతిదత్త-'దానంచేయండి'అనిప్రబోధించాడని చెబుతారు.దానం అయిదు రకాలంటారు- ధర్మం, అర్థం, భయం, కామం, కారుణ్యం. వీటివల్ల దాతకు ఇహలోకంలో కీర్తి, పరలోకంలో ఉత్తమగతీ కలుగుతాయి.అసూయ లేకుం డా ఇస్తే అది ధర్మదానం.యాచ కులు ప్రశంసిస్తూ ఉండగా ఇస్తే అర్థదానం.దానం ఇవ్వకపోతే ఏం చేస్తారో అనే భయంతో ఇచ్చేది భయదానం. ఇష్టమైన వ్యక్తికి ఇస్తే కామ దానం. పేద వాడికి జాలితో ఇచ్చేది కారు ణ్య దానం.

## నిర్విరామంగా సాగుతున్న
# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

గంభిరావుపేట్ తెలంగాణ పత్రిక మే 15 ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు- అన్నదాతల అవగాహన కార్యక్రమం " ను బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. లింగన్న పేట గ్రామం గంభీరావ్ పేట మండలం లో ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. కనక దుర్గ మరియు డా. సతీష్ , పాక్స్ చైర్మన్ బి సురేందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పి అంజి రెడ్డి మర్కెట్ డైరెక్టర్ ఎండి అజమ్ మార్కెట్ డైరక్టర్ అల్లె రాజారామ్ మండల వ్యవసాయ అధికారి సల్లావుద్దీన్, మండల ఉద్యాన అధికారి లోకేష్ పాల్గొని రైతులకు అధిక దిగుబడుల కొరకు చేపట్టాల్సిన అధునాతన వ్యవసాయ సాంకేతిక విధానాలపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులకు క్షేత్రస్థాయిలో అవసరమయ్యే ఆరు అంశాలు అనగా తక్కువ యూరియా వాడండి – సాగు ఖర్చును తగ్గించండి, అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి – నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి, రశీదులను భద్రపరచండి – కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందండి, సాగు నీటిని ఆదా చేయండి – భావితరాలకు అందించండి, పంట మార్పిడి పాటించండి – సుస్థిర



ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండి –పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై అవగాహన కల్పించారు. వీటితో పాటు వరిలో వివిధ రకాల నూతన వంగడాలు, కూరగాయల సాగు, పంటల్లో చీడ పీడలు నివారణ చర్యలు వివరించారు.రైతులు తమ తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, విద్యార్థులు కులదీప్, మేఘన మరియు లింగన్నపేట గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్ ను విడుదల చేసిన సిఐటియు నాయకులు

శంషాబాద్ ప్రతినిధి,మే 15, తెలంగాణ పత్రిక..మధ్యాహ్న భోజన కార్మికులు 20 న జరిగే దేశ వ్యాపిత సమ్మెవాల్ పోస్టర్ను విడుదల చేశారు.. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు స్వప్న జిల్లా అధ్యక్షురాలు అలివేలు సిఐటియు జిల్లా నాయకులు ఎల్లేష్ పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైనటువంటి చట్టాలను తెచ్చిందని ఇలాంటి చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు దేశవ్యాప్తంగా సమ్మె చేయబోతున్నారు 44 చట్టాలుగా ఉన్న వాటిని 4 కోడ్ లుగా చేశారని, ఈ నాలుగు కోడులను రద్దు చేయాలని అన్నారు. అదే రకంగా ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని ప్రభుత్వం లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని డిమాండ్ చేశారు.కార్మికులకు పెండింగ్ బిల్లులు సరైన సమయంలో అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు అప్పులు చేయకుండా ప్రభుత్వమే వంట సరుకులను ప్రభుత్వమే ఇవ్వాలని అన్నారు.




ప్రతి మధ్యాహ్న భోజన కార్మికులకు ఈ ఎస్ ఐ పి ఎఫ్ ప్రమాద బీమా తదితర సౌకర్యాలను కల్పించాలని అన్నారు.లేదంటే మధ్యాహ్నం భోజన కార్మికులు పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా పోరాటాలు తప్పవని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షులు గణేష్, సంఘం నాయకులు సుధాకర్, వసంత, నీలమ్మ, వెంకటమ్మ,మీరాబాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను
# ప్రణాళిక బద్ధంగా చేరుకోవాలి

**- ప్రస్తుత సంవత్సరం మరో 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ విస్తరించాలి- సెప్టెంబర్ చివరి నాటికి జిల్లాలో 1500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ విస్తరణ పూర్తి కావాలి- ప్రతి క్లస్టర్ పరిధిలో నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ-ఆయిల్ ఫామ్ సాగు పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి మే 15 ( తెలంగాణ పత్రిక ):ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను ప్రణాళిక బద్ధంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ లక్ష్యాల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఆయిల్ ఫామ్ పంటకు కోతుల బెడద ఉండదని, వరదలు వచ్చినా సమస్య ఉండదని, 4 సంవత్సరాల వరకు అంతర్ పంటల ద్వారా ఆదాయం వస్తుందని, తర్వాత ఎకరానికి అధిక లాభాలు వస్తాయని అన్నారు. క్లస్టర్ పరిధిలో ఉన్న పెద్ద రైతులను ముందుగా సంప్రదించి వారికి ఉన్న భూమిలో కొంత భాగంలో ఆయిల్ ఫామ్ పంట సాగు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. 2025-26 సంవత్సరంలో జిల్లాలో 2500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యం సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 1300 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు రైతులను గుర్తించామని, 750 ఎకరాల రైతులు ఆయిల్ ఫామ్ మొక్కలకు సంబంధించిన డీడీలు కూడా చెల్లించారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరం ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా డీడీలు తీసిన రైతులు వచ్చే వానాకాలం ఇతర పంటలు వేయకుండా జాగ్రత్త వహించాలని, ఆ రైతుల పోలాలో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని, రైతుల దగ్గర నుంచి డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు కూడా డీడీలు స్వీకరించి చర్యలు చేపట్టాలన్నారు.



సెప్టెంబర్ నెలాఖరు వరకు జిల్లాలో 1500 ఎకరాలలో ఆయిల్ సాగు విస్తరణ జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఆయిల్ పామ్ సాగు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలు, మొక్కలు, డ్రిప్, అంతర్ పంటల నిమిత్తం ప్రభుత్వం అందించే సబ్సిడీ, ఆయిల్ పామ్ పంట సాగు తో వచ్చే అధిక ఆదాయం సంబంధిత అంశాల పట్ల రైతులకు విస్తృతంగా ప్రచారం కల్పించాలనిన్నారు. ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఆయిల్ పామ్ కంపెనీ సీఈఓ శేషు, తదితరులు పాల్గొన్నారు.

## మెందు స్వప్న కు నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల, ఎమ్మెల్యే కోమటిరెడ్డి లు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) మే 15 : రాజాపేట మండలం బసంతాపురం గ్రామానికి చెందిన కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర అధ్యక్షులు మెందు భాస్కర్ రెడ్డి భార్య స్వప్న ఇటీవల మృతి చెందగా గురువారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లు స్వప్న చిత్రపటానికి పూలమాలలు వేశారు. నివాళు లర్పించారు. కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందం సంజీవరెడ్డి,రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్,ఆలేరు నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఇంజ నరేష్, బల్ల గణేష్, పోట్నక్ ప్రమోద్ కుమార్, సుడుగు శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం,భరత్ గౌడ్, పోతాంశెట్టి వెంకటేశ్వర్లు,ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాలపు వనజ రామ్ రెడ్డి, రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.గంటకు పైగా కుటుంబ సభ్యులతో మాట్లాడారు.

## టీడీపీ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కీసరి నాగయ్య ముదిరాజ్



గరిడేపల్లి,మే 15(తెలంగాణ పత్రిక ):తెలుగుదేశం పార్టీ గరిడేపల్లి మండల అధ్యక్షుడిగా వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కీసరి నాగయ్య ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.టీడీపీ రాష్ట్ర పరిశీలకులు అమరారపు శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడిగా కీసరి నాగయ్య,ప్రధాన కార్యదర్శిగా పోలగాని సురేష్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు మాట్లాడుతూ తెలు గుదేశం పార్టీ తెలంగాణలో అన్ని స్థానాల్లో బలమైన కేడర్ ఉందని,తెలంగాణ అభివృద్ధి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాత్రమే జరిగిందన్నారు.పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో అన్ని గ్రామాల్లో పోటీకి సమయత్వం చేస్తున్నట్లు తెలిపారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా కి అభివృద్ధి ప్రదాత స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి చేసిన సేవలు మరవలేనివి అన్నారు. ఎన్నికకు సహకరించిన పార్టీ అధిష్టానానికి,కార్యకర్తలకు నందమూరి,నారా అభిమానులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నూతన అధ్యక్షుడిని పలువురు ప్రశంసించారు.

## చికిత్స పొందుతూ.. యువకుడు మృతి..



వీణవంక ప్రతినిధి, మే 15( తెలంగాణ పత్రిక)వీణవంక కు చెందిన రేపాల ప్రశాంత్ (27),మే 12, 2025 రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో పురుగుమందు సేవించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో మే 14, 2025 ఉదయం సుమారు 5:20 గంటలకు మృతి చెందాడు. ఆయన కుటుంబంలో నలుగురు సభ్యులు ఉన్నారు. తండ్రి సంపత్ మరణించారు.అతనికి ఇద్దరు అన్నలు ఉన్నారు ఒకరు సాగర్, మరొకరు కార్తిక్. ప్రశాంత్ వృత్తి రీత్య కార్ డ్రైవర్గా పని చేస్తుండేవారు. ఆర్థిక సమస్యలు, అప్పులు వంటి కారణాలతో తాగుడికి బానిస అయ్యి మానసికంగా ఒత్తిడికి గురై పురుగుమందు సేవించినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు అని వీణవంక ట్రైనీ ఎస్సై సాయి కృష్ణ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మాట తప్పదు

# మడమ తిప్పదు పేదల పక్షపాతి

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



కామారెడ్డి ,మే 15 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసేదే చెప్తుంది చెప్పిందే చేస్తుంది అదే బాటలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుంది అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఈ సందర్భంగా ఆయన కామారెడ్డి జిల్లా చిన్న మల్లారెడ్డి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల గృహాలకు భూమికుగా చేసిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు అన్నారు హత్ సే హత్ జోడో పాద యాత్ర లో భాగంగా 18-3-2023 రోజున కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అకాల వర్షాల వల్ల ఇల్లు కూలిపోయిన దళితులు బిక్కునూరు లక్ష్మి.చిట్యాల రాజమణి. ఇల్లు చూసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మీకు ఇల్లు కట్టిస్తానని మాట ఇచ్చి. ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు లేని లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగింది బుధవారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఇంద్రమ్మ ఇల్లు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో ఉన్న పేదలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తున్నాం. కాంగ్రెస్ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుంది. పాదయాత్రలో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి కాగానే జనవరిలోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు కానీ ఎన్నికల కోడ్ కారణంగా ఈరోజు వారి ఇంటి పనులు ప్రారంభిస్తున్నము. రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసాం ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరయ్యాయి. కామారెడ్డి నియోజకవర్గానికి 3028 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది త్వరలో 472 లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తూ ఎన్నికల్లో హామీ ఇవ్వని పథకాలు కూడా అమలు చేస్తున్నాం. 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. 2 లక్షల రుణమాఫీ రైతు భరోసా అందజేస్తున్నాం. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తున్నాం. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆరోగ్యశ్రీ సీఎంఆర్ఎఫ్ చెక్కులను సకాలంలో అందజేస్తున్నాం. రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించి ఫామ్ హౌస్ లో పడుకొని ఐది చేయలేదు అది చేయలేదంటున్నారు. మీలా స్కాములు కమిషన్లు కబ్జాలు చేసి కుటుంబ అభివృద్ధి పార్టీ నాయకుల అభివృద్ధి కాకుండా పేద ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం.

## అంతర్జాతీయ జర్నల్లో... బండి శ్రీకాంత్ పరిశోధన వ్యాసం

### - బ్రెస్ట్ క్యాన్సర్ పై జరిపిన పరిశోధన ప్రముఖ జర్నల్లో ప్రచురణ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 15 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా సిద్దిపేట మండలం రావురుకుల గ్రామానికి చెందిన డాక్టర్ బండి శ్రీకాంత్ బ్రెస్ట్ క్యాన్సర్ పై చేసిన పరిశోధన వ్యాసం ప్రముఖ ఇంటర్నేషనల్ సైన్స్ జర్నల్ ఎల్సివేర్ లో ప్రచురితమైంది. రోజు రోజుకు సమాజంలో పెరుగుతున్న క్యాన్సర్ పరిశోధనాంశంగా శ్రీకాంత్ పరిశోధన చేశారు. ప్రస్తుత సమాజంలో స్త్రీలలో తరచుగా వచ్చే బ్రెస్ట్ క్యాన్సర్ సెల్స్ ను నిర్మూలించేందుకు కావలసిన డ్రగ్స్ పై పరిశోధన జరిపారు. సెన్సిటివ్ ఇండ్యూస్మెంట్ ఆఫ్ ప్రోగ్రామ్ సెల్ డెత్ ఇన్ బ్రెస్ట్ క్యాన్సర్ సెల్ లైన్ అండ్ మైక్రోబియల్ గ్రోత్ ఇన్హిబిషన్ బై మిథైల్ సెల్యులోస్ బ్లెండెడ్ పాలిమెట్రిక్ నానో ఫైబర్ మాట్స్ ఫ్రొ కంట్రోల్ డ్రగ్ రిలీజ్ అంశంపై పరిశోధన నిర్వహించారు. ఈ పరిశోధన వ్యాసం ప్రచురించేందుకు ప్రముఖ ఎల్సివేర్ జర్నల్ ముందు వచ్చింది. ఎల్సివేర్ జర్నల్కు చెందిన ఇంటర్నేషనల్ జన రల్ ఆఫ్ బయోలాజికల్ మాక్రోమాలిక్యుల్స్ లో శ్రీకాంత్ పరిశోధన పత్రం ప్రచురితమైంది. ప్రపంచంలోనే ప్రముఖ సైంటిస్టులు తమ పరిశోధన పత్రాలను ఎల్సివేర్ జర్నల్లో ప్రచురిస్తారు. ప్రపంచంలోనే అతి ముఖ్యమైన ఈ సైన్స్ జర్నల్ లో శ్రీకాంత్ పరిశోధన పత్రం ప్రచురితమైనందుకు ఉస్మానియా యూనివర్సిటీ జువాలజీ సీనియర్ ప్రొఫెసర్ మాధవి, యూనివర్సిటీ అధ్యాపకు లు, మిత్రులు, రావురుకుల గ్రామస్తులు శ్రీకాంత్ కు అభినందనలు తెలియజేశారు.

## సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు

# ఆకస్మిక తనిఖీ చేసిన సింగరేణి సంస్థ

### ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్



కొత్తగూడెం టౌన్ మే 15 ( తెలంగాణ పత్రిక సింగరేణి ప్రధాన ఆసుపత్రిని తేదీ 15.05.2025, గురువారమున సింగరేణి సంస్థ ఛైర్మన్ %c% మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ ప్రధాన ఆసుపత్రిలోని అత్యవసర వార్డు తో పాటు అన్ని వార్డులను మరియు ఆసుపత్రిలో ఉద్యోగులకు వైద్య సేవలు అందించే అన్ని విభాగాల ను, ఫార్మసీ ని తనిఖీ చేశారు. ఫార్మసీ లో లభ్యమయ్యే మందుల వివరాలను ఫార్మసిస్ట్ లను, వార్డులలో గల రోగుల వివరాలను సంబంధిత డాక్టర్లను మరియు నర్సులను అడిగి తెలుసుకొని రోగులతో వారి వారి అనారోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి లో వేచి ఉన్న కొందరు ఉద్యోగులు మరియు కుటుంబ సభ్యుల ద్వారా ఆసుపత్రి లో అందుతున్న సేవల పట్ల వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అదే విధముగా చికిత్స నిమిత్తమై వేచి ఉన్న మరి కొందరిని సందర్శించారు. ఈ సందర్భముగా సంస్థ ఛైర్మన్ %c% మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ మాట్లాడుతూ సింగరేణి సింగరేణి సంస్థ కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం మరియు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని యాజమాన్యం ఎక్కడా కూడా ఖర్చుకు వెనుకాడక అత్యుత్తమ రీతిలో వైద్యం, పౌష్టికాహారం అందిస్తుందని, కార్మికులు వారి కుటుంబ సభ్యులు త్వరితగతిన కోలుకునే విధంగా అన్ని ఏర్పాట్లను చేస్తుందని తెలియజేశారు. అందులో భాగముగా సింగరేణి ప్రధాన ఆసుపత్రి సహా అన్ని ఏరియా ఆసుపత్రులను ఆధునీకరించామని, అంతర్గత మెడికల్ ఆఫీసర్స్ ఇటీవల స్టడీ లీవ్ పై స్పెషలిస్ట్ కోర్స్ పూర్తి చేసుకొని వచ్చారని, అన్ని స్పెషాలిటీ వైద్యులు అందుబాటులో ఉండేందుకు వీలుగా మరికొంత మంది స్పెషలిస్ట్ డాక్టర్లనునియమించుకోబోతున్నాం అని, ఉద్యోగులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించే దిశగా తీసుకున్న చర్యలలో భాగముగా ప్రాథమికముగా ఈ మధ్య కీళ్ల మార్పిడి ఆపరేషన్లను మన ఆసుపత్రులలోనే కూడా విజయవంతముగా నిర్వహించుకున్నామని తెలిపారు. అతి త్వరలో సింగరేణి సంస్థ హైదరాబాద్ నందు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించబోనికి ఏర్పాట్లను చేస్తున్నామని, అని తెలిపారు. అదే విధముగా రోగులకు కావలసిన అన్ని మందులను అందుబాటులో ఉండేలా చూడాలని, ఉద్యోగులకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చేపట్టవలసిన చర్యల గురించి సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ కి సలహాలను సూచించారు. అత్యవసర వార్డు ను ఈఆర్( ఎమర్జెన్సీ రెస్పాన్స్ డిపార్ట్మెంట్) గా మార్చి లైఫ్ సేవింగ్ ప్రొసెడ్యూర్ (లైఫ్ సేవింగ్ ప్రొసీజర్) అందేలా చూసి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ %c% మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ తో పాటు సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, ఏసిఎంఓలు ఎం.ఉష, సునీలా, సీనియర్ పిఓ. మండల శ్రీనివాస్, అన్ని స్పెషలైజేషన్ల డాక్టర్లు, మెడికల్ సూపరింటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిబిరాలలో నేర్పించిన

# అంశాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక):విద్యార్థుల కొరకు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాలలో నేర్పించిన అంశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల ప్రధానమంత్రి శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో 15 రోజులపాటు వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహించిందని తెలిపారు. విద్యార్థులు వేసవికాలంలో ఇంట్లో ఎక్కువ సమయం గడపడంతో టి వి, మొబైల్ లతో సమయం వృధా చేసుకుంటున్నారని ప్రభుత్వం వేసవి శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో ఉపాధ్యాయులు, వాలంటీర్లు నేర్పించిన అంశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, నృత్యం, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, ఆటలు, బొమ్మలు వేయడం, సంగీతం నేర్చుకోవడం ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. ఆటలు ఆడడంతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని, విద్యార్థులు శిబిరంలో నేర్చుకున్న అంశాలను కొనసాగించాలని తెలిపారు. శిబిరంలో నేర్పించిన అంశాలపై పోటీలు నిర్వహించి మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు సన్మానంతో పాటు ప్రశంసా పత్రాలు అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు, వేసవి శిబిర సమన్వయకర్త ఉ ప్పులేటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మే:-15 2024-25 విద్య సంవత్సరం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం తన చాంబర్లో సంబంధిత వివిధ శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను ఇంటర్ విద్య అధికారి రవికుమార్ తో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, మే నెల 22వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రతి రోజూ ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు మొత్తం18,837 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 36 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బస్ రవాణా సదుపాయం కల్పించాలని ఆర్టీసీ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారికి సూచించారు. నిర్ణిత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు చేరే విధంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ కు సూచించారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తెలియజేశారు. పరీక్షలు పూర్తైన తర్వాత జవాబు పాత్రల బండిల్లను పోస్టల్ శాఖ వారు తమ ఆధీనంలో కి తీసుకుని ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా నిర్ణీత ప్రాంతానికి జాగ్రత్తగా చేర్చాలని పోస్టల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సజావుగా కొనసాగేలా అందరు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి, మూత్రశాలలు, మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఇంటర్ విద్య అధికారి రవికుమార్ మాట్లాడుతూ కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా ఆరుగురు సిట్టింగ్ స్క్వాడ్, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమిస్తున్నామని అన్నారు. మొత్తం 36 పరీక్ష కేంద్రాల్లో సీ. సీ. కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. వేసవి దృశ్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా మంచినీటి వసతి తో పాటు ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాగే వైద్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రథమ చికిత్స నిర్వహణ కోసం ఏర్పాట్లు, కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేస్తామన్నారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి, ట్రాన్స్ కో, పోస్టల్, రెవెన్యూ వివిధ శాఖల అధికారులు, అదిషనల్ పోలీసు కమిషనర్ బస్వారెడ్డి, ఇంటర్ పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, కనక మహాలక్ష్మి పాల్గొన్నారు.

## కల్మలచెరువులో ముందస్తు బడి బాట

# కార్యక్రమం:ఎంఈఓ ఛత్రు నాయక్



కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదులు, ఉపాధ్యాయులు రవి,శ్రీను, నాగయ్య,పిడి సైదిరెడ్డి, పుష్పలత,విజయలక్ష్మి,రేణుక, సిఆర్పిలు అశోక్ కుమార్, రామకృష్ణ,గ్రామస్తులు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి,మే 15( తెలంగాణ పత్రిక ):ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులకే ఉన్నత చదువు,అనుభవం ఉంటుందని,నాణ్యమైన విద్య బోధించడంలో వారు ముందుంటారని మండల విద్యాధికారి ఛత్రు నాయక్ పేర్కొన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కల్మల్ చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బడిబాట కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అన్ని సౌకర్యాలు ఉంటాయని ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్,వర్క్ బుక్స్ పలు రకాల అలవెన్స్ కల్పిస్తుందన్నారు. ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకనుగుణంగా ఉపాధ్యాయులు ఉన్నారన్నారు.గ్రామంలోని బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కోరారు. ఉపాధ్యాయులతో పాటు ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ

## నూతన కల్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నిర్మల్ జిల్లా ముధోల్ మే 15 (తెలంగాణ పత్రిక): గ్రామభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ముధోల్ మండలంలోని రాంటేక్ గ్రామంలో శివాలయ సమీపంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ గురువారం ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేను గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో కళ్యాణమండపం నిర్మించడం అభినందనీయమన్నారు. ఇదివరకే గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి 24 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అదే విధంగా మండపం, షెడ్డు కోసం ఐదులక్షల రూపాయల నిధులు ఇవ్వనున్నట్లు చెప్పారు. తక్షణమే ఆలయం వద్ద బోరు బావి వేయిస్తానన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్దార్గౌడ్, సాంప్లీ రమేష్, తాటివార్ రమేష్, సుదర్శన్, శ్రీనివాస్, శ్యామ్, భుజంగ్, తదితరులు ఉన్నారు.

## వనపర్తి జిల్లా ఇంటార్ డిస్ట్రిక్ట్ క్రికెట్

# సెలక్షన్స్ పెబ్బేరు పిపిఎల్ క్రికెట్ గ్రౌండ్ లో నిర్వహిస్తారు

### - శంకర్ క్రికెట్ అకాడమీ కోచ్ జంపల్లి శంకర్



వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం ఇంటార్ డిస్ట్రిక్ట్ క్రికెట్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు ఎండీసీఏ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఒక్క ప్రకటనలో తెలిపారు. అండర్-19, 23 విభాగాలకు ఈ సెలక్షన్స్ ఉంటాయి అన్నారు. 16న వనపర్తి జిల్లా పెబ్బేరులోని పీపీఎల్ పిపిఎల్ మున్సిపల్ స్టేడియంలో క్రికెట్ క్రీడాకారుల సెలక్షన్స్ ఉంటాయని చెప్పారు. ఎంపికైన క్రీడా జట్టుతో ఈ నెల 19 నుంచి ఇంటార్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా పెబ్బేర్ క్రికెట్ అకాడమీ కోచ్ జంపల్లి శంకర్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని వనపర్తి జిల్లాలోని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే హెచ్సీఏ అపెక్స్ కౌన్సిల్ గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఇంటార్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్లకు శ్రీకారం చుట్టిందని, పోటీల్లో గ్రామీణ క్రీడాకారులు తమ ప్రతిభచాటాలని పిలుపునిచ్చారు.

# నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



కామారెడ్డి , మే 15 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతున్నదని రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మైనారిటీ సంక్షేమ శాఖల సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. గురువారం కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మార్కౌవట్, భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారంలోకి రాకముందు ప్రస్తుత ముఖ్యమంత్రి అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కామారెడ్డి నుండి రాజంపేట వరకు తేది 18.3.2023 న పాదయాత్ర చేసిన సమయంలో నిరుపేదలైన ఇల్లు కూలిపోయిన చిట్యాల రాజమణి, బిక్కునూరి లక్ష్మి లకు ఇళ్లు కట్టిస్తామని ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన పిమ్మట 28.1.2025 న స్పెషల్ కేసు కింద ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కేవలం ఇద్దరికే మాట ఇచ్చి ముగ్గురికి బిక్కునూరి రేఖ శ్రీకాంత్ లకు కూడా ఇల్లు కట్టిస్తామని తెలిపారు. శాసన మండలి ఎన్నికల కోడ్ రావడం వలన ఆలస్యమైందని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలు అయిన తర్వాత తాను స్వయంగా లేదా వర్చువల్ ద్వారా గృహప్రవేశం నకు హాజరవుతానని ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలిపారు. నియోజక వర్గంలో ఇప్పటివరకు 3028 ఇండ్లు నిరుపేదలకు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ పర్సన్ లక్ష్మీ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్, ఆర్డీఓ వీణ, తహసీల్దార్ జనార్ధన్, ఎంపీడీఓ ఎలిజబెత్ రాణి, ఇతర శాఖల అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్ మోహన్



కామారెడ్డి ,మే 15 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం ఈరోజు తాడ్వాయి మండలం ఎర్రపహడ్ గ్రామం నందు 10 లక్షల నిధులు మంజురు చేసి సీసీ రోడ్డు నిర్మాణ పనులలకు భూమి పూజ చేసి ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ ఎర్రపహడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులకు గ్రామస్థుల కోరిక మేరకు ఎర్రపహడ్ గ్రామ అభివృద్ధిలో భాగంగా రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసినందుకు చాల సంతోషంగా ఉందని అన్నారు. గ్రామస్థుల కోరిక మేరకు వచ్చే రోజుల్లో ఎర్రపహడ్ గ్రామానికి మరిన్ని నిధులు మంజురు చేస్తాం అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

### జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక):విధుల దుర్వినియోగానికి పాల్పడిన కొండపల్లిహౌహౌకార్యదర్శి ఎం. నమృత (అప్పటి ఇందిరానగర్) ను విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి ప్రకటనలో తెలిపారు. ఇందిరా నగర్ గ్రామపంచాయతీలో వృద్ధాప్య పింఛన్ 24 వేల 192 రూపాయలు, దివ్యాంగ పింఛన్ 48 వేల 192 రూపాయలను సంబంధిత పింఛనుదారులు చనిపోయిన తర్వాత వివరాలను తొలగించకుండా పంచాయతీ కార్యదర్శి వేలిముద్రతో విత్ డ్రా చేయడం జరిగిందని, జిల్లా గ్రామీణ అభివృద్ధి విచారణ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కాళేశ్వరం ప్యాకేజీ 22 కెనాల్ పనులకు 23 కోట్లు మంజూరు

### కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి ,మే 15 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కాళేశ్వరం ప్యాకేజీ 22 కెనాల్ పనులకు ప్రభుత్వం 23.15 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ సీఈఓ శ్రీనివాస్, ఎల్లారెడ్డి ఈ ఈ మల్లేష్ లు కలిసి భూసేకరణ పనులపై కలెక్టర్ తో చర్చించారు. కెనాల్ పనులకు 316 ఎకరాలకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా 97 ఎకరాలు అవార్డ్ స్టేజీ లో ఉన్నందున రైతులకు చెల్లింపులు చేయుటకు కలెక్టర్ ను ఇంజనీరింగ్ అధికారులు కోరారు. సబ్ డివిజన్ రికార్డు స్టేజిలో 203 ఎకరాలు ఉన్నందున అట్టి దానిని అవార్డు స్టేజీ కి తీసుకువెళ్ళడానికి ఆర్డీఓ కు సూచిస్తూ భూ సేకరణ పనులు త్వరగా చేసే విధంగా కలెక్టర్ ఆదేశించారు.

## ఎన్నికల బదిలీలే ఏకైక ఉమ్మడి ఎజెండా..!

# ప్రభుత్వ పెద్దల దృష్టికి బదిలీల సమస్య

### - రెవెన్యూ ఉద్యోగ సంఘాల సమావేశంలో వి.లచ్చిరెడ్డి

హైదరాబాద్ ( తెలంగాణ పత్రిక ) మే 15:రాష్ట్రంలో ఎన్నికల బదిలీలే ఏకైక ఉమ్మడి ఎజెండాగా చేసుకొని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్దామని డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడి? పేర్కొన్నారు. సంప్రదాయబద్ధంగా జరిగే ఎన్నికల బదిలీలను ఇప్పుడు చేసుకోకపోతే.. భవిష్యత్తులో మరెప్పుడూ కూడా కాదన్నారు. ఈ అవకాశాన్ని రెవెన్యూ ఉద్యోగులుగా మనమంతా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. డిప్యూటీ కలెక్టర్ల సంఘం ఆధ్వర్యంలో వి.లచ్చిరెడి? నేతృత్వంలో రెవెన్యూ సంఘాలతో ప్రత్యేక సమావేశం ఈరోజు హైదరాబాద్ లో జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల

పెట్టి పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల బదిలీలు జరిగి సుమారు రెండేళ్లు కావస్తోందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగియగానే సాధారణంగానే జరగాల్సిన డీటీ, తహశీల్దార్ల బదిలీలు నేటికి కూడా కాలేదన్నారు. ఎన్నికల సమయంలో బదిలీపై వచ్చిన డిప్యూటీ తహశీల్దార్లు, తహశీల్దార్లను తక్షణమే వారి పూర్వ జిల్లాలకు బదిలీ చేయాలని ప్రభుత్వ పెద్దల దృష్టికి కూడా తీసుకెళ్లాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. సకాలంలో బదిలీలు జరుగకపోవడంతో ఆయా కుటుంబాలు తీవ్ర వేదనకు గురవుతున్నాయని గుర్తు చేశారు. ముఖ్యంగా పిల్లల చదువులు, అనారోగ్య సమస్యలతో మన రెవెన్యూ కుటుంబ సభ్యుల బాధలు, ఇబ్బందులు అనేకం ఉన్నాయన్నారు.ఇలాంటి పరిస్థితులో మనమంతా రెవెన్యూ కుటుంబంగా ఐక్యతతో ఐఏఎస్ అధికారుల త్రి సభ్య కమిటీ, ప్రభుత్వ పెద్దల దృష్టికి ఎన్నికల బదిలీల అంశాన్నే ఏకైక ఉమ్మడి ఎజెండాగా తీసుకెళ్లి తక్షణమే



సమస్యలపై చర్చించేందుకు ఐఏఎస్ అధికారులతో ఏర్పాటు చేసిన త్రి సభ్య కమిటీ దృష్టికి బదిలీల అంశాన్ని తీసుకెళ్దామని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి పేర్కొన్నారు.

రెవెన్యూ శాఖలో మనం ఎదుర్కొంటున్న ఎన్నో ఇబ్బందులు, సమస్యలు ఉన్నాయన్నారు. కానీ, అన్నింటి కంటే అతి కీలకమైనది ఎన్నికల బదిలీలేనన్నారు. బదిలీల అంశాన్నే మనమంతా ఉమ్మడిగా ఏకైక ఎజెండాగా రూపొందించుకోవాలని సూచించారు. మన రెవెన్యూ విభాగం వైపు నుంచి ఏకైక అంశంగా ఎన్నికల బదిలీలు ప్రధానమైన డిమాండ్‌గా కమిటీ ముందు పరిష్కరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దశల వారీగా ఈ ప్రక్రియను చేపట్టేందుకు సమావేశంలో కార్యాచరణను రూపొందించినట్టుగా చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టీజీటీఏ) రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, టీజీటీఏ రాష్ట్ర సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్ చౌహాన్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాధా, తదితరులు పాల్గొన్నారు.

# అందాల పోటీలను పెట్టి అభివృద్ధిని ఆత్మగౌరవాన్ని అవమానపరిచారు.

### విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి ధ్వజం.

కొత్తగూడెం ఆర్ సి మే 15 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.చుంచుపల్లి. మండల కేంద్రంలోని. బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.కోటానుకోట్ల ప్రజల ఆకాంక్షల నెరవేర్చి రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణను సాధించుకొని ప్రజల అభివృద్ధికి సాంస్కృతికి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ రాష్ట్రంలో అధికారులు ఉన్న కాంగ్రెస్ పార్టీ అందాల పోటీలను పెట్టి రాష్ట్ర అభివృద్ధితోపాటు ఆత్మ గౌరవానికి మాయని మచ్చ తెచ్చారని అందాల పోటీల్లో పాల్గొన్న విదేశీ వనిత కాళ్ళను తెలంగాణ ఆడబిడ్డలతో కడిగించటం కాంగ్రెస్ పార్టీ బానిస మనస్తత్వం ప్రదర్శించిందని ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు పలువురు మంత్రులు స్వచ్ఛందంగా తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పి రాజీనామా చేయాలని బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన ధ్వజమెత్తారు. అందాల పోటీలను పెట్టి తెలంగాణ పరువును గంగలో ముంచారని ఇటలీ దేశస్తురాలు సోనియాగాంధీ ఉండబట్టే ఇలాంటి అందాల పోటీలను కాంగ్రెస్ పార్టీ నిర్వహించడం ముఖ్య ఉద్దేశమని ఆరోపించారు. ప్రజల అభివృద్ధిని గాలికి వదిలేసి అందాల భామల పోటీలను పెట్టి అన్నదాతను విస్మరించడం ఎంతవరకు



న్యాయమని ప్రశ్నించారు. భద్రాద్రి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధిలో గుండు సున్నా అని ఆరోపించారు. సింగరేణిలో కార్మికుల ఆదాయ పన్ను ఒక్కొక్కరికి 30 లక్షలు వడ్డీ కడతామన్న కాంగ్రెస్ పార్టీ మాట కూడా మరిచిపోయిందని ఎద్దేవా చేశారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చాలని ప్రతి కార్మికులకు ఇస్తానన్న250 గజాల స్థలాన్ని నేటి వరకు ఇవ్వకుండా కాలయాపన చేయడాన్ని తప్పు పట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సరస్వతి పుష్కరాల పేరిట వెలసిన ఫ్లెక్సీలను చూస్తుంటేనే అక్షరజ్ఞానానీ కీ ఆరాధ్య దైవమైన సాక్షాత్తు సరస్వతి దేవి ఫ్లెక్సీలను మంత్రుల కాళ్ళ కింద పెట్టడం సరస్వతి దేవిని అవమానించినట్లే కదా అని ప్రశ్నించారు. ఈ విషయంలో మంత్రులు కొండా సురేఖ సీతక్క శ్రీధర్ రెడ్డిలు బె షరతుగా రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, నాయకులు తొగరు రాజశేఖర్, మధు మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కూలి మృతి పరామర్శించిన బిజెపి నాయకులు



బాలరాజు కొత్తగూడెం ప్రతినిధి మే 15 తెలంగాణ పత్రిక అన్నపురెడ్డిపల్లి : అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో మర్రిగూడెం,గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద జరిగిన విద్యుత్తు షాక్ ప్రమాదంలో, మరణించిన అబ్బుగూడెం గ్రామ కాపురస్తురాలు మామిడి రేమాల్య కుటుంబాన్ని. పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చి, బిజెపి పార్టీ తరపున ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ప్రభుత్వం నుంచి ఆ కుటుంబానికి రావలసినటువంటి ఆర్థిక సహాయం తక్షణమే అందజేయాలని, అధికార పార్టీ ప్రతినిధులు అధికారులు చొరవ తీసుకొని వీలైనంత తొందరగా కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని పార్టీ తరపున డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో మొగిలి రామకృష్ణ బన్నె శ్రీనివాసరావు వెంకటరెడ్డి జటంగి కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సిద్దిపేటను ఆరోగ్య సిద్దిపేటగా మార్చుతాం..!



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 15 (తెలంగాణ పత్రిక):సిద్దిపేటను ఆరోగ్య సిద్దిపేటగా మార్చడానికి కృషి చేస్తానని సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నునిగని రాజు అన్నారు. సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకొని. అధ్యక్షులుగా నునిగని రాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతను ఇచ్చినందుకు రన్నర్స్ కు ధన్యవాదాలు తెలిపారు. సిద్దిపేటను ఆరోగ్య సిద్దిపేటగా మార్చడానికి రన్నింగ్ కమ్యూనిటీని మరింత పెంచే%శీ%దుకు శ్రాయశక్తుల కృషి చేస్తాను అన్నారు. వచ్చే మూడవ సిద్దిపేట హాఫ్ మారథాన్ అందరి సహకారంతో గతంలో కంటే పెద్ద ఎత్తున నిర్వహించడానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్ బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, రన్నర్స్ అసోసియేషన్ కమిటీ బాధ్యతతో యువత డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఫిజికల్ యాక్టివిటీ, రన్నింగ్ వైపు నడిచే విదంగా అవగాహన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులుగా బాపురెడ్డి, నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హరికృష్ణ , ఉపాధ్యక్షునిగా నర్సింలు, కోశాధికారిగా రమేశ్ ఎన్నిక య్యారు. శ్రావణ్ రెడ్డి, జీవన్ రెడ్డి, రాజిరెడ్డి, నరసింహారెడ్డి, జగదీష్, అశోక్, లింగారెడ్డి, వీరన్న, శ్రీనివాస్, వేణు, గోపాల్, సురేశ్, విజయ్, పందరి పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకంలో పంట పొలాల కాలువ పనులు ప్రారంభం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 15 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గ్రామీణ ఉపాధి పథకం ద్వారా పంట పొలాలకు నీరు అందించేందుకు గురువారం రోజున వెంకటాద్రి చెరువు సాగునీటి కాలువ పనులు ప్రారంభించారు ఇట్టి పనులు ప్రారంభించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఇందులో భాగంగా ఈ పనులు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేస్తూ ఈ పనులు ప్రారంభించడానికి సహకరించిన ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్రోళ్ల శంకర్ కి రైతులు కృతజ్ఞతలు తెలిపారు

## కొల్చారం పోస్ట్ ఆఫీస్ ముందు ఖాతాదారుల ఆందోళన

తెలంగాణ పత్రిక/, కొల్చారంబీ మండలం కేంద్రమైన కొల్చారం బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్లుగా జమ చేసిన డబ్బులు మాయమయ్యాయి అంటూ ఖాతాదారులు గురువారం పోస్ట్ ఆఫీస్ ముందు ఆందోళనకు దిగారు. గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు పోస్ట్ ఆఫీసులో ఫిక్స్ డిపాజిట్ రూపంలో, నెలనెలా డబ్బులు చెల్లించేలా రికరింగ్ డిపాజిట్ల రూపంలో పోస్ట్ ఆఫీస్‌లో డబ్బులు డిపాజిట్ చేశారు. డిపాజిట్లకు సంబంధించి పోస్ట్ ఆఫీస్ సిబ్బంది నకిలీ పాస్ పుస్తకాలు ఖాతాదారులకు ఇచ్చి పోస్ట్ ఆఫీస్ లో డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. దీంతో అమాయక ఖాతాదారులు తమ డబ్బులు పోస్ట్ ఆఫీస్ లో జమ చేసినట్లు నమ్మారు. తీరా నాలుగు నెలల క్రితం పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ మాస్టర్ గా పనిచేసిన గ్రామానికి చెందిన లంబాడి రవి అనారోగ్య కారణాలతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు.



# ఆర్మూర్ మరియు ఇతర మండలం లలో జరిగిన వరుస చైన్ స్నాచింగ్ కేసులలో నిందితుల అరెస్టు

### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ వెల్లడి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే:-15 : క్రైమ్ నెంబర్ : 203/2025 అండర్ సెక్షన్ 309 (4) బి ఎన్ ఎస్ ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ధర్యాప్తు అధికారులు :జే. వెంకటేశ్వర్ రెడ్డి, ఏ.సీ. పి-ఆర్మూర్ ఆద్వర్యం లో పి. సత్యనారాయణ, ఇన్స్‌పెక్టర్ అఫ్ పోలీస్, ఆర్మూర్ పోలీస్ స్టేషన్కే. శ్రీధర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్ పెక్టర్ అఫ్ పోలీస్, ఆర్మూర్ రూరల్. వి. రజిని కాంత్, సబ్ ఇన్స్ పెక్టర్ అఫ్ పోలీస్ ముప్కాల్ పోలీస్ స్టేషన్

ఫిర్యాదిరాలి యొక్క పేరు మరియు వివరములు :

బొబ్బిలి లక్ష్మి భర్త పేరు: నరేశ్, వయ్యస్సు: 50 సం,,లు, కులం: బెస్త, వృత్తి: బీడీలు చేయుట చిరునామా ఫత్తెపూర్ గ్రామం ఆర్మూర్ మండలం.

నేరస్థుల యొక్క వివరాలు :

ఏ-1) శ్రీనివాస్ సాహెబ్ రావ్ పిటేవాడ్ , మాధవ్ తండ్రి పేరు సాహెబ్ రావ్ పిటేవాడ్, వయ్యస్సు: 19 సం,,లు, కులం: వడ్డెర, వృత్తి: కూలీ పని చిరునామా పొంనాల, సొనారి పోస్ట్ భోకర్ తాలూకా నాందేడ్ జిల్లా మహారాష్ట్ర

ఏ-2) గోరే కేశవ్ సురేశ్ , శ్రీను తండ్రి పేరు సురేశ్, వయ్యస్సు: 25 సం,,లు, కులం: వడ్డెర, వృత్తి: కూలి పని చిరునామా రేనాపూర్, భోకర్ తాలూకా నాందేడ్ జిల్లా మహారాష్ట్ర

ఏ-3) పుర్బాజీ బాలాజీ ఇర్లేవాడ్ తండ్రి పేరు బాలాజీ, వయ్యస్సు: 29 సం,,లు, కులం: వడ్డెర, వృత్తి: ట్రాక్టర్ డ్రైవర్ చిరునామా పొంనాల గ్రామం, సొనారి పోస్ట్ భోకర్ మండలం నాందేడ్ జిల్లా మహారాష్ట్ర

ఏ-4) ఎలిశెట్టి శ్రీనివాస్ తండ్రి పేరు చిన్న, వయ్యస్సు: 41 సం,,లు, కులం: మున్నూరు కాపు, వృత్తి: వ్యవసాయం తల్వాడ (తల్వేద) గ్రామం నిర్మల్ మండలం మరియు జిల్లా

ఏ-5) రాజు అప్పారావ్ పిటేవాడ్ తండ్రి పేరు అప్పారావ్, వయ్యస్సు: 28 సం,,లు, కులం: వడ్డెర, వృత్తి: కూలిపని చిరునామా పొంనాల గ్రామం, సొనారి పోస్ట్ భోకర్ మండలం నాందేడ్ జిల్లా మహారాష్ట్ర ఏ-6) విజయ్ ఏ-7) దండేవాడ్ బాబు

నేరస్థులను అరెస్టు చేసిన తేదీ మరియు స్థలము: తేదీ: 15.05.2025 నాడు ఉదయం అందాజ 09:00 గంటల ప్రాంతంలో పెర్కిట్ బైపాస్ దగ్గర గల నేషనల్ హైవే రోడ్ నెంబర్-44 రోడ్డు పై.

నేరస్థుల నుండి స్వాదీనం చేసుకున్న వస్తువుల యొక్క వివరములు :

1) బంగారు పుస్తేల త్రాడు బరువు సుమారు 14 గ్రాములు.
2) బంగారు చైను బరువు సుమారు 10 గ్రాములు.
3) బంగారు గొలుసు బరువు సుమారు 23 గ్రాములు.
4) బంగారు గుండ్ల పేరు బరువు సుమారు 10 గ్రాములు
5) బంగారు పుస్తేల గుండ్ల పేరు బరువు సుమారు 5 గ్రాములు.
6) బంగారు గొలుసు బరువు సుమారు 20 గ్రాములు.
7) బంగారు గొలుసు బరువు సుమారు 20 గ్రాములు.
8) బంగారు గొలుసు బరువు సుమారు 20 గ్రాములు.
9) ఒక ట్రాక్టర్ నంబర్ టీఎస్16 ఈ యు1464 మరియు దాని ట్రాలీ టి ఎస్16 యు సి5200
10) హీరో స్పెండర్ బైకు
11) ఎం.హెచ్26 సి ఆర్6549 నంబరు గల రాయల్ ఎన్ ఫీల్డ్ బైకు

(మొత్తం 12.2 తులాల బంగారు ఆభరణాలు, రెండు బైకులు ఒక ట్రాక్టర్ స్వాధీనం)

కేసు యొక్క పూర్తి వివరములు:

కేసు యొక్క వివరములు ఏమనగా నిందితులు అయిన ఏ-1) శ్రీనివాస్ సాహెబ్ రావ్ పిటేవాడ్ ఏ మాధవ్ ఏ-2) గోరే కేశవ్ సురేశ్ , శ్రీను ఏ-3) పుర్బాజీ బాలాజీ ఇర్లేవాడ్ ఏ-4) ఎలిశెట్టి శ్రీనివాస్ ఏ-5) రాజు అప్పారావ్ పిటేవాడ్, ఏ-6) విజయ్ మరియు ఏ-7) దండేవాడ్ బాబు అందరూ మహారాష్ట్ర కు చెందినవారు. వీరు గత కొన్ని రోజుల నుండి బ్రతుకు దెరువు రీత్యా నిర్మల్ జిల్లాలోని మంజులపూర్ గ్రామానికి వలస వచ్చి కూలిపని చేసుకుంటూ జీవిస్తున్నారు. కూలిపని చేయగా వచ్చే డబ్బులు వారి ఖర్చులకు కుటుంబ పోషణకు సరిపోక దొంగతనాలకు అలవాటు పడి ఏ-1 యొక్క హీరో స్పెండర్ బైకుపై మరియు ఏ-3 యొక్క బుల్లెట్ బైకుపై అలాగే దొంగిలించిన హొండా షైన్ బైకుపై తిరుగుతూ ఆటోలో వెనుకలా కూర్చున్న మహిళ లను టార్గెట్ చేసుకుని ఆటో వెనుకాలే వెళ్ళి వారి మెడలో గల బంగారు చైన్ లను తెంపుకుని పోతుంటారు. అలా వీరు ఆర్మూర్ ఏరియాలో రెండు, ముప్కాల్ లో ఒకటి, సారంగాపూర్ మండలం లో రెండు, భైంసా మండలం లో ఒకటి, మెట్ పల్లి లో ఒకటి, జక్రాన్ పల్లి మండలం లో ఒక దొంగతనం ప్రయత్నం చేసి, ట్రాక్టర్ దొంగతనం చేసినారు. వీరే చేసిన వరుస దొంగతనాల వలన పోలీసుల నిఘా ఎక్కువై వీళ్ళు మహారాష్ట్ర లోని ఉమ్రి పారిపోయి మొబైల్ ఫోన్ లు స్విచ్ ఆఫ్ చేసుకుని అక్కడే ఉండి, ఈ రోజు తేదీ 15.05.2025 నాడు వీరు రెండు బైకులపై మళ్ళీ దొంగతనం చేయాడానికి ఆర్మూర్ వైపునకు వస్తుండగా ఆర్మూర్ మండలం లోని పెర్కిట్ బైపాస్ దగ్గర వాహనాల తనికి చేస్తున్న ఆర్మూర్ పోలీసులు వీరిని పట్టుకుని విచారించగా వీరు చేసిన దొంగతనాలను ఒప్పుకోవడం జరిగింది. ఏ-6) విజయ్ మరియు ఏ-7) దండేవాడ్ బాబు



లు పరారీలో ఉన్నారు. ఇట్టి కేసు ధర్యాప్తులో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జే. వెంకటేశ్వర్ రెడ్డి ఏ.సీ.పి-ఆర్మూర్ ఆద్వర్యం లో పి. సత్య నారాయణ, ఇన్స్ పెక్టర్ అఫ్ పోలీస్ ఆర్మూర్ పోలీస్ స్టేషన్ , కే. శ్రీధర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్ పెక్టర్ అఫ్ పోలీస్, ఆర్మూర్ రూరల్, వి. రజిని కాంత్, సబ్ ఇన్స్ పెక్టర్ అఫ్ పోలీస్ ముప్కాల్ పోలీస్ స్టేషన్ మరియు ఆర్మూర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ పార్టీ సిబ్బంది నేరస్తులను పట్టుకోవడంలో టీములుగా ఏర్పడి కృషి చేసినారు.

జే. వెంకటేశ్వర్ రెడ్డి, ఏ.సి.పి-ఆర్మూర్ ఆద్వర్యంలో పి. సత్య నారాయణ, ఇన్స్ పెక్టర్ అఫ్ పోలీస్ ఆర్మూర్ పోలీస్ స్టేషన్, కే. శ్రీధర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్ పెక్టర్ అఫ్ పోలీస్, ఆర్మూర్ రూరల్, వి. రజిని కాంత్, సబ్ ఇన్స్ పెక్టర్ అఫ్ పోలీస్ ముప్కాల్ పోలీస్ స్టేషన్ మరియు ఆర్మూర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ పార్టీ సిబ్బంది అలాగే నిజామాబాద్ సి డి ఆర్ సెల్ సిబ్బందిని . పి. సాయి చైతన్య ఐ.పీ.ఎస్ నిజామాబాద్ కమీషనర్ ఆఫ్ పోలీస్ అభినందించి వీరికి రివార్డు లు ఇచ్చి అభినందించడం జరిగింది.

ఈ రోజు ఈ కార్యక్రమంలో పి. సాయి చైతన్య ఐ.పీ.ఎస్ నిజామాబాద్ కమీషనర్ అఫ్ పోలీస్ ఆధ్వర్యంలో . జే. వెంకటేశ్వర్ రెడ్డి, ఏ.సి.పి-ఆర్మూర్. పి.సత్య నారాయణ, ఇన్స్ పెక్టర్ అఫ్ పోలీస్ ఆర్మూర్ పోలీస్ స్టేషన్, కే. శ్రీధర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్ పెక్టర్ అఫ్ పోలీస్, ఆర్మూర్ రూరల్, వి. రజిని కాంత్, సబ్ ఇన్స్ పెక్టర్ అఫ్ పోలీస్ ముప్కాల్ పోలీస్ స్టేషన్ మరియు ఆర్మూర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ పార్టీ సిబ్బంది మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.